ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

రాజమహేంద్రవరం  : fb.com/vaartha

Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

15-3-2024 శుక్రవారం సంపుటి: 30 సంచిక: 44 పేజీలు: 12 వెల: 6.50

బీహార్‌లో 11 లోక్‌సభ స్థానాలకు మజ్లిస్ పోటీ!
5లో

18 ఒటిటిలపై కేంద్రం నిషేధం



## యేడాదిలో పెరిగిన భారతీయుల సగటు ఆయుష్షు

### ఐక్యరాజ్యసమితి మానవాభివృద్ధి సూచి నివేదిక

**న్యూఢిల్లీ, మార్చి 14:** 2022లో భారతీయుల సగటు ఆయుర్దాయం ప్రస్తుతం 67.7 సంవత్సరాలని, ఇది అంతకుముందు యేడాది సగటు ఆయుర్దాయం 62.7 సంవత్సరాలని ఐక్యరాజ్య సమితి మానవ అభివృద్ధి సూచిక (హెచ్‌డిఐ) పేర్కొంది. అలాగే 12 నెలల కాలంలో దేశంలో స్థూల జాతీయ ఆదాయం 6.3 శాతం వృద్ధి చెంది 6,951 డాలర్లకు పెరిగిందని ఆ నివేదికలో పేర్కొన్నారు. అలాగే పాఠశాలల్లో చేరే విద్యార్థుల సంఖ్య కూడా హెచ్‌డిఐ అంచనా వేసిన దానికంటే 12.6 శాతానికి పెరిగిందని ఆ నివేదికలో పేర్కొన్నారు. మొత్తంమీద.. మానవ అభివృద్ధి సూచిక 2022లో 0.644గా స్కోరు నమోదైంది. 2023-24లో 'బ్రేకింగ్ ది గ్రిడ్‌లాక్: రీఇమేజినింగ్ కోఆపరేషన్ ఇన్ పోలరైజ్డ్ వరల్డ్' నివేదిక ప్రకారం ఐక్యరాజ్య సమితిలోని 193 దేశాల్లో భారత్ 134 ర్యాంక్‌గా నిలిచింది. తద్వారా మధ్యస్థ మానవ అభివృద్ధి కేటగిరిలో పైవిధంగా స్థానాలు దక్కించుకుంది.
దేశ మానవ అభివృద్ధి సూచిక 2022లో అంతకుముందు సంవత్సరంకన్నా గణనీయంగా పెరుగుదల కనిపించింది. ఇది అంతకుముంద సంవత్సవాల్లో నిలకడగా ఉండింది. 1990లో భారదేశ మానవ అభివృద్ధి సూచిక 0.434గా ఉండగా మూడు దశాబ్దాల తర్వాత 2022 సంవత్సరం నాటికి సానుకూల మార్పు చెంది 48.4 శాతంగా నమోదు చేసింది. మానవ అభివృద్ధికి సంబంధించి ప్రాధనంగా మూడు కోణాలు.. సుదీర్ఘ, ఆరోగ్యకర జీవన విధానం, విద్యకు గల సానుకూల అవకాశాలు, మెరుగైన జీవన ప్రమాణాలపై హెచ్‌డిఐ సగటు విజయాల అంచనాలను సూచిస్తుంది.
గత కొన్నేళ్లుగా మానవ అభివృద్ధిలో భారతదేశం అద్భుతమైన ప్రగతిని సాధించింది. 1990 నుంచి జీవించే ఆయుర్దాయం జననాలరేటు 9.1గా నమోదైంది.
అలాగే పాఠశా లకు వెళ్లే బాలల సంఖ్య కూడా 4.6 సంవత్సరాలకు పెరిగిందని ఐక్యరాజ్య సమితి దేశ అభివృద్ధి కార్యక్రమానికి సంబంధించిన ప్రతినిధి కైట్లిన్ వియెసెన్ తెలిపారు.

## 34 మందితో టిడిపి

# రెండో జాబితా



### 27 మంది పురుషులు, ఏడుగురు మహిళలకు స్థానం

### అభ్యర్థుల ఎంపికలో ప్రజల అభిప్రాయాలకు ప్రాధాన్యం: చంద్రబాబు

**అమరావతి, మార్చి 14, ప్రభాతవార్త ప్రతినిధి:** రానున్న సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి తెలుగుదేశం పార్టీ తరపున పోటీ చేసే అసెంబ్లీ నియోజకవర్గాల అభ్యర్థుల రెండో జాబితాను గురువారం పార్టీ విడుదలచేసింది..మొత్తం 34 మంది అభ్యర్థులు ఈ జాబితాలో ఉన్నారు. ఇందులో 27 మంది పురుషులు, ఏడుగురు మహిళలకు స్థానం కల్పించారు. పిహెచ్‌డి చేసిన ఒకరికి చోటు కేటాయించారు..అంతేకాకుండా 11 మంది పీజీ చేసినవారు, 9మంది గ్రాడ్యుయేట్లు ఉండగా, ఇంటర్ పూర్తిచేసిన 8 మంది, టెన్త్‌పూర్తి చేసిన అయిదుగురు ఉన్నారు.

**అభ్యర్థుల ఎంపికలో ప్రజల అభిప్రాయాలకు ప్రాధాన్యత: చంద్రబాబు**

ఈసందర్భంగా టిడిపి అధినేత చంద్రబాబు గురువారం ట్వీట్ చేశారు.. టిడిపి అభ్యర్థుల మొదటి జాబితాను ఇప్పటికే ప్రజలముందు ఉంచటం జరిగిందని, తాజాగా మరో 34 మంది అభ్యర్థులతో కూడిన రెండో జాబితాను మీముందుకు తెచ్చామని తెలిపారు.. అభ్యర్థుల ఎంపికలోఎప్పటి లాగే, ఈ జాబితాలోకూడా ప్రజల అభిప్రాయాలకు ప్రాధాన్యత ఇచ్చామని >>2

# ప్రజాశక్తితో ఎదుర్కొంటా

### గుంపులుగా వచ్చేవారికి ఇదే నా సమాధానం

### ఒక్క హామీని నెరవేర్చని చంద్రబాబును ప్రజలు నమ్మరు

### అర్హులైన పేదలకు ఇంటిస్థలాలు

### బనగానపల్లెలో 'ఇబిసి నేస్తం' పంపిణీ చేసిన సిఎం జగన్



గురువారం బనగానపల్లెలో ఇబిసి నేస్తం మెగా చెక్కును లబ్ధిదారులకు అందిస్తున్న సిఎం జగన్

**బనగానపల్లె,మార్చి14,ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని హైస్కూల్ గ్రౌండ్ ఆవరణంలో మూడవ విడత వైఎస్సార్ ఇబిసి నేస్తం మరియు రూ.22కోట్లతో నూతనంగా నిర్మించిన బనగానపల్లె వంద పడకల ఏరియా ఆసుపత్రి భవనాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గురువారం ప్రారంభించారు.ముందుగా బేతంచెర్ల రహదారిలోని ఆటోనగర్ వద్ద ఏర్పాటుచేసిన హెలిప్యాడ్ వద్దకు చేరుకున్న సిఎం నేరుగా రోడ్డు మార్గం ద్వారా హైస్కూల్ గ్రౌండ్ ఆవరణలో ఏర్పాటుచేసిన బహిరంగ సభ స్థలానికి చేరుకున్నారు.అక్కడ వైఎస్సార్ విగ్రహానికి పూలమాలవేసి నివాళుల ర్పించి జ్యోతిప్రజ్వలన నిర్వహించారు.ముందుగా వైఎస్సార్ ఇబిసి నేస్తం ద్వారా లబ్దిపొందిన మహిళ ప్రసంగించిన అనంతరం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆంధ్రరాష్ట్ర ప్రజలను, బనగానపల్లె నియోజకవర్గ ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. త్వరలో జరిగే ఎన్నికల్లో వైఎస్సార్ పార్టీని ఎదుర్కొవడానికి తెలుగుదేశం పార్టీ,జనసేన, బిజెపితోపాటు మరికొన్ని పార్టీలు కలిసి గుంపులు గుంపులుగా వస్తున్నాయని వాటన్నింటిని ఎదుర్కోవడానికి నాకు ప్రజాశక్తి ఉందని చెప్పారు. ప్రజాశక్తి ముందు ఎన్ని పార్టీలు,ఎంత మంది గుంపులుగా వచ్చినా కూడా తట్టుకోలేరని చెప్పారు. 2014 ఎన్నికల్లో టిడిపి, బిజెపి, జనసేనలు కలిసి ఎన్నో మోసపూరిత హామీలు ప్రజలకు చెప్పడం జరిగిందన్నారు.వాటిలో ఏ ఒక్క హామీని కూడా సంపూర్ణంగా నెరవేర్చిన పాపానపోలేదని చెప్పారు. 2014లో ప్రజలను మోసగించిన దగాకోరు చంద్రబాబు మళ్లీ మోసం చేయడానికి మీ వద్దకు వస్తున్నాడని వారి చెప్పే మోసపూరిత హామీలను నమ్మి మోసపోవద్దని చెప్పారు.
బనగానపల్లె నియోజకవర్గానికి కాటసాని రామిరెడ్డిని వచ్చే ఎన్నికల్లో అఖండ మెజార్టీతో గెలిపిస్తేనే తాను ముఖ్యమంత్రి అవుతానని చెప్పారు. బనగానపల్లె నియోజకవర్గ ప్రజలు ఎలాంటి పొరపాటు చేయకుండా వైఎస్సార్సీని గెలిపించాలని కోరారు.రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైన పేదలకు ఇంటి స్థలాలు ఇస్తుంటే బనగానపల్లె పట్టణంలో తెలుగుదేశం పార్టీ నాయకుడు బిసి జనార్దన్‌రెడ్డి 3200 మంది అర్హులైన లబ్దిదారులకు ఇంటి స్థలాలు ఇవ్వకుండా అడ్డుపడ్డ సంగతి నిజం కాదా అని చెప్పారు.దేవుడి దయవల్ల ప్రజల ఆశీస్సులతో కోర్టు తీర్పు రెండు మూడు రోజుల్లో వెలువడుతుందని ఖచ్చితంగా ఇంటి స్థలాలు ఇచ్చి తీరుతామని చెప్పారు.అలాగే అవుకు రిజర్వాయర్ నుండి పసుపల గ్రామానికి జలజీవన్ మిషన్ పథకం ద్వారా మంచినీటి పథకాన్ని అందించాలని అందుకు రూ.100కోట్ల నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అడగడం జరిగిందని ఖచ్చితంగా నిధులు మంజూరుచేసి ఆ గ్రామాలకు తాగునీరు అందించడం జరుగుతుందని చెప్పారు. వైఎస్సార్ ఈబీసీ నేస్తం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా 45-60 సంవత్సరాలలోపు ఉన్న రెడ్డి, కమ్మ, ఆర్యవైశ్య, బ్రాహ్మణ, క్షత్రియ, >>2

# పిఠాపురం నుంచే అసెంబ్లీకి పవన్



### • ఎంపిగా పోటీచేసే ఆలోచనలేదు • బిజెపితో పొత్తువల్ల జనసేన త్యాగాలు చేసింది.. • గత ఎన్నికల్లో గాజువాక, భీమవరంలో ఓటమి ముందే తెలుసు • జనసేన ఆవిర్భావ దినోత్సవంలో పవన్

**విజయవాడ,మార్చి14,ప్రభాతవార్త:** అసెంబ్లీకి పిఠాపురం నుంచి పోటీ చేస్తానని జనసేన పార్టీ వ్యవస్థాపకుడు పవన్ కల్యాణ్ స్పష్టం చేసారు.పార్లమెంటుకు పోటీ చేయాలనే ఒత్తిడి తనపై ఉందన్నారు.ఎంఎల్ఏగానే పోటీ చేయాలన్నదే తన అభిమతం అన్నారు.ఎంపీగా పోటీ చేసే ఆలోచన ఇప్పటికైతే లేదన్నారు, ఎంపీకి పోటీ చేయడం తప్పని సరైతే త్వరలోనే ప్రకటిస్తాను. గురువారం జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన సమావేశంలో పవన్ మాట్లాడుతూ మధ్య తరగతి వ్యక్తికి కోపం వచ్చి రాజకీయం చేస్తే ఎలా ఉంటుందని అనే భావనే తనతో జనసేన పార్టీని పెట్టించిందన్నారు.అధికారాన్ని దుర్వినియోగం చేసే వ్యక్తుల వల్ల తనలోని ఆలోచనలు మరింత బలపడ్డాయన్నారు. పొత్తుల వ్యవహారంలో మధ్యవర్తిత్వం వహిస్తే ఏమవుతుందో ఇప్పుడు అర్థమైందన్నారు. బిజెపితో పొత్తుల సర్దుబాటు కారణంగా జనసేన కొంత నష్టపోయిందన్నారు. పెద్దమనస్సు చేసుకుంటే చిన్నపోవాల్సి వచ్చిందన్నారు. ప్రభుత్వాన్ని గద్దెదించాలనే ఆలోచన,లక్ష్యం ముందు బలవంతంగానే ఈ త్యాగం చేయాల్సి వచ్చిందన్నారు, తన అన్న నాగబాబుకోసం టిక్కెట్టు త్యాగం చేయాల్సివచ్చిందన్నారు. 2019లో 30సీట్లకే పోటీ చేయాలనుకున్నా,వత్తిడి వలన అన్ని స్థానాలకు పోటీ చేసామన్నారు.కొన్ని పార్టీలకోసం అప్పుడు బలమైన సీట్లు వదులుకున్నామన్నారు. గత ఎన్నికల్లో భీమవరంలో ప్రచారం ముగిసిన తరువాత, గాజువాకలో ముందే గెలవనని తాను గ్రహించానన్నారు, అప్పుడు తనను >>2


గురువారం న్యూఢిల్లీలో రాష్ట్రపతి ముర్ముకు నివేదిక సమర్పిస్తున్న మాజీ రాష్ట్రపతి కోవింద్

# 'జమిలి' జటిలమే!

### రాజ్యాంగంలోని ఐదు ఆర్టికల్స్‌కు సవరణ అవసరం

### ఉమ్మడి ఓటర్ల జాబితా కూడా ఉండాలి

### రాష్ట్రపతికి సమర్పించిన నివేదికలో కోవింద్ కమిటీ

**న్యూఢిల్లీ, మార్చి 14:** 'ఒకే దేశం..ఒకే ఎన్నికలు' పేరిట దేశంలో అన్ని రకాల ఎన్నికలను ఒకేసారి నిర్వహించాలనే ప్రతిపాదనపై మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో ఏర్పాటైన ఉన్నతస్థాయి కమిటీ అధ్యయనం జరిపింది. ఈ నివేదికను గురువారం రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు సమర్పించింది. గురువారం ఉదయం కోవింద్ సహా కమిటీ సభ్యులు రాష్ట్రపతి భవన్‌కు వెళ్లారు. జమిలి ఎన్నికలపై 18,629 పేజీల నివేదికను ప్రథమ పౌరురాలికి అందచేశారు. దాదాపు 191 రోజుల పాటు ఈ అంశంపై కమిటీ అధ్యయనం జరిపింది. పలురంగాల నిపుణులతో విస్తృత సమావేశాలు నిర్వహించింది. ప్రజల నుంచి కూడా >>2


గురువారం పిఠాపురం టిడిపి కార్యాలయం వద్ద పార్టీ జెండాలను, బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కరపత్రాలను తగలబెడుతున్న దృశ్యం

### పిఠాపురం టిడిపిలో

# అసంతృప్తి సెగలు

### పవన్ ప్రకటనతో పెల్లుబికిన ఆగ్రహం

### టిడిపి జెండాలు, క్యాలెండర్లు దగ్ధం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, పిఠాపురం, మార్చి 14, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మళ్లీ మోసం చేసి పిఠాపురం టిడిపి నాయకుడు, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ శాసన >>2

### విశాఖ స్టీల్‌ను కొనుగోలు చేసే

# ఆలోచన ఉందా?

### రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించిన హైకోర్టు

**విజయవాడ,మార్చి14,ప్రభాతవార్త:** విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కెఎ పాల్ దాఖలు చేసిన పిటిషన్‌పై ఎపి హైకోర్టులో గురువారం విచారణ జరిగింది.ఈ కేసు విచారణ సందర్భంగా హైకోర్టు ధర్మాసనం పలు కీలక ప్రశ్నలు వేసింది. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ప్రతిపాదన ఏ దశలో ఉంది?, >>2





గురువారం బనగానపల్లె జనసేన నేస్తం సభకు హాజరైన అశేష జనసందోహం

# పిఠాపురం నుంచే అసెంబ్లీకి పవన్

>> పిఠాపురం నుంచి పోటీ చేయమన్నారు.నేనే వివరేదు,ఇప్పుడు చేస్తున్నాన్నారు.తమ పార్టీలో సీట్లు రాని పలువురు ప్రెస్‌మీట్లు పెట్టి తనను తిడుతున్నారన్నారు. తప్పదు భరించాలన్నారు. అయితే పార్టీపై విమర్శలు చేస్తే సహించనన్నారు. నేను పెద్దరగాలి నుంచి వచ్చానన్నారు.ఆ బాధలు నాకు తెలుసునన్నారు. నేను ఎవరినా నిర్మొహ్మగా మాట్లాడతాను.మరో సారి చెబుతున్నాను. నేను రాజకీయంగాను, సైద్ధాంతికంగా మాత్రమే ఎన్నికల్లో నా ప్రత్యర్థులపై పోరాటంచేస్తున్నాను. వారితో తనకు వ్యక్తిగత విభేదాలు లేవన్నారు. నేను డిగ్రీకూడా చదవలే దన్నారు. చిరంజీవిగారికి అంగరక్షకుడిగా కాలం గడిపేయాలన్నారు. నాకు కష్టాలు లేవు, నేనే కష్టాలు కొని తెచ్చుకున్నాన్నారు. చిరంజీవి పార్టీ పెడితే మా కుటుంబంపై దాడులు చేస్తామని 2006లో నాకు చెప్పారు.వాళ్లంతా పదవుల్లో ఉన్నారని పేర్కొన్నారు.నేను ఏందేసినా అన్ని ఆలోచించి చేస్తానన్నారు.ఆరయం కోసం వచ్చిన తాను ఒడిపోతే శూన్యం అన్పించిందన్నారు, నేను అధికారం కోసం కాదు, మార్పు కోసం వచ్చా న్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మీద, ఆయన పార్టీ మీద తనకు వ్యక్తిగత ద్వేషం లేదన్నారు. వారి విధానాలు మాత్రమే తనకు నచ్చవన్నారు. నన్ను కొట్టే ప్రతి దెబ్బను వాడుకుని తాను ఎదుగుతానన్నారు. వైకాంగ్రెస్ పార్టీ రోడ్డు వేయపోతే నా కారు మాత్రమే కాదు అందరి కార్లు పడిపోయేవన్నారు.నా అభిమానులు ఎక్కువ మంది వైకాంగ్రెస్‌కు ఓటు వేసారన్న విషయం గుర్తు చేసారు.ఓటమి, ఒర్మితో తమ పార్టీ గత దశాబ్ద కాలం నుంచి భయం,జంకు లేకుండా ముందుకు సాగుతుందని జనసేన పార్టీ వ్యవస్థ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ అన్నారు. కచ్చితంగా ఒక రోజు తాము అధికారంలోకి వస్తామన్నారు. కులాల ప్రస్తావన తనకు ఇష్టంలేదన్నారు.కులవృత్తులపై ఆధారపడ్డ వృత్తులు,ఆశ్రిత కులాలకు అండగా ఉండాలన్నారు. మత్స్యకారులకు ఇబ్బందికి ప్రభుత్వం చట్టాలు చేసిందన్నారు. జగన్‌రెడ్డి ప్రభుత్వానికి కచ్చితంగా బుద్ధి చెప్పి తీరుతామని,జగన్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై జనసేన గట్టి ఉద్యమం చేస్తుందన్నారు.వివిధ సంక్షేమ పథకాల పేరుతో ప్రభుత్వం ప్రజలను మోసగించిందన్నారు.రైతులకు తమ పార్టీ అండగా నిలబడుతుందన్నారు.ప్రభుత్వ విధానాల కారణంగా కౌలు రైతులు ఆత్మహత్యలు చేసుకుంటు న్నారన్నారు. పేద రైతులకు,కౌలు రైతులు తమ పార్టీ అండగా ఉంటున్నారు.కులాల పేరుతో రాజకీ యాలు చేసి జగన్ ప్రభుత్వం ఏమీ సాధించలేద న్నారు. కమ్మ,కాపు,దళిత అనేది తనకు లేదన్నారు.మనిషి రుణాలను తీర్చే దిశలో తమ పార్టీ ప్రయత్నం చేస్తున్నామన్నారు.ఎస్సీ,ఎస్టీ ఉప ప్రణాళిక, బీసీ ఉపకులాలకు ఉద్దేశించిన ఆర్థిక ప్రణాళికలు నిధులు దారి మళ్లుతున్నాయన్నారు. ఐక్యత లేనందు వలనే కాపులు, బీసీలు ఐక్యం కాలేకపోతున్నారన్నారు. ఒక కులం పెత్తనం ఆంధ్రప్రదేశ్‌లో ఆగిపోవాలన్నారు. అన్ని కులాలకు ప్రాధాన్యత రావాలంటే జనసేన అధికా రంలోకి రావాలన్నారు. రాజ్యాంగపరంగా రిజర్వేషన్లు కల్పించాలని అందరు అడుగుతున్నారన్నారు.తల్లిదండ్రులు గంజి అన్నం తింటూ బిడ్డలు చదివించుకుంటున్న పిల్లలకు ప్రభుత్వం సాయం చేయాలన్నారు.అగ్రకుల పేదలకు న్యాయం చేయాలన్నారు,ఈ ఎన్నికల్లో జనసేన మంచి విజయాన్ని సాధిస్తుందన్నారు. కచ్చితంగా బిజెపి.జనసేన, టిడిపి కూటమి అధికారంలోకి వస్తుందన్నారు. పార్టీ రాజకీయ వ్యవహారాల ఇన్‌చార్జి నాదెండ్ల మనోహర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రజాశక్తితో ఎదుర్కొంటా

>> వెందిన 4,19,583 మంది అక్కాచెల్లెమ్మలకు రూ.629.37కోట్లు బటన్‌నొక్కి నేరుగా లబ్ధిదారుల ఖాతాలకు జమ చేయడం తనకు ఆనందంగా ఉందన్నారు.ఏటా రూ.15వేల చొప్పున అదే అక్కాచెల్లెమ్మలకు మూడు సంవత్సరాల్లో మొత్తం రూ.45వేలు ఆర్థిక సహాయం చేస్తూ వారు సొంత వ్యాపారాలు చేసుకుని వారి కాళ్ల మీద వారు నిలబడేటట్లుగా తోడ్పాటును వైఎస్సార్ ప్రభుత్వం అందిస్తుందన్నారు.మూడు పార్టీలు కూటమిగా ఏర్పడి పేదవాడి భవిష్యత్తు పైకి యుద్ధం చేయడానికి వస్తున్నారన్నారు.చంద్రబాబు పేరు చెబితే అక్కాచెల్లెమ్మలకు చేసిన వంచన గుర్తుకువస్తుందన్నారు.పొదుపు సంఘాల మహిళలకు చంద్రబాబు చేసినదేమీ గుర్తు వస్తుందని, చంద్ర బాబు పేరు చెబితే ఒక మంచిపని ఒక మంచి పథకం కూడా గుర్తుకు రాదన్నారు.దత్తపుత్రుడి పేరు చెబితే అక్కాచెల్లెమ్మలకు వివాహ వ్యవస్థను భ్రష్టు పట్టించే మోసగాడు గుర్తుకు వస్తాడన్నారు. ఐదేళ్లకొకసారి కార్లను మార్చినట్లు భార్యలను మార్చే మ్యారేజ్‌స్టార్ గుర్తుకు వస్తాడన్నారు.ఒకరికి విశ్వసనీయత మరొకరికి విలువలులేవని ఇలాంటి వీరు మూడు పార్టీలు కూటమిగా మీ బిడ్డ మీదకు యుద్ధానికి వస్తున్నారని కాదుకాదు మీ బిడ్డ మీదకు పేదవాడి భవిష్యత్తు మీదకు యుద్ధంగా వస్తున్నారు న్నారు. ఈ కార్యక్రమంలో ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి,జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి,పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి, రాష్ట్ర నీటిపారుదలశాఖ సలహా దారు గంగుల ప్రభాకర్‌రెడ్డి,శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి,నంద్యాల పార్లమెంట్ సభ్యులు పోచా బ్రహ్మానందరెడ్డి, నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్‌రెడ్డి,ఆళ్లగడ్డ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి, నంద్యాల జిల్లా కలెక్టర్ శ్రీనివాసులు,ఎస్పీ రఘువీర్‌రెడ్డి,డోన్ డీఎస్పీ శ్రీనివాసరెడ్డి,వైఎస్సార్సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గుండం శేషిరెడ్డి,ఎమ్మెల్సీ ఇసాక్ బాషా,రాష్ట్ర ఇరిగేషన్‌శాఖ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ కర్ర గిరిజా, రాష్ట్ర మార్క్‌ఫెడ్ చైర్మన్ పి.పి.నాగిరెడ్డి, రాష్ట్ర మైనార్టీ వెల్ఫేర్ ప్రభుత్వ సలహాదారులు అబిబుల్లా, వైఎస్సార్సీపీ నాయకులు చల్లా విఘ్నేశ్వర్‌రెడ్డి,చల్లా భాస్కర్‌రెడ్డి,కర్ర హర్షవర్ధన్‌రెడ్డి, వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు కాటసాని ప్రసాద్‌రెడ్డి,వైఎస్సార్సీపీ నియోజకవర్గ యువనాయకులు కాటసాని ఓబుళరెడ్డి,ఆవుకు మండల వైఎస్సార్సీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు ఎర్రబోతుల ఉదయ్‌భాస్కర్‌రెడ్డి, బనగానపల్లె మండల అధ్యక్షు రాలు మానసవీణ,బనగానపల్లె గ్రామ పంచాయతీ సర్పంచ్ ఈసారి ఎల్లమ్మ, వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు,మహిళలు,పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 'జమిలి' జటిలమే!

>> సాధ్యాలు, సూచనలు స్వీకరించింది. అనంతరం నివేదికను రూపొందించింది. లోక్‌సభ, శాసనసభ, స్థానిక సంస్థల ఎన్నికలు ఏకకాలంలో నిర్వహించాలంటే రాజ్యాంగంలో కనీసం ఐదు ఆర్టికల్స్‌ను సవరించాలని కమిటీ తమ నివేదికలో సూచించినట్లు తెలుస్తోంది. మూడుస్థాయిలు ఎన్నికలకు ఉమ్మడిగా ఓటర్ల జాబితా ఉండాలని అందులో పేర్కొన్నట్లు తెలిసింది. ఏకకాల ఎన్నికల నిర్వహణపై గత కొన్నేళ్లుగా బలంగా ప్రచారం చేస్తున్న మోదీ ప్రభుత్వం 2023 సెప్టెంబరులో దీనిపై కమిటీని ఏర్పాటు చేసింది. కమిటీ చైర్మన్‌గా మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌ను నియమిం చింది. కేంద్రమంత్రి అమిత్ షా, లోక్‌సభలో విపక్ష నేత అధీర్ రంజన్ చౌదరి, గులాం నబీ ఆజాద్, 15వ ఆర్థిక సంఘం మాజీ చైర్మన్ ఎన్‌కే సింగ్, లోక్‌సభ మాజీ సెక్రెటరీ జనరల్ సుభాష్ కశ్యప్, సీనియర్ న్యాయవాది హరీశ్ సాల్వే, మాజీ చీఫ్ విజిలెన్స్ కమిషనర్ సంజయ్ కొఠారీలను కమిటీలో సభ్యులుగా చేర్చింది. ప్రత్యేక ఆహ్వాని తుడిగా కేంద్రమంత్రి అర్జున్‌రామ్ మేఘ్వాల్, కమిటీ సెక్రెటరీగా కేంద్ర ప్రభుత్వ కార్యదర్శి నితిన్ చంద్రలకు బాధ్యతలు అప్పగించింది. 'ఒకే దేశం.. ఒకే ఎన్నిక' అంశంపై లా కమిషన్ కూడా తమ నివేదికను దాదాపు సిద్ధం చేసినట్లు తెలిసింది. జమిలి ఎన్నికల కోసం రాజ్యాంగంలో ప్రత్యేకంగా ఒక అధ్యాయాన్ని చేర్చాలని లా కమిషన్ సూచించే అవకాశం ఉందని తెలిసింది. 2029 నాటికి ఏకకాల ఎన్నికల నిర్వహణ వీలయ్యేలా చేసేందుకు అవసరమైన మార్గసూచీని లా కమిషన్ ప్రభుత్వా నికి అందచేయవచ్చని తెలుస్తోంది. అసెంబ్లీపార్ల మెంటు ఎన్నికలు జరిగిన వందరోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలు కూడా నిర్వహించాలని సూచిం చింది. అన్ని ఎన్నికలకు ఒకే ఓటర్ల జాబితా ఉండా లని సూచించింది. అలాగే ఓటర్ ఐడీ కార్డుల్లో కూడా ఎలాంటిమార్పులు లేకుండా అన్ని ఎన్నిక లకు ఒకేఓటరుకార్డు ఉండాలనిసూచించింది. రాష్ట్రశాసనసభ, లోక్‌సభ రాజ్యసభ ఎన్నికలకు భారత ఎన్నికల సంఘం బాధ్యత వహిస్తుందని, స్థానిక సంస్థలు మున్సిపాలిటీలు, జిల్లాపంచాయత్ ఎన్నికలకను రాష్ట్ర ఎన్నికల కమిషన్ నిర్వహిస్తుం దని తెలిపారు.



గురువారం చంద్రబాబు సమక్షంలో టిడిపిలో చేరిన కర్నూలు ఎంపి సంజీవ్‌కుమార్ తదితరులు

# టిడిపిలో చేరిన కర్నూలు ఎంపి సంజీవ్‌కుమార్

## పసుపుకండువా కప్పి సాదరంగా ఆహ్వానించిన చంద్రబాబు

**అమరావతి, మార్చి 14, ప్రభాతవార్త ప్రతినిధి:** కర్నూలు ఎంపి సంజీవ్‌కుమార్ టిడిపిలో చేరారు. టిడిపి అధినేత చంద్రబాబు సమక్షంలో గురువారం ఆయన పార్టీలో చేరారు. పసుపు కండువా కప్పి సంజీవ్‌కుమార్‌ను చంద్రబాబు పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.. సంజీవ్ కుమార్‌తోపాటు పద్మశాలీయ కార్పొరేషన్ డైరెక్టర్ ప్యాలకుర్తి రమేష్, వెంకాయపల్లె ఆయన చైర్మన్ బేతం కృష్ణుడు, వాల్మీకి సంఘం నాయ కులు ముంధ్ర శేఖర్, తలారి కృష్ణ, ఎస్టీవో మాజీనాయకులు కుబేర స్వామి, నరసింహులు, శాంతకుమారి తదితరులు టిడిపిలో చేరారు.

## అసంతృప్తి సెగలు

>> సభ్యుడు, పిఠాపురం నియోజకవర్గ ఇంచార్జ్ వర్మకు అన్యాయం చేశారని టిడిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు నిరసన చేపట్టారు. గత 20 సంవత్సరాల నుండి పార్టీకి అండ దండలు అందిస్తూ ముందుకు నడిపిస్తున్న మాజీ శాసన సభ్యుడు ఎస్‌విఎస్‌ఎన్ వర్మను కాదని పొత్తులో భాగంగా జనసేన అధినాయకుడు పవన్‌కల్యాణ్‌కు పిఠాపురం టికెట్ కేటాయించడంపై టిడిపి నాయకులు అసంతృప్తి వ్యక్తం చేశారు. గురువారం స్థానిక టిడిపి కార్యాలయం వద్ద నాయకులు, కార్యకర్తలు అభిమానులు టిడిపి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ పార్టీ జెండాలను, బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కరపత్రాలను, ఫ్లెక్సీలను నిప్పు పెట్టి తగలబెట్టారు. గురువారం జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆ పార్టీ అధినాయకుడు పవన్‌కల్యాణ్ పిఠాపురంనుండి పోటీ తనేనని స్వయంగా ప్రకటించడంతో ఒక్క సారిగా టిడిపి శ్రేణుల్లో ఆగ్రహావేశాలు కట్టలు తెంచుకుని పార్టీ జెండాలను సైతం తగలబెట్టేం దుకు సిద్ధపడి అలజడి సృష్టించారు. ఎంతో కష్ట పడి పార్టీ కోసం పనిచేసిన నాయకులను కాదని పొత్తులోభాగంగా పవన్‌కు కేటాయించడంపై పిఠా పురం టిడిపివర్గాలలో అసంతృప్తి సెగలు రేపాయి.

## ఆలోచన ఉందా?

>> పరిశ్రమకు చెందిన భూముల విక్రయం చారా? విక్రయిస్తే ఎన్ని ఎకరాలు విక్రయించారు? వివరాలు సమర్పించాలని ఉక్కు పరిశ్రమ సింహాచలం ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. స్టీల్ ప్లాంట్‌ను కొనుగోలు చేసే యోచన రాష్ట్ర ప్రభుత్వానికి ఉందా? అని అటర్నీ జనరల్‌ను హైకోర్టు ధర్మాసనం ప్రశ్నించింది. భూముల విక్రయ దస్త్రాలు కోర్టు ముందుంచాలని పిటిషనర్ కె పాల్‌కు సూచిస్తూ తదుపరి విచారణ ఈ నెల 22కి వాయిదా వేసింది.విశాఖ ప్రైవేటీకరణ ప్రతిపాదనను అడ్డుకోవాలని,ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ప్లాంట్‌ను కొనుగోలు చేస్తానని ప్రకటించిందని వివరించారు. ఈ కేసులో తదుపరి విచారణను హైకోర్టు ఈ నెల22కి వాయిదా వేసింది.

# నాయుడుపేటలో భూప్రకంపనలు

## భయంతో ఇళ్లలో నుంచి పరుగులుతీసిన ప్రజలు

**నాయుడుపేట టౌన్, మార్చి 14 ప్రభాతవార్త:** నాయుడుపేట-దొరవారిసత్రం మండలంలో గురువారం రాత్రి ఒక్కసారిగా భూమి కంపి ంచింది. దీంతో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. ఏమిజరుగుతుందో అర్థంకాక ఇళ్లలో నుంచి బయటకు పరుగులు తీశారు. పట్టణ, గ్రామీణ ప్రాంత ప్రజలు ప్రశాంతంగా ఇంటిలో ఉండగా సుమారు 8-45 నిమిషాల సమయంలో 5సెకన్లు భూప్రకంపనలు వచ్చాయి. ఇంటిలో పైనున్న వస్తువులు కిందపడడంతో ప్రజలు ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకుని వీధుల్లోకి పరుగులు తీశారు. గ్రామాల్లో ఇళ్ళస్లాబులు పెచ్చులూడిపడటంతో



జడ్జిలుగా జస్టిస్ బొప్పన వరాహ లక్ష్మీనర్సింహ చక్రవర్తి,జస్టిస్ తల్లాప్రగడ మల్లిఖార్జునరావు చేత ప్రమాణ స్వీకారం చేయిస్తున్న చీఫ్ జస్టిస్ జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్

# హైకోర్టు కొత్త జడ్జిల ప్రమాణం

**విజయవాడ,మార్చి14,ప్రభాతవార్త:** ఏపి హైకోర్టు అడిషినల్ జడ్జిలుగా ఉన్న జస్టిస్ బొప్పన వరాహ లక్ష్మీనర్సింహ చక్రవర్తి,జస్టిస్ తల్లాప్రగడ మల్లిఖార్జునరావుల కేంద్ర న్యాయమంత్రిత్వ శాఖ శాశ్వత న్యాయమూర్తులుగా నియమించింది.గురువారం హైకోర్టులో వారి చేత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్‌లు ప్రమాణం చేయించారు.జస్టిస్ బొప్పన వరాహ లక్ష్మీనర్సింహ చక్రవర్తి,జస్టిస్ తల్లాప్రగడ మల్లిఖార్జునరావులు రాజ్యాంగబద్ద లిఖిత న్యాయచట్టాలను అనుసరించి విధులను నిర్వహిస్తామని వెల్లడించారు.న్యాయవ్యవస్థకు ఆదర్శనీయంగాఈ కార్యక్రమంలో పలువురు హైకోర్టు న్యాయమూర్తులు ,అడ్వోకేట్ జనరల్ ఎస్.శ్రీరామ్, ఏపీ హైకోర్టు బార్ కౌన్సిల్ అధ్యక్షులు ఘంటా రామారావడు,ఏపీ హైకోర్టు అడ్వకేట్స్ అసోషియేషన్ అధ్యక్షులు జానకి రామిరెడ్డి, రిజిస్ట్రార్లు ,పబ్లిక్ ప్రాసిక్యూటర్లు ,బార్ అసోషియేషన్, బార్ కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.

# రెండో జాబితా

>> వెల్లడించారు.. టిడిపి అభ్యర్థులందరినీ ఆశీర్వదించి గెలిపించాలని రాష్ట్ర ప్రజలను కోరుతున్నానని చంద్రబాబు ట్వీట్ చేశారు. ఇదిలా ఉండగా, రానున్న ఎన్నికల్లో టిడిపి-జనసేన -బిజెపి పొత్తు విదితమే.. అయితే ఈ మూడు పార్టీల కూటమికి సంబంధించి సీట్ల సర్దుబాటు తర్వాత టిడిపి 144 అసెంబ్లీ స్థానాల్లో పోటీచేయబోతోంది. తొలి విడతగా 94 మందితో కూడన జాబితా ప్రకటించిన సంగతి తెలిసిందే.ఇపుడు టిడిపి రెండో జాబితా విడుదల చేసింది.. ఇక మిగిలిన 16 స్థానాల్లో పార్టీ అభ్యర్థులను త్వరలో ప్రకటించనుంది.

**టిడిపి రెండో జాబితా ఇదే:**

| అసెంబ్లీ నియోజకవర్గం | అభ్యర్థి పేరు |
|---|---|
| 1. నరసన్నపేట | బొగ్గు రమణమూర్తి |
| 2. గాజువాక | పల్లా శ్రీనివాసరావు |
| 3. చోడవరం | కెఎస్‌ఎన్‌ఎస్ రాజు |
| 4. మాడుగుల | పైలా ప్రసాద్ |
| 5. ప్రత్తిపాడు (కాకినాడ పార్లమెంట్) | వరుపుల సత్యప్రభ |
| 6. రామచంద్రపురం | వాసంశెట్టి సుభాష్ |
| 7. రాజమండ్రి రూరల్ | గోరంట్ల బుచ్చయ్య చౌదరి |
| 8. రంపచోడవరం (ఎస్టీ) | మిర్యాల శిరీష |
| 9. కొవ్వూరు(ఎస్సీ) | ముప్పిడి వెంకటేశ్వరరావు |
| 10. దెందులూరు | చింతమనేని ప్రభాకర్ |
| 11. గోపాలపురం(ఎస్సీ) | మద్దిపాటి వెంకటరాజు |
| 12. పెదకూరపాడు(నరసరావుపేట పార్లమెంట్) | భాష్యం ప్రవీణ్ |
| 13. గుంటూరు పశ్చిమ | పిడుగురాళ్ల మాధవి |
| 14. గుంటూరు తూర్పు | మహమ్మద్ నశీర్ |
| 15. గురజాల | యరపతినేని శ్రీనివాసరావు |
| 16. కందుకూరు | ఇటూరి నాగేశ్వరరావు |
| 17. మార్కాపురం | కందుల నారాయణరెడ్డి |
| 18. గిద్దలూరు | అశోక్‌రెడ్డి |
| 19. ఆత్మకూరు | ఆనం రాంనారాయణరెడ్డి |
| 20. కొవ్వూరు | వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి |
| 21. వెంకటగిరి | కురగొండ్ల లక్ష్మిప్రియ |
| 22. కమలాపురం | పుత్తా చైతన్యరెడ్డి |
| 23. ప్రొద్దుటూరు | వరదరాజులరెడ్డి |
| 24. నందికొట్కూరు (ఎస్సీ) | గిత్తా జయసూర్య |
| 25. ఎమ్మిగనూరు | జయనాగేశ్వరరెడ్డి |
| 26. మంత్రాలయం | రాఘవేంద్రరెడ్డి |
| 27. పుట్టపర్తి | సింధూరారెడ్డి |
| 28. కదిరి | కందికుంట యశోదాదేవి |
| 29. మదనపల్లి | షాజహాన్ బాషా |
| 30. పుంగనూరు | చల్లా రామచంద్రారెడ్డి (బాబు) |
| 31. చంద్రగిరి | పులివర్తి వెంకట మణిప్రసాద్(నాని) |
| 32. శ్రీకాళహస్తి | బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి |
| 33. సత్యవేడు(ఎస్సీ) | కోనేటి ఆదిమూలం |
| 34. పూతలపట్టు(ఎస్సీ) | డాక్టర్ కలికిరి మురళీమోహన్ |

## వారం - వర్జ్యం

తేది: 15-03-2024,శుక్రవారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
ఫాల్గుణ మాసం, ఉత్తరాయనం
శిశిర ఋతువు, శుక్ల పక్షం
షష్ఠి రా 10:10 , కృతిక సా 4:08
వ,ఉ 08:06 -09:41,
దు:ఉ 08:48 - 09:36,2) మ 12:49-1:37
శుభసమయం ఉ.6:00-7:00,
రాహుకాలం - సా . 10:30-12:00 వరకు.

## వార్తాఫలం

**మేషం**:సన్నిహితుల నుండి సహాయ సహకారాలు అందుతాయి.పరీక్షల్లో విజయం సాధిస్తారు.

**వృషభ**:జీవిత భాగస్వామితో ఏర్పడిన విభేదాలు పరిష్కరించుకుంటారు.

**మిథునం**:ఎంత శ్రమించినా ఫలితం ఉండదు.శుభకార్యాలు ఘనంగా చేస్తారు.శిరో వేదన కలుగును.

**కర్కాటకం**: దూరప్రాంతాల నుండి శుభవార్తలు అందుతాయి. సంబంధాలు కుదురుతాయి.

**సింహం**: బంధువుల ఒత్తిడి మరింత పెరుగుతుంది. విలువైన వస్తువులు జాగ్రత్త.

**కన్య**: ఎంత శ్రమించినా ఫలితం ఉండదు. క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు.

**తుల** : పెట్టుబడులకు తగిన లాభాలు అందుతాయి. ప్రయాణాలలో అసౌకర్యం.

**వృశ్చికం**:నూతన కార్యక్రమాలు ప్రారంభించిన విజయవంతంగా పూర్తి చేస్తారు.పరీక్షల్లో విజయం.

**ధనుస్సు**: కొత్త మిత్రులు పరిచయమై నూతన వ్యాపారాలు ప్రారంభిస్తారు.ధన లాభం.

**మకరం** :చిత్ర విచిత్రమైన సంఘటనలు చోటుచేసుకుంటాయి. పరీక్షల్లో విజయం సాధిస్తారు.

**కుంభం**:విలువైన వస్తువులు, ఆభరణాలు, కొనుగోలు చేస్తారు. నూతన పెట్టుబడులు లాభిస్తాయి.

**మీనం** :అనుకోని అతిథులు కలిసి కష్టసుఖాలను పంచుకుంటారు. సంబంధాలు కుదురుతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోం, హైదరాబాద్

SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:14/03/24

DAY - SINGAM SERIES Dr No:230
1st Prize Rs.100000/- 131730
2nd Prize Rs.7000/- 88427
3rd Prize Rs.3500/-
01946 04530 23265 28625 61572
63114 65020 68738 70906 96737
4th Prize Rs.200/-
0862 3122 3330 3597 4046 4102 6312
6656 6891 9527
5th Prize Rs.100/-
0159 1785 2695 2792 4312 4971 5882
7401 8102 9883
6th Prize Rs.50/-
0286 1701 2844 4229 5390 7235 9340
0337 1757 2849 4251 5534 7303 9450
0401 1916 2856 4276 5660 7404 9575
0469 1966 3042 4399 5700 7614 9619
0669 1975 3098 4520 5809 7924 9657
0694 2001 3211 4693 5835 8029 9686
0815 2054 3218 4741 5856 8164 9732
0821 2065 3397 4844 5898 8209 9745
0951 2081 3520 4900 6004 8409 9932
1024 2117 3610 5057 6146 8457 9962
1124 2119 3714 5083 6480 8462
1130 2160 3745 5155 6523 8644
1235 2191 3857 5193 6694 8791
1336 2195 3981 5195 6870 9189
1647 2201 4117 5367 6953 9296

DAY - KUIL SERIES Dr No:230
1st Prize Rs.100000/- 938514
2nd Prize Rs.7000/- 36844
3rd Prize Rs.3500/-
13439 21372 30406 30599 39653
64531 69137 91783 94900 99137
4th Prize Rs.200/-
2204 3401 3444 4440 5033 5377 5382
5406 5808 8020
5th Prize Rs.100/-
1185 1692 2197 3783 5758 7029 7119
7194 7556 9030
6th Prize Rs.50/-
0043 1345 3012 5233 6625 7762 9274
0211 1358 3251 5258 6786 7821 9368
0269 1494 3528 5400 6813 8038 9442
0428 1501 3610 5428 6849 8160 9494
0471 1630 3718 5478 6916 8208 9568
0500 1685 4044 5653 6966 8440 9765
0673 1694 4058 5698 7125 8727 9819
0675 1790 4424 5773 7131 8738 9862
0704 1837 4512 5815 7202 8792 9924
0836 2224 4583 5890 7255 8896 9966
0893 2337 4628 5928 7291 8904
1029 2378 4651 5959 7305 8918
1110 2411 4695 6347 7521 9052
1136 2472 4720 6479 7715 9111
1312 2906 4869 6490 7728 9212

ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:14/03/24

DAY - ROSA SERIES Dr No:230
1st Prize Rs.100000/- 831425
2nd Prize Rs.7000/- 36256
3rd Prize Rs.3500/-
00499 09249 22054 40303 45257
71887 88356 90961 96484 97247
4th Prize Rs.200/-
0503 1500 1609 1677 2044 5423 6441
6539 7014 8941
5th Prize Rs.100/-
3075 3346 3453 3641 4165 5207 6134
6829 8310 8340
6th Prize Rs.50/-
0168 1993 3492 4732 6088 7419 9415
0389 2015 3643 4897 6205 7628 9432
0459 2018 3684 5041 6468 7694 9495
0537 2086 3704 5086 6488 7848 9512
0720 2331 3744 5146 6596 7992 9687
0756 2513 3791 5188 6690 8066 9725
0974 2618 3887 5231 6700 8140 9727
1037 2681 4239 5462 6722 8170 9860
1344 2684 4390 5484 6944 8196 9863
1446 2817 4413 5549 6956 8216 9972
1467 2939 4450 5617 6989 8274
1479 2952 4529 5723 7172 8308
1685 3120 4639 5770 7340 8672
1837 3173 4661 5788 7348 8722
1863 3338 4719 5821 7375 8820

DAY - DEAR SERIES Dr No:230
1st Prize Rs.100000/- 354247
2nd Prize Rs.7000/- 76451
3rd Prize Rs.3500/-
07017 09032 24339 26541 41961
64066 69254 73356 75439 94398
4th Prize Rs.200/-
0041 0866 1662 2008 2241 3984 5495
6486 7057 7266
5th Prize Rs.100/-
0154 2751 3559 4099 4642 4806 5150
6103 9149 9195
6th Prize Rs.50/-
0018 1529 3464 5499 6646 8262 9395
0022 1685 3579 5747 6690 8311 9408
0075 1718 3617 5785 6832 8343 9485
0284 1725 3730 5868 6837 8372 9594
0411 1759 4030 5891 6958 8421 9660
0651 2101 4216 5983 7173 8442 9747
0852 2134 4238 5984 7283 8462 9830
0888 2179 4474 6146 7470 8546 9912
0914 2456 4527 6148 7542 8608 9939
1072 2598 4641 6356 7556 8626 9995
1179 2787 4771 6369 7628 8747
1290 3169 4775 6433 7645 8792
1341 3173 4897 6517 7867 8897
1492 3232 5020 6556 8004 8907
1524 3397 5391 6600 8121 9219

THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:14/03/24

DAY - THANGAM SERIES Dr No:230
1st Prize Rs.100000/- 519116
2nd Prize Rs.7000/- 34933
3rd Prize Rs.3500/-
22481 30864 46380 57428 58396
68639 72239 80698 94156 96902
4th Prize Rs.200/-
0818 1135 2986 6478 6588 7961 8246
9503 9565 9790
5th Prize Rs.100/-
1240 1711 2788 3120 6009 6069 6991
8278 8476 9737
6th Prize Rs.50/-
0066 1243 3419 4737 5866 7059 8915
0132 1518 3469 4768 6010 7087 8923
0189 1742 3502 4812 6026 7113 8927
0239 2031 3714 4952 6085 7129 8954
0331 2171 3861 4996 6086 7241 9171
0400 2534 4108 5158 6118 7336 9334
0423 2543 4110 5199 6190 7947 9635
0441 2552 4127 5212 6414 8011 9817
0449 2585 4208 5239 6476 8027 9920
0598 2689 4354 5261 6528 8207 9944
0790 2729 4355 5572 6692 8298
0987 2823 4404 5649 6781 8575
1068 2837 4457 5659 6872 8710
1098 2872 4558 5687 6906 8850
1111 3375 4720 5811 7012 8858

DAY - VAIRAM SERIES Dr No:89
1st Prize Rs.50000/- 449337
2nd Prize Rs.7000/- 61655
3rd Prize Rs.3500/-
00807 14867 14974 18228 25060
53125 53291 60839 70277 72625
4th Prize Rs.200/-
0166 0417 0632 1804 2547 5386 6738
7585 7620 9191
5th Prize Rs.100/-
0990 1151 2008 2023 2964 4600 6454
6929 9120 9865
6th Prize Rs.50/-
0126 1666 3414 4549 5842 6987 8536
0260 1731 3556 4585 5895 7147 8717
0672 1770 3594 4675 5954 7283 8997
0682 1777 3621 4772 6008 7286 9070
0751 1946 3724 4996 6093 7342 9329
0763 2097 3786 5006 6191 7356 9531
0949 2107 3944 5052 6229 7789 9709
1004 2133 4076 5320 6292 7792 9750
1121 2140 4077 5449 6360 7836 9879
1284 2194 4279 5480 6464 7932 9989
1366 2813 4332 5563 6564 7973
1415 2984 4409 5565 6578 7986
1458 3109 4446 5570 6749 8123
1459 3284 4452 5655 6803 8269
1623 3374 4471 5691 6869 8362

NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:14/03/24

DAY - NALLANERAM SERIES Dr No:230
1st Prize Rs.50000/- 669176
2nd Prize Rs.7000/- 71473
3rd Prize Rs.3500/-
03944 04046 14463 16013 21623
27965 51938 62106 78518 85551
4th Prize Rs.200/-
0767 1471 2560 2699 8842 8995 9076
9095 9626 9819
5th Prize Rs.100/-
0769 1364 1677 2430 4044 4121 5305
5879 6511 8540
6th Prize Rs.50/-
0124 1605 3992 5296 6260 7431 8671
0208 1628 4019 5308 6287 7522 8727
0209 1732 4249 5334 6309 7569 8789
0389 2083 4292 5378 6434 7842 8946
0440 2169 4323 5416 6509 7953 9079
0601 2293 4620 5443 6594 8065 9098
0634 2571 4791 5536 6636 8093 9185
0642 2652 4821 5567 6653 8108 9194
0654 2675 4826 5619 6656 8215 9221
0755 2679 4839 5637 6760 8260 9396
0800 2715 4993 5718 6939 8291
1086 2811 5048 6091 7167 8390
1114 3273 5077 6186 7220 8392
1279 3290 5230 6210 7256 8506
1289 3501 5293 6235 7280 8654

DAY - MANI SERIES Dr No:89
1st Prize Rs.50000/- 795641
2nd Prize Rs.7000/- 12069
3rd Prize Rs.3500/-
13639 31777 32743 45626 50947
55845 57487 60741 70336 83088
4th Prize Rs.200/-
0485 3594 5313 6710 7134 7780 7974
8822 9721 9976
5th Prize Rs.100/-
1695 1767 3041 3129 3978 4583 4929
5016 5728 8035
6th Prize Rs.50/-
0052 1764 2937 4663 6302 7912 9202
0157 1855 3137 4921 6607 8015 9255
0239 1900 3346 5067 6842 8042 9303
0297 1915 3545 5128 6996 8137 9426
0491 1964 3567 5158 7001 8174 9478
0652 2044 3815 5346 7062 8182 9526
0676 2205 3923 5675 7138 8257 9542
0746 2276 3925 5783 7232 8272 9884
1035 2287 4001 5896 7341 8369 9895
1064 2452 4132 5949 7422 8395 9987
1286 2472 4393 5982 7423 8429
1291 2545 4422 6159 7517 8628
1374 2682 4474 6189 7636 8744
1418 2780 4598 6248 7836 8924
1537 2928 4651 6260 7876 9160

KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:14/03/24

DAY - KUMARAN SERIES Dr No:230
1st Prize Rs.50000/- 232607
2nd Prize Rs.7000/- 53741
3rd Prize Rs.3500/-
18675 34929 40856 42626 66190
69826 72925 76418 77762 97926
4th Prize Rs.200/-
0622 0647 3769 3771 3948 4734 5377
7940 9557 9984
5th Prize Rs.100/-
0104 0713 1422 1647 3478 6546 6611
6887 8006 9053
6th Prize Rs.50/-
0067 1368 2659 4219 5461 7057 8635
0081 1468 2757 4301 5563 7103 8718
0088 1509 2822 4421 5940 7173 8819
0135 1680 2879 4498 6048 7179 9100
0142 1720 3063 4578 6151 7210 9230
0193 1726 3127 4586 6423 7268 9375
0420 1773 3170 4785 6479 7315 9499
0501 1868 3394 4811 6620 7441 9506
0505 2154 3467 4855 6738 7478 9855
0797 2195 3545 5025 6760 7506 9912
0822 2474 3607 5029 6795 7573
0845 2477 3677 5102 6879 7596
0968 2482 3760 5178 6940 8226
1273 2587 3822 5233 6943 8492
1363 2620 3934 5261 6946 8558

DAY - VISHNU SERIES Dr No:230
1st Prize Rs.50000/- 437142
2nd Prize Rs.7000/- 63489
3rd Prize Rs.3500/-
17877 23758 26916 27037 27085
48084 60503 73356 81583 98046
4th Prize Rs.200/-
4634 4670 4779 6028 6208 6280 6473
6707 7405 8284
5th Prize Rs.100/-
1185 1547 2517 2605 4127 5134 5298
5672 6031 9118
6th Prize Rs.50/-
0056 2224 3243 4698 6525 7652 8875
0469 2227 3293 4764 6713 7765 9069
0567 2304 3312 4905 6926 7793 9224
0596 2400 3347 5012 6975 7836 9367
0703 2662 3479 5050 6981 8027 9441
0704 2788 3481 5058 6991 8028 9562
0710 2790 3490 5079 7014 8100 9622
0796 2814 3869 5155 7106 8146 9757
1100 2912 3965 5222 7200 8152 9829
1137 2960 3981 5372 7259 8325 9934
1196 2976 4292 5463 7269 8386
1251 3014 4353 5656 7274 8453
1692 3122 4362 5973 7338 8463
1861 3161 4364 6126 7559 8803
2036 3164 4458 6275 7590 8850

SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:14/03/24

SWARNALAXMI SERIES Dr No:230
1st Prize Rs.50000/- 952903
2nd Prize Rs.7000/- 63896
3rd Prize Rs.3500/-
17842 28520 39238 39631 52422
63389 85171 85548 85869 96748
4th Prize Rs.200/-
1771 2320 3964 4003 4221 7641 7725
8272 8794 9803
5th Prize Rs.100/-
0399 2008 2587 3763 4407 5586 6997
8366 9000 9251
6th Prize Rs.50/-
0147 1192 2511 4377 5995 7337 8288
0162 1290 2625 4454 6019 7342 8405
0203 1293 2668 4602 6134 7404 9192
0231 1299 2918 4615 6201 7617 9425
0267 1349 3007 4764 6214 7644 9777
0354 1592 3163 4777 6367 7688 9841
0581 1953 3183 4785 6475 7713 9890
0596 2017 3400 4808 6624 7757 9926
0683 2073 3625 4980 6644 7771 9945
0806 2077 3682 5021 6703 7815 9966
0919 2130 3704 5523 6731 7963
1058 2187 3898 5541 6857 7966
1103 2267 3972 5642 7029 8130
1128 2435 4244 5841 7078 8215
1171 2479 4280 5864 7085 8264

DAY - LION SERIES Dr No:89
1st Prize Rs.50000/- 262637
2nd Prize Rs.7000/- 95134
3rd Prize Rs.3500/-
16768 27202 38805 49291 51123
62414 73258 84324 84661 95376
4th Prize Rs.200/-
0414 0475 1122 2239 3009 6792 7353
7930 8750 9765
5th Prize Rs.100/-
0216 0390 1512 1845 1899 4700 7442
8104 9713 9872
6th Prize Rs.50/-
0190 2096 3456 4482 6708 7697 9010
0222 2224 3488 4496 6833 7777 9025
0336 2405 3740 4856 6877 7804 9215
0484 2505 3900 5011 7006 7853 9384
0587 2537 3939 5173 7029 7867 9432
0621 2599 3946 5178 7245 8058 9500
0669 2700 3984 5367 7250 8072 9549
0670 2732 3993 5591 7260 8134 9576
0804 2802 4005 5722 7416 8313 9617
1056 2803 4104 5807 7483 8463 9926
1416 2990 4173 6454 7527 8535
1517 3003 4222 6484 7587 8587
1653 3093 4278 6586 7621 8608
1725 3201 4280 6647 7629 8909
1898 3337 4444 6692 7638 8984



## చిత్తూరు జిల్లా టిడిపి అధ్యక్షుడి భార్య పట్ల పోలీసుల దురుసు ప్రవర్తన

### - రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారికి అచ్చెన్నాయుడు లేఖ

**అమరావతి, మార్చి 14, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ఇటీవల చోటుచేసుకున్న వివిధ సంఘటనలకు సంబంధించి రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారికి రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు 3 వేర్వేరు లేఖలను పంపించారు. మొదటిలేఖకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి.. చిత్తూరుజిల్లా టిడిపి అధ్యక్షుడు పులివర్తి నాని సతీమణి సుధారెడ్డిపై తిరుపతి ఈస్ట్, రేణిగుంట ఎస్ఐలు దురుసుగా ప్రవర్తించారంటూ లేఖలో పేర్కొన్నారు. సుధారెడ్డికి ఉదయం 3 గంటలకు తుమ్మల గుంట గ్రామంలో పేదల ఇళ్లు కూల్చేస్తున్నారనే సమాచారం వచ్చిందని, సుధారెడ్డి, ఆమె భర్త పులివర్తి నానిలు అక్కడకు వెళ్లేందుకు బయటకు రాగా అప్పటికే పదుల సంఖ్యలో పోలీసులు ఇంటిని చుట్టుముట్టి ఉన్నారని తెలిపారు. నోటీసులు ఇవ్వకుండా హౌస్ అరెస్టులు చేస్తారా? అని పేర్కొన్నారు. ఎంతోకష్టంతో పేదలు నివాసం ఉంటున్న వారి వద్దకు వెళ్లగా అక్కడ కూల్చివేతలను పర్యవేక్షిస్తున్న తిరుపతి తూర్పు పిఎస్ ఎస్ఐ మహేశ్వరరెడ్డి, రేణిగుంట పిఎస్ ఎస్ఐ మల్లికార్జునలు దురుసుగా ప్రవర్తించారని తెలిపారు. మహిళ అని చూడకుండా సుధారెడ్డిని పోలీసు వ్యానులోకి బలవంతంగా నెట్టి ఆమె కుడికాలుకు గాయమయ్యేందుకు కారకులయ్యారని అచ్చెన్నాయుడు తన లేఖలో పేర్కొన్నారు. కనీసం నోటీసులు కూడ ఇవ్వకుండా పేదల ఇళ్లను ఎలా కూలుస్తారని ప్రశ్నించారు. మహిళపై దురుసుగా ప్రవర్తించిన ఇద్దరు పోలీసు అధికారులపై తగు చర్యలు తీసుకోవాలని అచ్చెన్నాయుడు విజ్ఞప్తి చేశారు. మరో లేఖలో ఎన్నికల అవకతవకలకు సంబంధించి 49 ఫిర్యాదులపై నేటి వరకు ఎన్నికల సంఘం ఎలాంటి చర్యలు తీసు కోలేదని, వెంటనే తగుచర్యలు తీసుకోగలరని ఆశిస్తున్నామని పేర్కొన్నారు. మూడవ లేఖకు సంబంధించి,, గ్రూప్1 నోటిఫికేషన్‌పై హైకోర్టు తీర్పు నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఆదేశాలు జారీ చేయాలంటూ రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారికి అచ్చెన్నాయుడు లేఖ రాశారు.. 2018 గ్రూప్1 నోటిఫికేషన్ ద్వారా ఇప్పటికే ఉద్యోగాల చేస్తున్న వారిని ఎన్నికల విధులనుంచి తప్పించాలని కోరారు.. 2018 గ్రూప్1 నోటిఫికేషన్‌పై హైకోర్టు ఆదేశాలను పాటించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.. నోటిఫికేషన్ ద్వారా ఉద్యోగాలు పొంది, ఇప్పటికే కొంత మంది ఆర్డీఓలుగా ఎన్నికల విధులు నిర్వర్తిస్తున్నారని, హైకోర్టు ఆదేశాల ప్రకారం వారు ఆ విధుల్లో కొనసాగించటానికి వీలులేదని తెలిపారు. వారిని ఎన్నికలేతర విధులకు బదిలీ చేయాలని కోరు తున్నామని అచ్చెన్నాయుడు తన లేఖలో పేర్కొన్నారు.

## క్షేత్ర పాలకునికి షోడశాభిషేకాలు

### సాయిబాబా ఆలయాల్లో విశేష పూజలు

**శ్రీకాళహస్తి,జనవరి 14 ప్రభాతవార్త** దివ్యక్షేత్రం శ్రీకాళహస్తిలో వెలసిన దేవుళ్ళకు భక్తులు మొక్కులు తీర్చుకుంటూ భక్తి పారవశ్యంతో పులకిస్తున్నారు.ఈ నేపధ్యంలో గురుదక్షిణా మూర్తికి షోడషాభిషేకాలు,పట్టణంలోని రెండు చోట్ల వెలసిన షిరిడి సాయి బాబా ఆలయాల్లో బాబాకు విశేష పూజలు,పారాయణం చేస్తూ భక్తి తో మొక్కుకున్నారు.ఈ నేపధ్యంలో కర్నాలవీధిలోను, మద్రాసు రోడ్డులో వెలసిన షిరిడి బాబా ఆలయాల్లో భక్తులు కిక్కిరిసి పోయారు. ఇక్కడ అనాధలకు వితరణలు చేసారు.శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన పరివారదేవతలకు ఒక్కొక్క రోజు ఒక్కొక్క దేవునికి పూజలు, విశేష అభిషేకాలు నిర్వహిస్తున్నారు. పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్న భోళాశంకరుని సన్నిధికి భక్తులు తండోపతండాలుగా కదలి వస్తున్నారు. నిత్య పూజలతో విరాజిల్లుతున్న ఆలయంలో అడుగుపెట్టి పునీతులౌతున్నారు.కాశీలో మునక శ్రీకాళహస్తిలో అడుగుపెట్టడం ముక్తికి మార్గంగా భావిస్తున్నారు.ఈ నేపధ్యంలో శ్రీకాళహస్తి ప్రధాన ఆలయం కంచుగడప వద్దకు అడుగు పెట్టగానే గురువు దర్శనభాగ్యం లభిస్తుంది.


**ఇక్కడ క్షేత్రపాలకుడు గురు దక్షిణామూర్తి:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చిన భక్తులు స్వామి అమ్మవార్ల ప్రధాన ఆలయం కంచుగడప నుంచి ప్రవేశిస్తే మొదట దర్శనమిచ్చేది గురుదక్షిణామూర్తి. ఇక్కడి క్షేత్రపాలకుడు గురుదక్షిణామూర్తియే అంటారు. ఈ నేపధ్యంలో ఇక్కడ గురు సంక్రమణ సందర్భంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించటం ఆనవాయితి. అలాగే ప్రతి గురువారం స్వామి వారికి షోడషాభిషేకాలు నిర్వహించటం నిత్య పూజలుగా ఏర్పాటు చేసారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిత్యం ధార్మిక కార్యక్రమాలతో పునీతమౌతోంది. ఏ రోజు కా రోజు నిత్యసేవలతో స్వామి అమ్మవార్లు భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నారు. ఇక్కడ నిర్వహిస్తున్న కాలసర్పదోష నివారణ పూజలకు వేలాది మంది భక్తులు తరలి వస్తుండగా పలు సేవలు భక్తులను ఆధ్యాత్మిక చింతనలో విలీనం చేస్తున్నాయి. ఇక్కడ వెలసిన దక్షిణామూర్తి క్షేత్రపాలకుడుగా విరాజిల్లు తున్నారు. ఈ ఆలయం వద్ద ప్రతి గురువారం విశేష పూజలు అభిషేకాలు నిర్వహించటం ఆనవాయితీ. ఇక్కడ గురుసంక్రమణ సందర్భంగా నిర్వహించే పూజలకు ఎంతో ఆదరణ ఉంది. తమిళనాడు నుంచి భక్తులు విశేష సంఖ్యలో వస్తారు. ఉభయదాయలుగా కూడా ఉన్నారు. ఇక్కడి ఆలయాన్ని భక్తుల భాగస్వామ్యంతో బంగారు తాపడం జరిపించారు. అంతేకాక గురువారం షోడషాభిషేకాలు నిర్వహించారు. ఉదయం నుంచి గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద భక్తులు వరుస కట్టారు.ఉదయం ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో దీక్షా గురుకుల్ నిరంజన్ గురుకుల్ గురుదక్షిణామూర్తి ఆలయం ఎదుట కలశస్థాపన గావించారు. తరువాత స్వామికి హోమాలు నిర్వహించారు.



విశేషాలంకరణలో గురుదక్షిణామూర్తి

# తిరుమల సమాచారం

## సిద్ధమవుతున్న తెప్ప - సర్వాంగసుందరంగా భగవంతుని రూపాలు, విద్యుద్దీపాల అలంకరణలు



**తిరుమల,మార్చి 14ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఉత్సవమూర్తులు శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామి వేసవి తాపం నుండి ఉపశమనం కోసం సాయంసంధ్యవేళ ఐదు రోజులు తెప్పలపై విహరించనున్నారు. ఈనెల 20వతేదీ నుండి 24వతేదీ వరకు ఐదురోజులు జరిగే తెప్పోత్సవాలకు అవసరమైన తెప్పను టిటిడి ఇంజనీరింగ్, విద్యుత్ విభాగం సిబ్బంది ముస్తాబు చేస్తున్నారు. ఇప్పటికే తెప్పను సిద్ధంచేసిన అధికారులు తెప్పపై స్వామివారిని కొలువు దీర్చకముందుగానే దేవతామూర్తుల ప్రతి రూపాలు, విద్యుద్ధీపాలంకరణ సెట్టింగ్ పనులు మొదలుపెట్టారు. గత రెండు రోజులు తెప్ప రూపుదిద్దుకుంది. మరో వారంరోజులు ఉండటంతో నాలుగురోజుల్లో పూర్తిగా తెప్పను సిద్ధంచేసి ట్రయల్‌రన్ నిర్వహిస్తారు. తెప్పోత్సవాల్లో ఐదురోజులపాటు రోజుకో ఉత్సవమూర్తి అలంకారంలో స్వామివారు తెప్పలపై ఆదిరోహించి పవిత్ర పుష్కరిణిలో విహరిస్తారు. ఈనెల జరిగే తెప్పోత్సవాలలో మొదటిరోజు 20వతేదీ బుధవారం సాయంత్రం సీతాలక్ష్మణసమేత శ్రీరామచంద్రమూర్తిగా ఆలయం నుండి వెలుపలకు వచ్చి మాఢవీధుల్లో మంగళవాయిద్యాల నడుమ ఊరేగుతూ పుష్కరిణిలోని తెప్పపై వేంచేపుచేస్తారు. ఇక్కడ ఆలయ అర్చకులు,జీయ్యంగార్లు కర్పూర హారతులిచ్చి భక్తుల గోవిందనామస్మరణల మధ్య తెప్పను ముందుకు కదిలిస్తారు. తొలిరోజు మూడుచుట్లు పుష్కరిణిలో స్వామివారు తెప్పపై "లాహిరిలాహిరిలో"అంటూ విహరించి భక్తులను కటాక్షిస్తారు. రెండవరోజు 21వతేదీ గురువారం సాయంత్రం రుక్మిణీదేవి సమేత శ్రీకృష్ణస్వామి ఉత్సవమూర్తులు తెప్పపై అధిరోహిస్తారు. రాత్రి 7గంటల నుండి 8గంటల వరకు పుష్కరిణినీటిపై మూడుప్రదక్షిణలు చేస్తారు. మూడవరోజు నుండి వరుసగా శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామి ఉత్సవమూర్తులు తెప్పపై విహరిస్తారు. మూడవరోజు నాలుగు ప్రదక్షణలు, నాల్గవరోజు ఐదు చుట్లు, చివరిరోజు 24వతేదీ ఆదివారం సాయంత్రం శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామివారు తెప్పపై వేంచేపుచేసి ఏడుచుట్లు పుష్కరిణిలో విహరిస్తూ భక్తులకు అభయమిస్తారు. ఈ సందర్భంగా తిరుమల ఆలయంలో జరిగే ఆర్జితబ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకారసేవలను టిటిడి రద్దుచేసింది.

## అనపర్తిలో మహిళలకు చీరలు, బహుమతులు పంపిణీచేసిన స్థానిక ఎమ్మెల్యే

### - ప్రచారంలో పాల్గొన్న ప్రభుత్వ ఉద్యోగులపై చర్యలు తీసుకోండి
### - రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారికి టిడిపి సీనియర్ నేత ఎంఎ షరీఫ్ లేఖ




**అమరావతి, మార్చి 14, ప్రభాతవార్త ప్రతినిధి:** అనపర్తి వెసిపి ఎమ్మెల్యే సూర్యనారాయణరెడ్డి తన నియోజకవర్గంలోని మహిళలకు లక్ష చీరలు పంచేందుకు సిద్ధమయ్యారని, లక్ష చీరల విలువ దాదాపు రూ.3 కోట్లు ఉంటుందని టిడిపి సీనియర్‌నేత ఎంఏ షరీఫ్ గురువారం రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారికి లేఖ రాశారు. చీరలు పంచే బాధ్యతను వలంటీర్లకు అప్పింగించారని, చీరలను ఇప్పటికే వలంటీర్లకు చేర్చారని ఆయన లేఖలోపేర్కొన్నారు. చీరలు సక్రమంగా పంచాలంటూ వైసిపి నాయకులు వలంటీర్లను బెదిరిస్తున్నారని తెలిపారు. దీనిపై అనపర్తి టిడిపి ఇన్ చార్జి, రామకృష్ణారెడ్డి కూడ ఫిర్యాదు చేయటం జరిగిందని తెలిపారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఓటర్లను ప్రలోభపెట్టేలా ఇలాంటి చర్యలకు పాల్పడటం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని షరీఫ్ పేర్కొన్నారు. దీనిపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులైన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.. అనపర్తిలో ఎన్నికలు ప్రశాం తంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని షరీఫ్ విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా అనపర్తి ఎమ్మెల్యే సతీమణి ఆదిలక్ష్మి, వలంటీర్లు, ప్రభుత్వ ఉద్యోగులతో కలిసి డోర్ టు డోర్ ప్రచారం నిర్వహిస్తూ ఓటర్లను ప్రలోభాలకు గురి చేస్తున్నారని లేఖలో తెలిపారు. ఈనెల 9,10 తేదీల్లో కొత్త దుస్తులు, బహుమతులు పంచారని, ఆదిలక్ష్మి ప్రచారంలో వలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు, ఆశ వర్కర్లు, యానిమేటర్లు, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారని పేర్కొన్నారు. రాజకీయ నాయకులతో కలిసి ప్రభుత్వ ఉద్యోగులు ఎన్నికల ప్రచారంలో పాల్గొనటం తీవ్ర అభ్యంతరకరమని పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రభుత్వ ఉద్యోగులపై తగు చర్యలు తీసుకోవాలని లేఖలో పేర్కొన్నారు.

## మరో పదేళ్లు హైదరాబాద్ ఉమ్మడి రాజధానిపై పిల్ కొట్టేసిన హైకోర్టు

**విజయవాడ,మార్చి14, ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాలకు హైదారాబాద్‌ను మరో పదేళ్ళు ఉమ్మడి రాజధానిగా ఉంచేందుకు చట్టం తీసుకువచ్చే విధంగా కేంద్ర హోంశాఖను ఆదేశించాలంటూ దాఖలైన పిల్‌ను ఏపీ హైకోర్టు కొట్టేసింది. ఈ వ్యవహారంపై చట్టం చేయాలని తాము పార్లమెంట్‌ను ఎలా ఆదేశించగలమని ప్రశ్నించింది, తమకు కొన్ని పరిమితులుంటాయని, ఆదేశాలివ్వడం వ్యాజ్యం వేసినంత సులువు కాదని వ్యాఖ్యానించింది. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాగూర్, జస్టిస్ ఆర్.రఘునందన రావుతో కూడిన ధర్మాసనం బుధవారం ఈ దిశలో ఉత్తర్వులు జారీ చేసింది. ఏపీ విభజన చట్టంలోని నిబంధనలను అనుసరించి రెండు రాష్ట్రాల మధ్య ఇంకా అప్పులు, ఆస్తులు. కంపెనీలు, కార్పోరేషన్లు విభజన ప్రక్రియ పూర్తి కాలేదన్నారు. ఈ నేపథ్యంలో హైదారా బాద్‌ను మరో పదేళ్ళు ఉమ్మడి రాజధానిగా ఉంచాలని కోరుతూ ఇబ్రహింపట్టణానికి చెందిన ప్రజా సంక్షేమ సేవా సంఘం కార్యదర్శి పొదిలి అనిల్‌కుమార్ హైకోర్టులో వేసిన ఫిల్ బుదవారం విచారణకు వచ్చింది. పిటిషన్ తరపున న్యాయవాది కౌశిక్ వాదనలు వినిపిస్తూ ఉమ్మడి రాజధానిగా హైదారాబాద్‌ను ప్రకటించి ఈ ఏడాది జూన్2తో పదేళ్ళు ఉమ్మడి రాజధానిగా ఉంచాల్సిన అవసరం ఉందన్నారు. ఈ వ్యవహారంపై చట్టం చేసేలా తాము పార్లమెంట్‌ను ఏ విధంగా ఆదేశించగలమని ప్రశ్నిస్తూ ధర్మాసనం వ్యాజ్యాన్ని కొట్టేసింది.

## ఎన్నికల కోడ్ వస్తే వెంకన్నదర్శన సిఫార్సులేఖలు రద్దు

**తిరుమల,మార్చి 14ప్రభాతవార్తప్రతినిధి:** సార్వత్రిక ఎన్నికలకు మరికొద్దిరోజుల్లో నోటిఫికేషన్ వెలువడనున్న నేపథ్యంలో తిరు మల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనాలకు సంబం ధించి సిఫార్సు లేఖలు స్వీకరణ అంశంపై టిటిడి పాలకమండలి నిర్ణయం తీసుకుంది. ఇప్పటి వరకు ప్రతిరోజూ ఆంధ్రప్రదేశ్‌కు చెందిన అధి కార వైసిపి మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యేలు, ఎంఎల్‌సిలు. ప్రజాప్రతినిధులు తది తరులు తమతమ కావలసిన వారికి ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనాల సిఫార్సు లేఖలు జారీచేస్తున్నారు. అంతేగాక ఇతరరాష్ట్రాల మంత్రులు, ఎంపిలు, కేంద్రమంత్రులు, ఐఏఎస్, ఐపిఎస్ అధికారుల సిఫార్సులను పరిగణలోనికి తీసుకుని అవకాశం మేరకు దర్శనాలు జారీచేసేవారు.

అయితే ఎన్నికల నోటి ఫికేషన్ వెలువడితే ఆ తరువాత దర్శనాల సిఫార్సు లేఖలు స్వీకరణ రద్దుచేస్తూ పాలక మండలి నిర్ణయం తీసుకుంది. ప్రోటోకాల్ పరిధిలోని వ్యక్తులు స్వయంగా విచ్చేస్తేనే వారికి స్వామివారి దర్శనం కల్పించాలని పాలకమండలి నిర్ణయించింది. పాలకమండలి తీసుకున్న నిర్ణయంతో ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన తక్షణం సిఫార్సు లేఖల స్వీకరణ రద్దవుతుంది. ఎన్నికల నోటిఫికేషన్ దరిమిలా తిరుమలకు వచ్చే సిఫార్సు లేఖలు, విఐపిభక్తుల సంఖ్య కూడా తగ్గుముఖం పట్టనుంది.

## శ్రీవారిని దర్శించుకున్న తెలంగాణా ప్రజాప్రతినిధులు



**తిరుమల,మార్చి 14ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంక టేశ్వర స్వామిని గురువారం ఉదయం తెలంగాణా ఎమ్మెల్సీ సత్యవతి, ఎమ్మెల్యేలు అనిరుద్‌రెడ్డి, రాజేశ్వర్ కృష్ణారెడ్డి దర్శించుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్‌లో ఆలయం వద్దకు విచ్చేసిన వీరికి టిటిడి అధికారులు స్వాగతం పలికారు. ఆలయంలోనికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. తెలుగురాష్ట్రాల్లోని ప్రజలు సంతోషంగా ఉండాలని, అందరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు

## తెలుగు రాష్ట్రాల రైల్వే వైద్యాధికారుల బదలీలు

**గుంతకల్లు రైల్వే, మార్చి 14 ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల్లోని దక్షిణ మధ్య రైల్వేలో పనిచేస్తున్న వైద్యాధికారులను బదిలీలు సంబంధిత ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుత గుంతకల్లు రైల్వే డివిజన్‌లో చీఫ్ మెడికల్ సూపరింటెండెంట్‌గా పని చేస్తున్న డాక్టర్ ఎం.ప్రభావతి గజలక్ష్మి నుంచి నైరుతి రైల్వే జోన్ పరిధిలోని హుబ్లీ డివిజన్‌కు బదిలీకాగా, ఆమె స్థానంలో నాందేడ్ డివిజనల్ రైల్వే ఆసుపత్రిలో అదనపు సిఎంఎస్‌గా పని చేస్తున్న డాక్టర్ యస్.వేణుగోపాల్‌రెడ్డిని గుంతకల్లు డివిజనల్ రైల్వే ఆసుపత్రి సిఎంఎస్‌గా నియమించారు. అలాగే రైల్వే జోనల్ కేంద్రంలో ఎసిఎండిగా పని చేస్తున్న ఎవిఎస్‌కె ప్రసాద్‌ను దక్షిణ మధ్య రైల్వే చీఫ్ హెల్త్ డైరెక్టర్‌గా సర్దుబాటు చేశారు.

## రాష్ట్రంలో యుద్ధ ప్రాతిపదికన రైలు మార్గం పనులు - పలు రైళ్ల రద్దు

**గుంతకల్లు రైల్వే, మార్చి 14 ప్రభాతవార్త** రాష్ట్రంలోని, దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజనలో గుంటూరు-గుంతకల్లు ప్రధాన రైలు మార్గంలో బుగ్గానిపల్లి సిమెంట్ నగర్-బేతంచెర్ల స్టేషన్ల మధ్య యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్న 6.61 కిలోమీటర్ల డబ్లింగ్ రైలు మార్గం పనులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టినందుకు ఈ మార్గంలో నిత్యం తిరిగే పలు రైలు సర్వీసుల నిర్వహణకు అంతరాయం ఏర్పడింది. దీంతో పలు రైలు సర్వీసులను రద్దు చేసినట్లు రైల్వే శాఖ తెలిపింది. గుంటూరు-సికింద్రాబాద్- గుంటూరుల మధ్య తిరిగే ఎక్స్‌ప్రెస్‌తోపాటు, గుంటూరు-ద్రోణాచలం- గుంటూరుల మధ్య తిరిగే ఎక్స్‌ప్రెస్ రైళ్లను, కర్నూలు సిటీ- నంద్యాల- కర్నూలు సిటీల మధ్య తిరిగే ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను 23వరకు రద్దు చేశారు.

## విజయవాడ కేంద్రంగా రాష్ట్ర పోలీసు కంప్లైంట్ అథారిటీ సేవలు ప్రారంభం

**విజయవాడ,మార్చి14,ప్రభాతవార్త:** రాష్ట్రపోలీసు కంప్లైంట్ అథారిటీ(ఎస్‌పీసీఏ) విజయవాడ కేంద్రంగా తన సేవలను ప్రారంభించింది. హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ జె.ఉమాదేవి, చైర్‌పర్సన్‌గా విశ్రాంత ఐపీఎస్ అధికారులు బత్తిని శ్రీనివాసులు, కెవీవీ గోపాలరావు, విశ్రాంత ఐఎఎస్ అధికారి బి.ఉదయలక్ష్మి సభ్యులుగా ఉన్నారు. ఈ సంస్థ విజయవాడలోని కానూరు కనకదుర్గానగర్ 3వ లైన్‌లో కార్తికేయ రెసిడెన్సీలో సంస్థ కార్యాలయం ఏర్పాటు చేసారు ఈ సంస్థ సేవలను అందుబాటులోకి తీసుకుని వచ్చినట్లు ఎస్‌పీసీఏ చైర్మన్ జస్టిస్ జె.ఉమాదేశి తెలిపారు. రాష్ట్రస్థాయిలో ఎస్‌పీసీఏ సేవలను అందిస్తుంది. రీజీయన్లువారీగా జిల్లా పోలీసు అథార్టీలు(డీపీసీఏ) రీజియన్లు వారిగా ఇప్పటికే అందుబాటులోకి వచ్చినట్లు తెలిపారు. విశాఖపట్టణం రీజియన్ పరిధిలో ఆ జిల్లా కలెక్టర్ కాంప్లెక్స్‌లో డీపీసీఏ చైర్మన్ ఏవీవీ వరప్రసాద్‌కు 9959077664కు ఫిర్యాదు చేయవచ్చు. రాజమహేంద్రవరం రీజియన్ పరిధిలో జిల్లా యూత్ ట్రైనింగ్ సెంటర్లో డీపీసీఏ చైర్మన్ ఆర్‌జే విశ్వనాథంకు 9441270309 ఫోన్‌నెంబరుకు ఫిర్యాదు చేయవచ్చు. గుంటూరు రీజియన్ పరిధిలో కర్నూలు జిల్లా కలెక్టరేట్‌లో డీపీసీఏ చైర్మన్ కెవీ రమణారెడ్డికి ఫిర్యాదు 9490668758కి చేయవచ్చు. డీఎస్పీ స్థాయి అధికారుల వరకు జిల్లా పోలీసు ఫిర్యాదుల అథారిటీ(ఏపీసీఏ). ఆపై స్థాయి అధికారులపై వచ్చే ఫిర్యాదులను రాష్ట్ర పోలీసు కంప్లైంట్ అథారిటీ విచారిస్తుంది.

## గ్రామ రెవెన్యూ అధికారుల సమస్యలకు పరిష్కారం

### సిఎంకు కృతజ్ఞతలు తెలిపిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అప్పలనాయుడు

**విజయవాడ, మార్చి 14, ప్రభాత'వార్త' :** ఆంధ్రప్రదేశ్ గ్రామ రెవెన్యూ అధికారుల, గ్రేడ్ 2 విఆర్‌ఓల ప్రొబిషన్‌కి సంబంధించి సర్వే ఎగ్జామ్స్, సిపిటి పాస్ కాని వారికి సర్వే ఎగ్జామ్, సిపిటి పాస్ కావడానికి ఒక సంవత్సర సమయమిస్తూ రాష్ట్ర రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు ఉత్తర్వులు విడుదలవనున్నాయి. తమ సమస్యల పరిష్కారానికి కృషి చేసినందుకు 800 మంది గ్రేడ్ 2 విఆర్‌ఓల ప్రొబిషన్ డిక్లేర్ విషయంలో సానుకూల నిర్ణయం తీసుకున్న సిఎం జగన్‌మోహన్‌రెడ్డి, మంత్రి ధర్మాన ప్రసాదరావుకు ఏపి రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు భూపతి రాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం అప్పల నాయుడులు కృతజ్ఞతలు తెలిపారు.

## బంగారుదేవుడి చెంత బంగారు భక్తుడు

**తిరుమల,మార్చి 14ప్రభాతవార్తప్రతినిధి:** బంగారుదేవుడు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనార్థం వచ్చిన ఓ భక్తుడు ఒంటినిండా బంగారు ఆభరణాలు ధరించి రావడం విశేషం. హైదరాబాద్‌కు చెందిన కొండ విజయకుమార్ వ్యాపారవేత్త, తన ఒంటినిండా బంగారుతో తయారుచేసిన ఆభరణాలు ధరించి గరువారం సాక్షాత్తు బంగారుదేవుని దర్శనానికి రావడంతో తోటి భక్తులను సంభ్రమాశ్చర్యాలతో ముంచెత్తాడు. బంగారు ఆభరణలు దరించి స్వామివారిని దర్శనం చేసుకున్నాడు.




## కొండపై ఆక్టోపస్ బలగాల మాక్‌డ్రిల్



**తిరుమల,మార్చి 14ప్రభాతవార్త ప్రతినిధి:** ఏడుకొండల్లో భద్రతపై మరోసారి ఆక్టోపస్ బలగాలు గురువారం సాయంత్రం మాక్‌డ్రిల్ నిర్వ హించాయి. ప్రపంచ ప్రఖ్యాతి చెందిన కలియుగ వైకుంఠం తిరుమల ఆలయ భద్రతతో బాటు భక్తుల రక్షణకు తిరుమలలో మూడంచెల నిఘా వ్యవస్థ పహరా ఉంది. ఇటీవల తిరుమ లకు భారీగా నిషేధిత పదార్థాలు తీసుకువచ్చేయడంతో బాటు తిరుమల భద్రతపై మరోసారి ఆక్టోపస్, విజిలెన్స్ విభాగం అప్రమత్తంగా ముందస్తుగా మాక్‌డ్రిల్ నిర్వహించింది. విఎస్‌ఓ నందకిశోర్ పర్యవేక్షణలో ఆక్టోపస్ దళాలు వరాహస్వామి విశ్రాంతి గృహాలు, సేవాసదన్ ప్రాంతాల్లో ఈ డ్రిల్ నిర్వహించి భక్తుల రక్షణ తీరును వివరించారు.

## 176 కిలోల గంజాయి పట్టివేత - ఒకరు అరెస్టు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ప్రత్తిపాడు, మార్చి 14, ప్రభాత వార్త :** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు ఎస్ఈబీ స్టేషన్ పరిధిలో గంజాయి అక్రమ రవాణాపై ఎస్ఈబీ అధికారులు దాడులు నిర్వహించి 176 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్ రవికుమార్ తెలిపారు.







## తిరుపతిలో పొలిటికల్ రగడ!

### చిత్తూరు ఆరణి శ్రీనివాసులు గోబ్యాక్ అంటూ వెలిసిన హోర్డింగ్స్




**తిరుపతి,మార్చి 14ప్రభాతవార్తప్రతినిధి:** రాజకీయంగా ప్రాధాన్యత కలిగిన తిరుపతి నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థి ఎంపిక విషయంలో అటు టిడిపి, ఇటు జనసేన పార్టీల మధ్య కుదిరిన పొత్తుతో రాజకీయ రగడ మొదలైంది. తిరుపతి టిడిపికి టిక్కెట్ వస్తుందని భావించిన ఆ పార్టీ శ్రేణులు చివరకు వర్గపోరుతో అధిష్టానం జనసేన పార్టీకి కేటాయించింది. అయితే ఇక్కడ ఆ పార్టీకి సరైన అభ్యర్థి లేకపోయారు. ఈ నేపథ్యంలో మారిన సమీకరణలతో బలిజ సామాజిక వర్గానికి చెందిన చిత్తూరు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు జనసేన తరుపన తిరుపతి టిక్కెట్ ఆశించి పవన్ సమక్షంలో కండువా కప్పుకున్నారు. అయితే తొలినుండి తిరుపతిలో టిడిపి శ్రేణులు బలంగా పనిచేస్తూ ఎన్నికల్లో పోటీకి సిద్ధమైనా, ఆధిపత్యపోరుతో ఇక్కడ బలమైన బలిజ సామాజిక వర్గం అభ్యర్థినే నిలపాలని భావించారు. ఈదశలో తిరుపతిలో జనసేన పార్టీకి అభ్యర్థి లేకపోయారు. చిత్తూరు నుండి శ్రీనివాసులు తీసుకువచ్చి ఇక్కడ పోటీచేయించాలనేది ఆ పార్టీ నిర్ణయం. గురువారం రెండో విడత టిడిపి అభ్యర్థుల ప్రకటనలో కూడా తిరుపతి టిక్కెట్ ప్రకటించలేదు. ఈ దశలో స్థానికేతరుడైన శ్రీనివాసులును తిరుపతిలో పోటీచేయించడం మంచిది కాదని, ఆయనను అసలు ఇక్కడ రాకుండా తిరుపతిలో అనేక కూడళ్ళలో బలిజ వర్గానికి చెందిన టిడిపి, జనసేన నేతలు గోబ్యాక్ అంటూ హోర్డింగ్‌లు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. ఇప్పుడు తిరుపతి టిక్కెట్ స్థానికులకు ఎవరికి దక్కుతుందనేది మళ్ళీ మొదటికొచ్చింది. కాగా 1983 వ సంవత్సరం నుండి ఏకంగా టిడిపి, కాంగ్రెస్‌పార్టీల అభ్యర్థులే పోటీచేస్తూ వచ్చారు. 2012లో ఉప ఎన్నికల్లో వైసిపి తరపున ప్రస్తుత సిట్టింగ్ ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి పోటీచేసి గెలుపొందారు. ఇప్పటికే అధికార పార్టీనుండి పోటీలో సిట్టింగ్ ఎమ్మెల్యే భూమన కుమారుడు నగరపాలక ఉపమేయర్ భూమన అభినయ్‌రెడ్డి పోటీ ఖరారైంది. ఈ నేపథ్యంలో తిరుపతిలో స్థానిక(లోకల్)స్థానికేతరులు(నాన్‌లోకల్)అనే విబేధాలు మొదలయ్యాయి. టిడిపి, జనసేన పార్టీల అధినేతలు తిరుపతి వాసుల ఆవేదన అర్థం చేసుకుని మనసు మార్చుకుంటారో లేక వ్యతిరేకవర్గంతో ముందుకు నడుస్తారనేది రెండు రోజుల్లో తేలిపోనుంది. గోబ్యాక్ హోర్డింగ్‌లు ఇరు పార్టీల్లో చిచ్చుపెట్టేస్థాయికి చేరాయి.

## నేడు కడపలో వైఎస్ వివేకా కుమార్తె సునీత ఆత్మీయ సమావేశం

### భవిష్యత్తు కార్యాచరణపై నిర్ణయం ప్రకటించే అవకాశం

**కడప ప్రభాతవార్త బ్యూరో:** దివంగత నేత మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి కుమార్తె నర్రెడ్డి సునీత నేడు కడపలోని జయరాజ్ గార్డెన్‌లో ఆత్మీయ సమావేశం నిర్వహించనున్నారు. తన తండ్రి మరణించి నేటితో 5సంవత్సరాలు పూర్తైన సందర్భాన్ని పురస్కరించుకుని ఈసమావేశం నిర్వహిస్తుండటంతో ఈసమావేశానికి ఓ ప్రత్యేకత సంతరించుకుంది. ఈసమావేశంలో ఆమె తల్లి వైఎస్ సౌభాగ్యమ్మ, భర్త నర్రెడ్డి రాజశేఖర్‌రెడ్డి, మేనమామ నర్రెడ్డి శివప్రకాష్‌రెడ్డి తదితర కుటుంబ సభ్యులు హాజరు కాకున్నారు. అంతేకాకుండా కడప జిల్లాతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వైఎస్ వివేకా అభిమానులు మరియు అనుచరులు అందరికి ఆహ్వానాలు పంపిన నేపత్యంలో ఈసమావేశానికి ఒక ప్రత్యేకత వచ్చినట్లు అయ్యింది. వివేకా మరణించి 5సంవత్సరాలు తరువాత ప్రత్యేక సమావేశం నిర్వహిస్తుండటంరాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. తన సోదరుడు సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి వచ్చే ఎన్నికల్లో ఓటు వేయవద్దు అంటూ ఇటీవలె ఢిల్లీలో జరిగిన మీడియా సమావేశంలో సునీత కోరిన విషయం అందరికి తెలిసిందే,. ఈనేపథ్యంలో నేడు జరిగే సమావేశానికి ప్రత్యేకత లేకపోలేదు. అంతేకాక ఈసమావేశంలోనే రాజకీయ రంగప్రవేశం చేస్తారని చేస్తే ఏపార్టీలోకి వెళ్తారో అని ఎన్నికల్లో పోటీ చేస్తారా లేదా అన్న దానిపై చర్చకు తెరలేవనుంది. వైఎస్ షర్మిలతో కలిసి మెలసి ఉండటంతో కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లవచ్చనే చర్చ కూడా నడుస్తోంది. ఒకవేళ తెదేపాలోకి వెళ్లి పోటీ చేస్తారా లేకపోతే స్వతంత్ర అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలుస్తారా అన్న సందేహం కూడా వీడనుంది. ఇప్పటికే అధికార పార్టీ తో తప్ప మిగిలిన పార్టీల పెద్దలతో సంప్రదింపులు జరిపినట్లు విశ్వసనీయ సమాచారం,. కడప ఎంపీకి పోటీచేస్తారా లేక పులివెందుల అసెంబ్లీ స్థానానికి పోటీ చేస్తారా అన్నదానిపై ఎటువంటి స్పష్టత లేదు. ముఖ్యంగా వైకాపా నేతల్లో సునీత పోటీచేసే అంశంపై టెన్షన్ నెలకొని ఉంది. అయితే సునీత పోటీచేయడానికి అవకాశం లేదన్న విషయం కూడా వినిపిస్తోంది. అందుకు కారణం ఆమెకు అమెరికా పౌరసత్వం కలిగి ఉండటమే, ఇప్పటికే పౌరసత్వం రద్దుకోసం అమెరికాలో దరఖాస్తు చేసుకున్నట్లు మనరాష్ట్రంలో ఎన్నికల నోటిపికేషన్ సమయానికి పౌరసత్వం రద్దు అయితే ఆమె స్వయంగా బరిలోకి దిగనుంది.

ఒకవేళ రద్దు కాకపోతే ఆమె తల్లి సౌభాగ్యమ్మను పోటీలోకి నిలిపే అవకాశాలు ఉన్నాయి. ఇవన్నీ అంశాలకు నేడు జరిగేసమావేశం ఒక సమాధానం ఇవ్వనుంది. ఇన్ని సందేహాలలో ఈప్రత్యేక సమావేశంలో సునీత తన అనుచరులతో కలిసి తీసుకునే నిర్ణయంపై సర్వత్రా ఉత్కంఠ నెలకొని ఉంది.

వార్త


విజయమే అంతిమ లక్ష్యమూ కాదు, అపజయం మరణమూ కాదు. రెండింటి కంటే ముఖ్యమైంది ధైర్యం.

-డబ్ల్యు.ఎమర్సన్

# బెడిసికొడుతున్న దౌత్యబంధం!

ఏ దేశంతో అయినా ఉన్న దౌత్యబంధం తెగిపోయేందుకు చిన్నపాటి సమస్య పెనుముప్పుగా మారుతోంది. నిన్నమొన్నటివరకూ మిత్రులుగా ఉన్నదేశాలు నేడు బద్ధశత్రువులుగా మారిపోతున్నాయి. పొరుగుననే ఉన్న పాకిస్థాన్ ఎప్పటికీ కూడామనకు శత్రువుగానే కొనసాగుతోంది. ఇక దౌత్య, వాణిజ్యరంగాల పరంగా మిత్రులుగా ఉన్నదేశాలు సైతం ఇటీవలికాలంలో దౌత్యబంధానికి విడాకులిచ్చేస్తున్నాయి. ప్రస్తుతం ఉత్తర అమెరికా దేశం కెనడాపరంగా చూస్తే ఇదేకొనసాగుతోంది. ఆ దేశంలో భారత్ నిషేధించిన ఉగ్రవాద నాయకుడు హర్‌దీప్‌సింగ్ నిజ్జర్‌స్థావరంగా పనిచేయడం ఎంతో కాలంగా అతడిని రప్పించేందుకు భారత్ కృషిచేస్తున్న సంగతి తెలిసిందే. అయితే ఏడాది క్రితమే గుర్తుతెలీని వ్యక్తులు అతడిని అతిసమీపం నుంచే కాల్చిచంపారు. ఈ సంఘట అటుంచితే ఇప్పుడు నిజ్జర్ హత్య భారత్ కెనడా దేశాల బంధాన్ని దెబ్బతీస్తుందనే చెప్పాలి. ఖలిస్తానీ నేతహత్యలో భారత దర్యాప్తుసంస్థలు ఆదేశ భాషలో చెప్పాలంటేభారత ఏజెన్సీల హస్తంఉందని ఆదేశ పార్లమెంటు సాక్షిగాకెనడా ప్రధాని జస్టిన్‌ట్రూడో ప్రకటించేసారు. ఎలాంటి ఆధారాలున్నాయో చూపించాలని కొన్ని మిత్రదేశాలు కోరుతున్నా కెనడాకు మాత్రం అవేమీపట్టలేదు. ఇప్పటికీ అదేవైఖరితో కొనసాగుతోంది. అంతేకాకుండా ఆ దేశంలో రెచ్చిపోతున్న భారత్ నిషేధిత ఖలిస్తానీ వాదులను అరికట్టడంలోకూడా విఫలమవుతోంది. ఒకదశలో ఈ వాదాన్ని ఆదేశపాలకులే పెంచిపోషిస్తున్నారా అనేస్థాయిలో అక్కడ వీరిచేష్టలు కనిపిస్తున్నాయి. నిజ్జర్ హత్యపై కెనడా ప్రధాని చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండించిన భారత్ ఆధారాలు చూపించాలని, మరొక దేశ సార్వభౌమత్వాన్ని కించపరిచే హక్కు ఇతర దేశాలకులేదని వాదించింది. అయినా కూడా నిజ్జర్ హత్యలో భారత్‌ఏజెన్సీల పాత్రఉందంటూ కెనడా ప్రధాని అదేపనిగా పేర్కొంటుండటం చూస్తుంటే కావాలనే భారత్ పై బురదచల్లుతున్నట్లుగా ఉంది. కెనడాకు అత్యంత మిత్ర దేశంగా ఉన్న న్యూజిలాండ్ నిలదీసింది. భారత్‌పై చేసిన ఆరోపణలకు మీవద్ద ఆధారాలున్నాయా? అని ప్రశ్నించినా అందుకు బదులు చెప్పని కెనడా పాలకులు ఖలిస్తానీ వాదులను మాత్రం పరోక్షంగా ప్రోత్సహిస్తున్నట్లుగానే కనిపిస్తోంది. రెండురోజుల క్రితమే భారత దౌత్య కార్యాలయం ఎదుట నిషేధిత ఖలిస్తానీవాదులు చేసిన నిరసన ప్రదర్శన ఇందుకు సాక్ష్యంగామారింది. బ్రిటిష్ కొలంబియాలోని ఒక గురుద్వారా వద్ద నిషేధిత ఖలిస్తానీ టైగర్ ఫోర్స్ చీఫ్, మోస్ట్‌వాంటెడ్ ఉగ్రవాదనేతగా ఉన్న నిజ్జర్‌ను గుర్తుతెలీని దుండగులు హత్యచేసారు. దీనిపై కెనడా ప్రధాని చేసిన వ్యాఖ్యలు కలకలం రేపాయికూడా. అంతేకాకుండా భారత దౌత్యవేత్తను కెనడా బహిష్కరించింది. అందుకుప్రతిగా భారత్‌సైతం మనదేశంలోని కెనడా దౌత్యవేత్తలందరినీ రెండురోజుల్లో విడిచివెళ్లిపోవాలని, దౌత్య సిబ్బందితోసహా అందరూ దేశం వీడివెళ్లిపోవాలని ఆదేశించింది. పరిమితికి మించిన సిబ్బంది ఉండటంతోపాటు వారంతా భారత అంతర్గత వ్యవహారాల్లో మితిమీరిన జోక్యంచేసుకుంటున్నారని భారత విదేశాంగశాఖ చురకలు వేసింది. అందుకే బహిష్కరణ వేటు వేయకతప్పలేదని అంతర్జాతీయ సమాజానికి వివరణ కూడా ఇచ్చుకుంది. అంతేకాకుండా ఫైవ్ ఐస్‌పేరిట ఉన్నఅమెరికా, బ్రిటన్, యూకే, కెనడా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ దేశాల సమిష్టి నిఘావ్యవస్థలో ఒకదేశం నిజ్జర్ హత్యపై భారత ఏజెంట్ల పాత్ర గురించి కెనడాకు సమాచారం ఇచ్చిందన్న తాజా వార్తలు రెండుదేశాలమధ్య దౌత్యబంధాన్ని మరింత దెబ్బతీసిందనే చెప్పాలి. అందువల్లనే ఇప్పుడు రెండు దేశాలకు మిత్రదేశంగా ఉన్న న్యూజిలాండ్ జోక్యంచేసుకుంది. ఆధారాలు చూపించాలన్న ప్రశ్నలకు ఎలాంటి జవాబులులేవు. కేవలం గుడ్డకాల్చి నెత్తినవేసిన చందంగా కెనడా వైఖరి కొనసాగుతున్నది. అంతేకాకుండా భారత్‌కు వ్యతిరేకంగా కెనడా గడ్డపై జరుగుతున్న నిరసన ఆందోళనలను కట్టడి చేయలేని స్థితిలోఉంది. ఇందుకు ప్రభుత్వంపై ఖలిస్తానీల పెత్తనం పెరిగిందా అన్నప్రశ్నలు తెరపైకి వస్తున్నాయి. సాక్షాత్తూ భారత రాయబార కార్యాలయం ఎదుటచేస్తున్న నిరసన ప్రదర్శనలనుసైతం నిలువరించలేని స్థితిలోకెనడా ప్రభుత్వం ఉందంటే భారత్‌పై విషం చిమ్ముతుందా అన్న అనుమానాలు కలుగుతున్నాయి. సహజంగానే కెనడాలో ఖలిస్తానీ వాదులు ఎక్కువ మంది ఉన్నట్లు భారత్ నిఘావేగులు ఎప్పటి నుంచో దృష్టిసారించారు. ప్రభుత్వానికి సమగ్ర నివేదికలు కూడాఇచ్చారు. అందుకు తగినట్లే నిజ్జర్ గతంలో చేసిన హెచ్చరికలు కూడా ఉన్నాయి. భారత్‌కు వ్యతిరేక శక్తులతో చేతులు కలుపుతున్నట్లు భారతవేగులు సమాచారం సేకరించారు. వీటన్నింటినీ కలగలిపిభారత్‌కు అప్పగించాలన్న విజ్ఞప్తినికూడా కెనడా పెడచెవినపెట్టింది. అంతేకాకుండా నేరుగా నిజ్జర్ హత్య భారత దర్యాప్తు సంస్థలపనే అంటూ అక్కసువెళ్లగక్కింది. ఇదేమీసాదాసీదా వ్యక్తులు చేసిన ఆరోపణకాదు. సాక్షాత్తూ ఒకదేశ ప్రధాని చేసిన వ్యాఖ్యలు. కాబట్టే ప్రపంచదేశాలు ఇప్పుడు కెనడా ప్రధాని వ్యాఖ్యలను పరిగణనలోనికి తీసుకుని ఆధారాలు కోరుతున్నాయి. ఏదిఎలా ఉన్నా రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక బంధం మరింతగా మెరుగుపడాలంటే సునిశిత సమస్యలపై సంయమనంతో వ్యవహరించాల్సి నఅవసరం ఎంతైనా ఉంది. అలా కాకుండా బయటి నిఘాశక్తులు సమాచారం ఇచ్చాయని పేర్కొంటూ ఒకదేశంపై ముందూ వెనుకా చూడకుండా బురదచల్లే వ్యాఖ్యలు చేయడంఅనేది ఆదేశ తొందరపాటు చర్యలు గానే భావించాల్సి ఉంటుందనడంలో ఎలాంటి సందేహంలేదు. దెబ్బతింటున్నదౌత్య బంధాన్ని చక్కదిద్దుకోకపోతే ఏదేశ ప్రతిష్టఅయినా అంతర్జాతీయ వేదికపై మసకబారుతుందని నిస్సందేహంగా అంగీకరించాల్సిన విషయం.

ఇతరులలో మంచిని చూడలేకపోవడం మనలో మంచితనం లేకపోవడాన్నే సూచిస్తుంది.



సోక్రటీస్

ఆత్మవిశ్వాసంతో కృషి చేసే మనిషి అందుకోలేని శిఖరాలు ఉండవు.



ఆస్కార్ వైల్డ్

# పెరుగుతున్న నిరుద్యోగాన్ని నియంత్రించడమెలా?

*స్వతంత్ర భారతం అనేక రంగాలలో గణనీయమైన అభివృద్ధి సాధించినా భారత్‌లో తయారీ వంటి ఆకర్షణీయ నినాదాలిస్తున్నా తదనుగుణంగా ఆర్థిక వ్యవస్థలోని వివిధ రంగాలలో ముఖ్యంగా తయారీ రంగంలో మేటిగా నిలవలేక ఇంకా అనేక వస్తువులను చైనా తదితర దేశాల నుండి దిగుమతి చేసుకోవాల్సి వస్తోంది. ఫలితంగా కోట్లాది మందికి ఉద్యోగ, ఉపాధి కల్పనలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమవుతున్నాయి. ప్రస్తుతం 5వస్థానంలో ఉన్న ఆర్థిక వ్యవస్థను వచ్చే24ఏళ్లలో అభివృద్ధి చెందిన ఆర్థికవ్యవస్థగా ప్రపం చంలో 3వ స్థానానికి చేర్చడమే లక్ష్యంగా సంకల్పం చెప్పు కొని ఆ దిశగా కొన్ని చర్యలు చేపట్టారు. అయితే ఇవి లక్ష్య సాధనకు ఏమేరకు ఉపకరిస్తాయనేదే ప్రశ్న.*



ఎన్.సీతారామయ్య

ప్రపంచంలో భారత్ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతున్నా ఉరుముతున్న నిరుద్యోగ సమస్యను పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సఫలం కాలేకపోతున్నాయి. 2047 నాటికి దేశానికి స్వాతంత్ర్యం సాధించి వందేళ్లు పూర్తవుతుంది. స్వతంత్ర భారతం అనేక రంగాలలో గణనీయమైన అభివృద్ధి సాధించినా భారత్‌లో తయారీ వంటి ఆకర్షణీయ నినాదాలిస్తున్నా తదనుగుణంగా ఆర్థిక వ్యవస్థలోని వివిధ రంగాలలో ముఖ్యంగా తయారీ రంగంలో మేటిగా నిలవలేక ఇంకా అనేక వస్తువులను చైనా తదితర దేశాల నుండి దిగుమతి చేసుకోవాల్సి వస్తోంది. ఫలితంగా కోట్లాది మందికి ఉద్యోగ, ఉపాధి కల్పనలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమవుతున్నాయి. ప్రస్తుతం 5వస్థానంలో ఉన్న ఆర్థిక వ్యవస్థను వచ్చే24ఏళ్లలో అభివృద్ధి చెందిన ఆర్థికవ్యవస్థగా ప్రపంచంలో 3వ స్థానానికి చేర్చడమే లక్ష్యంగా సంకల్పం చెప్పుకొని ఆ దిశగా కొన్ని చర్యలు చేపట్టారు. అయితే ఇవి లక్ష్య సాధనకు ఏమేరకు ఉపకరిస్తాయనేదే ప్రశ్న. నిరుద్యోగసమస్య తీవ్ర దృష్ట్యాపాలస్తీనా వివాదంలో ఇస్లామిక్ దేశాలతో పోరాడుతున్న ఇజ్రాయెల్ దేశంలో వివిధ రంగాలలో ముఖ్యంగా నిర్మాణ రంగంలోకి పని చేయడానికి భారత యువత ఎగబడటం చూస్తే నిరుద్యోగ పరిస్థితి తీవ్రత అర్థమవుతుంది. ఇజ్రాయెల్ నిర్మాణ రంగంలో పని చేయడానికి 10వేల మందికిపైగా ప్లంబర్లు, ఎలక్ట్రిషియన్లు, కార్పెంటర్లు, పెయింటర్ల వంటి వివిధ వృత్తులవారు అవసరం కాగా, ఆ పనుల్లో చేరడానికి తొలుత 25 కోట్ల జనాభా గల అతిపెద్ద రాష్ట్రం యుపి, హర్యానా యువకులు ఎగబడ్డారు. కాగా ఇజ్రాయెల్‌తో స్నేహ సుహృద్భావ సంబంధాలు నెరపుతున్న ప్రధాని నరేంద్రమోడీ ప్రభుత్వం చొరవ తీసుకుని బిజెపి ఏలుబడిలోని యుపి, హర్యానాలో కార్మికుల రిక్రూట్‌మెంట్‌లో ఇజ్రాయెల్‌కు తమ సహకారాన్ని అందించింది. పాలస్తీనా సంఘర్షణలో ఇస్లామిక్ దేశాలు, ఇజ్రాయెల్ పరస్పరం బాంబు క్షిపణి దాడులకు దిగడంతో అక్కడ బీతావాహ పరిస్థితులు నెలకొన్నా అక్కడ పనిచేయడానికి మన నిరుద్యోగ యువత పోటీపడుతున్నది. ఒక్కో ఉద్యోగికి నెలకు రూ.1.40 లక్షల జీతం, రూ. 4వేల వరకు బోనస్ ఇస్తామని ప్రకటించడంతో ఎంపిక జరుగుతున్న చోట్ల తొక్కిసలాట జరుగుతున్నది. ఆకలితో మరణించడం కంటే పనిచేస్తూ ప్రాణాలు పోగొట్టుకోవడానికి యువత సిద్ధపడటం నిరుద్యోగ తీవ్రతకు నిదర్శనం. వివిధ దేశాలలో నైపుణ్యం, పాక్షిక నైపుణ్యం గల కార్మికులకు మెరుగైన ఉపాధి అవకాశాలు అందుబాటులో ఉండటంతో బతుకు కోసం ఆ దేశాలకు తరలి వెళ్లడానికి యువత పోటీపడుతున్నారు. ఇప్పటికీ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కేరళ తదితర రాష్ట్రాలకు చెందిన వేలాది మంది కార్మికులు గల్ఫ్, తదితర దేశాలలో పనిచేస్తూ తమ కుటుంబాలకు వేలకోట్ల రూపాయలు పంపుతున్నారు. దేశంలో తగిన ఉద్యోగ, ఉపాధి అవకాశాలులేకే యువత విదేశాల బాటపడుతున్నారు. దేశంలో తగిన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక కన్సల్టెన్సీలకు వేలకొద్దీ డబ్బు చెల్లించి మన యువత విదేశాలకు తరలి వెళుతున్నారు. ధనదాహంతో కొన్ని కన్సల్టెన్సీలు అవకాశాలులేని దేశాలకు కూడా యువతను పంపడం, అక్కడికి చేరాక వారు అష్టకష్టాలు పడటం తెలిసిందే. కెనడా, అమెరికా వంటి దేశాలకు వెళ్లిన





వారికి సైతం తగిన ఉద్యోగాలు లభించక అర్థాకలితో అలమటిస్తూ అప్పుల పాలై మళ్లీ స్వస్థలాలకు తిరిగి వస్తున్న వారు గణనీయంగా ఉన్నారు. 2022 అక్టోబరు 2023 సెప్టెంబర్ మధ్య అమెరికాలో అక్రమంగా ప్రవేశించిన 96,917మందిని గుర్తించి పట్టుకున్నట్లు అమెరికన్ కస్టమ్స్, సరిహద్దు భద్రతాదళం గణాంకాలు ఘోషిస్తున్నాయి. దేశ ఆర్థిక వ్యవస్థ వేగంగా అభివృద్ధి చెందుతున్నట్లు ప్రభుత్వాలు చెబుతున్నా ఇది ఉద్యోగ, ఉపాధి కల్పించలేని అభివృద్ధిగా మిగిలిపోతున్నది. 2024-25లో మనదేశం 7.3 శాతం అభివృద్ధి సాధించగలదని ఇటీవల తాత్కాలిక బడ్జెట్ సందర్భంగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించారు. కోట్లాది యువతకు, శ్రామికులకు ఉద్యోగ, జీవనోపాధి అవకాశాలు కల్పించలేనిదిగా నిలవనుంది. నిరుపేదలు ఏ పని దొరికితే, ఆ పనికి వెళుతూ జీవితాలు వెళ్లదీస్తున్నారు. చదువుకున్న నిరుద్యోగ యువత మాత్రం తమ అర్హతలకు అనుగుణమైన ఉద్యోగాలకే ప్రాధాన్యత ఇస్తున్నారు. పనిచేసే వయసుగల యువతకు తగిన ఉపాధి అవకాశాలు లభించకపోతే అదివారిలో నైరాశ్యానికి, అశాంతికి దారితీసే ప్రమాదముంది. భారత ప్రభుత్వం రెండేళ్ల క్రితం సైన్యంలో చేరదలచిన యువతకు అగ్నిపథ్‌పథకాన్ని ప్రకటించగావేలాది మంది యువత ముందుకొచ్చారు. మామూలు సైన్యంలో ఇచ్చే జీతభత్యాలు, పింఛను వీరికిరావు. అగ్నిపథ్‌లో శిక్షణ పొందినవారు ఐదేళ్ల తర్వాత పరిశ్రమల వారికి రక్షకులుగా పనిచేయాల్సి ఉంటుంది. రైల్వే ఉద్యోగాల కోసం యువత ఎగబడడంతో అది హింసాకాండకు దారితీసింది. ఆరేళ్ల క్రితం 35వేల ఉద్యోగాలకోసం ప్రకటన రాగా కోటి మంది దరఖాస్తు చేశారు. నియామకాల్లో అవినీతి జరిగి ఆందోళనలకు దారితీసింది. ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం 368 బంట్రోతు ఉద్యోగాలకు ప్రకటన చేయగా పిహెచ్‌డిలు, పోస్టు గ్రాడ్యుయేట్లుసహా 23లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. ఇతర రాష్ట్రాల్లో కూడా ఇదే పరిస్థితి. దేశంలో మొత్తం నిరుద్యోగిత రేటు 6.6 శాతం. నగరాలు, పట్టణాలలో 15-19 ఏళ్ల ఉద్యోగార్థుల రేటు అంతకు మూడు రెట్లు ఎక్కువగా ఉన్నట్లు 2023 జులై సెప్టెంబర్ గణాంకాలు ఘోషిస్తున్నాయి. నిరుద్యోగ సైన్యం నానాటికీ పెరిగిపోతుండడం అనేకసమస్యలకు దారితీస్తున్నది. ప్రభుత్వాలు ఉద్యోగాలు కల్పించినా కొన్ని అసంఘటిత రంగంలో పట్టణాలు, నగరాల్లో అసంఘటిత రంగంలో రోజువారీ కూలీ పనులే ఎక్కువ, మహిళలు అధికం. 2019-20లో 22 శాతంగా ఉన్న ఈ పనులు 2022-23లో 24 శాతానికి పెరిగినట్లు పరిశీలనలో తేలింది. భారత ప్రభుత్వంలో మంజూరైన పోస్టులు 40లక్షలు కాగా, ప్రస్తుతం 30 లక్షల ఉద్యోగులే పనిచేస్తున్నారు. సివిల్ సర్వీసులలో 1,365 ఐఎఎస్, 703 ఐపిఎస్, 1042 ఇండియన్ ఫారెస్ట్ పోస్టులు, ఐఆర్‌ఎస్ పోస్టులు 301 ఖాళీగా ఉన్నాయి. హోంశాఖలో 1,14,245, సిఆర్‌పిఎఫ్, బిఎస్‌ఎఫ్, ఢిల్లీ పోలీసు శాఖలలో గ్రూప్ ఎ పోస్టులు 3,075, గ్రూప్ బి పోస్టులు 15,861 పోస్టులు, గ్రూప్ సిలో 95,309 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. రైల్వేలో 2.63 లక్షల పోస్టులు ఖాళీగా ఉండగా, ఇటీవల పలు దఫాలుగా 1.39 లక్షల పోస్టులు భర్తీ చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం 8 లక్షల ఉద్యోగులు ఉన్నారు. వారిలో 5.6 లక్షల రెగ్యులర్, 1.3 లక్షల మంది గ్రామ, వార్డు సచివాలయాలలో పనిచేస్తున్నారు. రెండు లక్షల మంది కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు, వివిధ ప్రభుత్వ కార్పొరేషన్లు, ప్రభుత్వరంగ సంస్థల్లో పనిచేస్తున్నారు. బీహార్, రాజస్థాన్, జార్ఖండ్, ఢిల్లీ రాష్ట్రాలలో నిరుద్యోగులు అధికం. కేంద్ర ప్రభుత్వం, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ తదితర రాష్ట్రాలు ఖాళీలు భర్తీ చేస్తే నిరుద్యోగులకు కొంతైనా ఊరట కలుగుతుంది. నైపుణ్యశిక్షణ ఇచ్చి ప్రైవేట్ రంగంలో ఉద్యోగ కల్పనను ప్రోత్సహిస్తే మరికొన్ని వేల మందికి ఉపాధి లభిస్తుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ దిశగా సత్వర చర్యలు చేపట్టాలి. ●

# మూడు పార్టీల పొత్తుతో చరిత్ర పునరావృతం!

తిప్పినేని రామదాసప్ప నాయుడు

ఆంధ్రప్రదేశ్ 2014 చరిత్ర పునరావృతమవుతున్నది. ఆ ఎన్నికలలో బిజెపి, జనసేన, టిడిపి, కలిసి ఒక కూటమిగా ఏర్పడి పోటీ చేశాయి. ఆ కూటమి వై.యస్.ఆర్.సి.పిని ఓడించి అప్పుడు అధికారంలోకి వచ్చింది. ఆ ఎన్నికలలో జనసేన పార్టీ తరపున ఎవరినీ పోటీకి దింపలేదు. ఆపార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ టిడిపి, బిజెపి అభ్యర్థులు గెలవడానికి పూర్తిగా మద్దతు ఇచ్చి మనస్ఫూర్తిగా ప్రచారం చేశారు. కాలక్రమేణా కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇవ్వకపోవడమేగాక విడిపోయిన రాష్ట్రానికి అభివృద్ధి కోసం నిధులు ఇవ్వడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని టిడిపి, యన్.డి.ఏ కూటమి నుంచి వైదొలగింది. అదే సమయంలో రాజధాని భూముల విషయంలో ఇతరాత్ర కొన్ని అంశాలలో టిడిపికి, జనసేనకు అభిప్రాయ బేధాలు వచ్చాయి. నాలుగుసంవత్సరాలు కలిసి పనిచేసిన మూడుపార్టీలు 2018లో విడిపోయాయి. ప్రత్యేకహోదా విషయంలో కేంద్రం మొండిచెయ్యి చూపినందుకు అటు బిజెపి మీద, రాష్ట్రంలో తెలుగు తమ్ముళ్లు అనుసరిస్తున్న అవినీతి కార్యక్రమాలకు విసుగు చెందిన పవన్‌కళ్యాణ్ రెండు పార్టీలను ఉతికేశాడు. సిపిఐ, సిపిఐ(యం) పార్టీలను ఇతర కొన్ని సంస్థలను కూడకట్టుకొని జనసేన పార్టీ 2019 ఎన్నికలలో పోటీ చేసింది. ఓట్లను చీల్చింది, సీట్లను రాబట్టుకోలేకపోయింది. ఒక ఎమ్మెల్యే సీటును మాత్రమే దక్కించుకోగలిగింది. అనేక అంశాలు కలిసి రావడం



తో 2019 ఎన్నికలలో వై.యస్.ఆర్.సి.పి ఘనవిజయం సాధించింది. అయితే రాష్ట్రప్రజల పరిస్థితి పెనం మీద నుంచి పొయ్యిలో పడినట్లుగా తయారైంది. వైయస్‌ఆర్‌సిపి పాలకులు ఆర్థికంగా పాతుకుపోవడంతో ప్రభుత్వ వ్యతిరేకఓట్లు చీలిపోకూడదు అని మొదట పవన్‌కళ్యాణ్ భావించారు. విజ్ఞతతో వ్యవహరించి సాధ్యాసాధ్యాలను గుర్తించి బలమైన క్యాడర్ పార్టీ అయిన టిడిపితో పొత్తు కోసం ముందుకు వచ్చారు. వైయస్‌ఆర్‌సిపి ప్రభుత్వం వచ్చిన యేడాది కాలానికే జనసేన బిజెపితోపొత్తు పెట్టుకొని ముందుకుసాగింది. బలవంతుడైనటువంటి వై.యస్. జగన్మోహన్ రెడ్డిని దించడానికి టిడిపి జనసేన, బిజెపిలు పొత్తు పెట్టుకోవాలంటూ అనేకసార్లు పవన్ కళ్యాణ్ జాతీయస్థాయి బిజెపి పెద్దలకు చెబుతూ వచ్చా రు. కేంద్రప్రభుత్వ పెద్దలు కూడా తమ సెంట్రల్ ఇంటెలిజెన్స్ ద్వారా నివేదికలు తెప్పించుకొని జగన్‌కు పడిపోయిన గ్రాఫ్‌ను గుర్తించారు. మళ్లీ కేంద్రంలో నరేంద్రమోడీ ప్రధాని అయ్యే సూచనలు కన్పిస్తుండడంతో టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు కూడా దూరదృష్టితో భవిష్యత్ అవసరాల కోసం బిజెపితో పొత్తుకు సైఅన్నారు. మొత్తంమీద ఈ మూడు పార్టీల కలయిక ద్వారా మళ్లీ ఈ 2024లో నాటి2014 చరిత్ర పునరావృతం కాబోతున్న మాటవాస్తవం. ఎపి ప్రజలచూపు మార్పువైపు అనేవిధంగా పరిస్థితులు మారినందున నేటి అరాచక పాలన, అవినీతి పాలన, విధ్వంసాల పాలనకు ప్రజలు స్వస్తి చెబుతూ ప్రజాపాలన కోసం 'సిద్ధం' అయ్యారు. ●

# ప్రజావాక్కు



### పెరుగుతున్న ఉష్ణోగ్రతలు

**వేసవిలో** ఉష్ణోగ్రతలు అత్యంత తీవ్రంగా ఉండే అవకాశం ఉందంటూ వస్తున్న హెచ్చరికలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఎల్-నినో కారణంగా ఆర్థిక ఉష్ణోగ్రతలు నమోదు కావడంతోపాటు, వడగాల్పుల ఉధృతి నెలల తరబడి కొనసాగేఅవకాశం ఉందన్నసదరు హెచ్చరికల పట్ల ప్రభుత్వాలు అప్రమత్తంగా ఉండాలి. ఇప్పటికే తెలుగు రాష్ట్రాలతో పాటు, దక్షిణ భారతదేశంలోని అనేకరాష్ట్రాల ఉష్ణోగ్రతల్లో గణనీయమైన పెరుగుదల కనబడుతూ కొన్ని ప్రాంతాలలో గరిష్ట 40 సెల్సియస్ డిగ్రీలకు చేరుకున్నట్లు, వడగాల్పులు కూడా వీస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. అన్ని రంగాల్లోనూ అవసరమైన ముందస్తు ప్రణాళికలు ప్రభుత్వాలు ముందస్తుగా సిద్ధంచేసుకోవాలి. తాగునీటి నుండి పశుగ్రాసం సరఫరావరకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలి. ఉపాధి హామీపథకంలో భాగంగా పనిచేసే కూలీలపై ప్రత్యేక దృష్టిసారించాలి. రోడ్డు పక్కన బతుకులీడ్చే వారిని ఆదుకోవడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలి.

-సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

### ముప్పును అరికట్టండి

**గ్రామాలు,** పట్టణాలు, నగరాలు ఎక్కడ చూసినా రోడ్లకు ఇరవైపులా ప్లాస్టిక్‌వ్యర్థాలు పెద్దఎత్తున దర్శనమిస్తున్నాయి. పర్యావరణానికి ఇవి చేస్తున్న హాని అంతా ఇంతా కాదు. రోజురోజుకు వాతావరణంలో ఉష్ణోగ్రతలు అధికంగా ఉండటానికిఎక్కడికక్కడ పెచ్చరిల్లుతున్న ప్లాస్టిక్‌వ్యర్థాలే కారణం. ప్లాస్టిక్ వ్యర్థాల మీద ప్రభుత్వంతోపాటు స్వచ్ఛంద సంస్థలు సమరాన్ని ప్రకటించాలి. ప్లాస్టిక్ కవర్లు, పెట్టెలు, ప్యాకింగ్ వంటి వాటిని నియంత్రించడానికి గట్టి చర్యలు చేపట్టాలి. పనికిరాని ప్లాస్టిక్ వస్తువుల పునర్వినియోగంపైప్రజల్లో అవగాహనపెంచడానికి అవగాహనకార్యక్రమాలు నిర్వహించాలి.

-తూలుగు రమణారావు, అక్కరాపల్లి

### బిటి రోడ్లు వేయాలి

**జోగుళాంబ** గద్వాల జిల్లా విఠలపురం నుంచి సాతర్ల దాకా ఉన్న నాలుగు కిలోమీటర్ల రోడ్డును బిటి రోడ్డుగా మార్చాలి. ఈ మార్గం గుండా చాలా మంది రాకపోకలు కొనసాగిస్తుంటారు. ఇది మట్టి రోడ్డు కావడంతో ప్రజలు ఇబ్బందికి గురవుతున్నారు. అలాగే ప్రజలు ఇబ్బందులు పడకుండా గ్రామీణ రోడ్లను బిటి రోడ్డులుగా మార్చాలి.

-అరుణ్, జోగుళాంబ, గద్వాల జిల్లా

### ఎగుమతులు పెంచాలి

**భారత** దేశపు విదేశాంగవిధానంలో మరో కులికితురాయ్ చేరింది. ఎకనామిక్ ఫ్రీ ట్రేడ్ అసోసియేషన్‌తో ట్రేడ్ అండ్ పార్టనర్ షిప్‌అగ్రిమెంట్ కుదరడంద్వారా అసోసియేషన్‌లోని స్విట్జర్లాండ్, ఐస్‌ల్యాండ్, నార్వే లిచిన్ స్టిన్ లాంటి దేశాల మధ్య స్వేచ్ఛాయుత వాణిజ్యం కుదరడం మన దేశపు ఎగుమతులు పెంచుకునే వెసులుబాటు ఉంటుంది అంతమాత్రమే కాదు భారత దేశం ముఖ్యంగా వ్యవసాయ ఉత్పత్తులు, చేనేత పరిశ్రమ ఎగుమతులు చేసేలా ప్రోత్సహించాలి. అంత మాత్రమే కాదు ఎట్టి పరిస్థితిలోను పంటల ఎగుమతులపై నిర్బంధం విధించరాదు. దేశంలో అతిపెద్ద రెండవ పరిశ్రమ అయిన చేనేత పరిశ్రమ మళ్లీ గాడిలో పడుతుంది. మహారాష్ట్ర, తెలంగాణ వంటి రాష్ట్రాలు కాటన్‌హబ్‌లుగా మారే అవకాశం ఉంది.

-భారత అవినాష్, జనగామ

### పౌరసత్వ సవరణ చట్టం

**భారత** విభజన మతపరంగానే ముస్లిమ్ కారణంగా అమానవీయంగా అశాస్త్రీయంగా జరిగింది. పాకిస్థాన్, బంగ్లాదేశ్, అఫ్ఘానిస్థాన్‌లు ఉండిపోయాయి. ముస్లిం మేధావులు నివారించినా విభజనజరిగిపోయింది. నాటి నుండిపై మూడు దేశాలు ముస్లిం పాలకులు ఆ దేశాలలో నివసించే హిందువులను మానవత్వంలో ఆదరించకపోవడంతో శరణార్థులుగా భారత్ చేరుకున్న వారికి పౌరసత్వం ఇవ్వడం తప్పవుతుందా. ఇకనైనా అందరూ మానవత్వం, వివేకం ప్రదర్శించి ప్రవర్తించాలి. వారు మారకపోతే భారత్ లౌకికరాజ్యం అనే బ్రాండ్‌ను వదలాల్సి వస్తుంది.

-డా॥ రావెళ్ల వెంకటరామారావు, ఖమ్మం

### పెరుగుతున్న అవినీతి

**తెలంగాణలో** నేటి ప్రభుత్వం ఏర్పడిన తదుపరి ఆకర్షించిన వార్తలలో హెచ్‌యండిఏ అధికారి ఇంట వేల కోట్ల ఆస్తులు, ఓ అధికారిణి ఇంటబంగారు దుకాణం అన్నవి ప్రధానమైనవి. అంతలేసి ఆస్తులు జమఅవుతున్నవేళ ప్రజలకు న్యాయం చేయడానికి ఏర్పడిన ప్రజాప్రభుత్వాల పాత్ర గురించిన ఆలోచన సహజంగానే వస్తుంది. నాలుగు ట్రంకు పెట్టెలు తీసుకువచ్చి తమిళనాడు దివంగత నేత్రి నగలు పట్టుకెళ్లమని కోర్టు ఆదేశించిన వార్త కూడా పత్రికల్లో చూశాం. తెలంగాణలో కబ్జా చేసిన భూములలో భవనాలు కూల్చివేత దశకు వచ్చిన వేళ, తమను గెలిపించిన జనంతో ప్రమేయం లేకుండా ప్రభుత్వ పక్షానికి జై కొట్టగలనేతలతో ఎంతవరకో అంత వరకే ఉండాలి.

-వి.ఆర్.ఆర్.రాజు, హైదరాబాద్


ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# వినియోగదారుల హక్కుల సాధనలో ఆధునిక పరిజ్ఞానం

మోటె చిరంజీవి

మనం కొనే చాలా వస్తువులకు రసీదులు ఉండవు. ఒకవేళ ఉన్నా మనం వాటిని అలా చూసి ఇలా పడేస్తాం. అయితే ఈ చిన్న కాగితం ముక్క చాలా పవర్‌ఫుల్ అన్న విషయం చాలా మందికి తెలియదు. ఓ వినియోగదారులుగా మీ హక్కులను రక్షించే శక్తి ఈ రసీదులకు ఉంటుంది. వస్తువులను కొని ఇంటికెళ్లి చూసుకునే సరికి అది నకిలీది అని తేలినా ఏమీచేయలేని పరిస్థితి. మనలో చాలా మంది సాధారణంగా డబ్బు ఇచ్చిపొందే సేవ లేదా వస్తువులో ఎలాంటి లోపంలేకుండా పొందే హక్కు వినియోగదారులకు ఉంటుంది. ఈ మధ్య ఆన్లైన్‌లో షాపింగ్ ఎక్కువైపోయింది. బుక్ చేసినటువంటి ఆర్డర్ ఇంటికి వచ్చినప్పుడు మనం అందుబాటులో ఉండొచ్చు. ఉండకపోవచ్చు. దాన్ని మన పక్కింటి వారికి ఇవ్వమని చెప్తాము. అలా కూడా కొంత ఇబ్బంది జరుగుతుంది. వినియోగదారులకు వారికి ఉన్న హక్కులపై అవగాహన చాలా తక్కువ. మార్కెట్ విస్తరణ పెరిగింది. దాదాపు అన్ని నిత్యావసర వస్తువులను, సేవను కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలో మోసాలు జరిగిన సందర్భాల్లో వినియోగదారులు న్యాయపోరాటం చేసి తమ హక్కులను కాపాడుకోవాలి. ఇది జరగాలంటే అసలు వాళ్ల హక్కులపై అవగాహన కలిగి ఉండాలి. అమ్మకందారుల నుంచి ఏదైనా వస్తువు కొన్నప్పుడు అది నాసిరకం అని తేలితే వారిపై న్యాయపోరాటం చేయడమే వినియోగదారులకు ఉన్నహక్కు. ఈ పోరాటంలోఅమ్మకందారుడు లేదా ఉత్పత్తిదారుడి నుంచి నష్ట పరిహారం పొందే హక్కు ఉంటుంది. దాని కంటే ముందు కొనే వస్తువుల్లో లేదా సేవల్లో నాణ్యత, స్వచ్ఛత, ధర వంటివి ఎలా ఉండాలనే సమాచారాన్ని వినియోగదారులు ముందుగా తెలుసుకోవాలి. ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం ప్రతి సంవత్సరం మార్చి 15న నిర్వహించబడుతుంది. వినియోగదారులకు వస్తువుల నాణ్యత, సామర్థ్యం, స్వచ్ఛత, ధర, ప్రమాణాలకు సంబంధించిన సమాచారాన్ని అందించడం కోసం ఈ దినోత్సవం జరపబడుతుంది. 1962మార్చి 15 అమెరికా దిగువ సభలో వినియోగదారు హక్కుల బిల్లును ప్రతిపాదించగా అమెరికా మాజీ అధ్యక్షుడు జాన్‌ఎఫ్ కెనడి అమెరికా ప్రజలకు మొదటిసారిగా నాలుగు వినియోగదారుల హక్కులు ప్రకటించారు. 1982లో అంతర్జాతీయ వినియోగదారుల సంఘం ప్రాంతీయ సంచాలకుడైన అన్వర్ ఫజల్ మార్చి 15తేదీని ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవంగా జరుపుకోవాలని తీర్మానించగా, ప్రపంచవ్యాప్తంగా 1983 మార్చి 15నుండి ఈ దినోత్సవం నిర్వహించబడుతుంది. 1989 మార్చి 15న భారత ప్రభుత్వం వినియోగదారుల దినోత్సవాన్ని ప్రకటించింది. వినియోగదారులు వారి అవసరాలకోసం బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ వారి మేధస్సు అనేది ప్రతి సంవత్సరం మార్చి 15న జరుపుకునే ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవంలో వ్యక్తపరుస్తారు. 2024 థీమ్ కృత్రిమ మేధస్సు ఎక్కువగా ఉత్పత్తులు, సేవలను రూపొందిస్తున్నందున, వినియోగదారు హక్కులను గౌరవించే నైతికత కోసం ఈ థీమ్‌ను ఉపయోగిస్తారు. వినియోగదారుల రక్షణ కోసం కృత్రిమ మేధస్సును ఏ విధంగా ఉపయోగించాలి అనే అంశాన్ని ఈ సంవత్సరంలో తీసు



కొని, వినియోగదారుల కోసం న్యాయమైన, బాధ్యతాయుతమైన మేధస్సుతో పనిచేయాలనే థీమ్‌ను 2024 వినియోగదారుల దినోత్సవం సందర్భంగా తీసుకోవడం జరిగింది. వినియోగదారుల హక్కులు, వినియోగదారుల రక్షణ, సాధికారతపై ప్రపంచ అవగాహన పెంచుతుంది. 100కి పైగా దేశాలలో 200 మంది వినియోగదారులు న్యాయవాద సభ్యులతో, ఈ ప్రపంచ సహకార దినోత్సవాన్ని సమన్వయం చేసుకోవడంలో కన్స్యూమర్స్ ఇంటర్నేషనల్ పని చేస్తుంది. గత సంవత్సరం, క్లీన్ ఎనర్జీకి పరివర్తనలో వినియోగదారులను రక్షించడానికి, ఎనర్జీలీడర్‌లను ఒకచోట చేర్చారు. 2022లో, ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల మంది వినియోగదారులకు సరసమైన డిజిటల్ ఫైనాన్స్ కోసం పిలుపు నిచ్చింది. ఈ సంవత్సరం, కన్స్యూమర్స్ ఇంటర్నేషనల్ ప్రపంచ వినియోగదారుల హక్కులదినోత్సవం 2024కి థీమ్‌గా'వినియోగదారుల కోసం సరసమైన, బాధ్యతాయుతమైన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ని ఎంపిక చేసింది. ఉత్పాదక ఏఐలో పురోగతి డిజిటల్ ప్రపంచాన్ని తుఫానుగా తీసుకుంది. పని చేసే విధానం, కమ్యూనికేట్ చేయడం, సమాచారాన్ని సేకరించడం, మరెన్నో విషయాలలో ప్రజల జీవితాలపై అపారమైన ప్రభావం చూపేలా సాంకేతికత సెట్ చేయబడింది. ఇది వినియోగదారుల భద్రత, డిజిటల్ ఫెయిర్‌నెస్‌పై కూడా తీవ్రమైన ప్రభావాలను కలిగి ఉంటుంది. తప్పుడు సమాచారం, గోప్యతా ఉల్లంఘనలు, వివక్షతతో కూడిన పద్ధతులు ఆందోళనలు, అలాగే ఏఐ ఆధారిత ఫ్లాట్‌ఫారమ్‌లు తప్పుడు సమాచారాన్ని ఎలా వ్యాప్తిచేయగలవు, వాటిని నివారించడానికి ఏం చేయాలి అనే విషయాన్ని తెలుసుకోవచ్చు. న్యాయమైన, బాధ్యతాయుతమైన కృత్రిమ మేధస్సు కోసం, ఇతర సమస్యలను పరిష్కరించడానికి ఇది ఎంతగానో తోడ్పడుతుంది. ప్రతి సంవత్సరం మార్చి 15న జరుపుకునే ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవంఅంతిమ లక్ష్యం వినియోగదారులకు సమాచారంతో కూడిన నిర్ణయం తీసుకోవడానికి, అవసరమైన మొత్తం సమాచారాన్ని కలిగి ఉండేలా చూడడం. ఈ రోజు చరిత్ర ఆసక్తికరమైనది. కన్స్యూమర్స్ ఇంటర్నేషనల్ ఏటా ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవాన్ని ఏర్పాటు చేసి నిర్వహిస్తుంది. కన్స్యూమర్స్ ఇంటర్నేషనల్ అనేది 1960లో స్థాపించబడిన వినియోగదారుల సంస్థల ప్రపంచ సమాఖ్య, ఈ సంస్థ వినియోగదారుల కోసం స్వతంత్ర, ప్రభావవంతమైన వాయిస్‌గా స్థాపించబడింది. వినియోగదారుల అనుభవాలను అర్థం చేసుకోవడానికి సోషల్ మీడియా ప్రచారం ద్వారా జనరేటివ్ ఏఐ చాట్‌బాట్‌లపై ప్రజలకు అవగాహన కల్పించాలి. వినియోగదారుల విశ్వాసానికి పునాదిని నిర్మించాలి. హానికరమైన పద్ధతులను తగ్గించడానికి, విధానపరమైన నిర్ణయాలు ఎక్కడ అవసరమో గుర్తించి వాటిని వెంటనే పరిష్కరించాలి. వస్తువు ఉపయోగించడానికి తగ్గట్టుగా లేకపోయినా, ఆస్తి, ప్రాణనష్టం కలిగించే విధంగా ఉన్నా ఆ వస్తువు అమ్మినవారిపై ఫిర్యాదు చేసి తమహక్కు కాపాడుకోవడమే వినియోగదారుల హక్కుల్లో ఉండే మొదటి అంశం. వినియోగదారుల హక్కుల రక్షణ చట్టాన్ని 1986లో భారత పార్లమెంట్‌లో ప్రవేశపెట్టగా అది 1987డిసెంబర్‌లో దేశవ్యాప్తంగా అమల్లోకి వచ్చింది. వినియోగదారులు ఆన్‌లైన్‌లోనూ ఫిర్యాదుచేసే అవకాశాన్ని కల్పించారు. ఫిర్యాదును 48గంటల్లో స్వీకరించి వాటిని నెలరోజుల్లో పరిష్కరించే విధంగా సూచనలు చేశారు. వీలైతే ఫాస్ట్‌ట్రాక్ ప్రాతిపదికన ఫిర్యాదులనుపరిష్కరించే కీలకసంస్కరణలు సూచించారు. వస్తువు ఉత్పత్తి చేసే కంపెనీలు, వాటిపై జవాబుదారీతనం ఉండే విధంగా చట్టంలో అనేకఅంశాలనుజోడించారు. వినియోగదారులకు ఉండే హక్కులు, వాటిని పరిష్కరించుకునే మార్గాలను స్పష్టంగా పేర్కొన్నారు. వస్తువు కొన్నచోటే కేసు వేయాల్సిన అవసరం లేకుండా ఎక్కడైనా వేసే అవకాశం కల్పించారు. ఇలా అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి వినియోగదారుల హక్కులను సాధించే దిశగా డిజిటల్ వ్యవస్థ, సోషల్ మీడియా, కొత్త కొత్త సాఫ్ట్‌వేర్ ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. వీటి ద్వారానే వినియోగదారుల కేసులను త్వరగాపరిష్కరించడం జరుగుతుంది. ●

## పార్లమెంటులో రైతుల వాణిగా

# ఇండియా కూటమి సర్కార్!



**నాసిక్, మార్చి 14:** ఇండియా కూటమి అధికారంలోకి వస్తే రైతువాణిగా నిలుస్తుందని రైతాంగపరిరక్షణకు విధివిధానాలను రూపొంది స్తుందని ఎఐసిసి మాజీ అధ్యక్షుడు వాయనాడు ఎంపి రాహుల్‌గాంధీ పేర్కొన్నారు. నాసిక్‌లోని

### నాసిక్‌లో రైతులతో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ

చంద్‌వాడ్‌లో రైతుర్యాలీలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఎన్సీపీ శరద్‌పవార్; అధినేత శరద్‌ఫవార్; శివసేన యుబిటి ఎంపి సంజయ్ రౌత్‌లతో కలిసి భారత్ జోడోన్యాయ్‌యాత్రలో భాగంగా ఆయన ర్యాలీలో మాట్లాడారు. ఇండియా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే రైతుల వాణిగానే నిలుస్తుందని, వారి ఆకాంక్షల సాధనకు కృషిచేస్తుందని, రైతులకు రుణమాఫీ అమలుచేస్తామని, పంటలబీమా పథకం పునర్వ్యవస్థీకరిస్తామని రైతులకు గిట్టుబాటుధరలు అందించేందుకుగాను ఎగుమతి దిగుమతి విధానాలను కూడా రూపకల్పనచేస్తామ న్నారు. జిఎస్టీనుంచి వ్యవసాయాన్ని మినహా యిస్తామని, ఒకే పన్ను వ్యవస్థపై పనిచేస్తామని అన్నారు. వాయనాడు ఎంపి కూడా అయిన రాహుల్ మాట్లాడుతూ కనీసమద్ధతు ధరలకు చట్టబద్ధత కల్పిస్తామని, స్వామినాధన్ కమిటీ నివేదికలు అమలుచేస్తామన్నారు. దేశంలోని 70శాతం జనాభాకు ఉన్న సంపదతో సరిసమా నంగా కేవలం 20నుంచి 25 మంది సంపన్నుల మధ్యనే ఉన్నదన్నారు. పారిశ్రామికవేత్తలకు నరేంద్రమోడీ ప్రభుత్వం 16 లక్షలకోట్లు రుణాలను రద్దుచేసిందన్నారు. ఈ రద్దుచేసిన రుణాలమొత్తం మహాత్మగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకానికి 24 ఏళ్లపాటు ఖర్చుచేయ వచ్చని, 35 వేల కోట్లు ఇందుకు సంబంధించి ప్రతి ఏటా ఖర్చుచేస్తున్నామని అంతకంటే ఎక్కువ మొత్తాన్ని పారిశ్రామికవేత్తలకు రదు చేసిందంటే ఎంఎన్‌రేగాకు ఈమొత్తం 24 ఏళ్ల పాటు వెచ్చించవచ్చని అన్నారు. గత యుపిఎ ప్రభుత్వం 70వేల కోట్ల రైతు రుణాలను రద్దుచేసిందని గుర్తుచేసారు. సంపన్నుల రుణాలను రద్దుచేస్తుంటే రైతుల రుణాలు కూడా రద్దుచేసి లబ్ధిచేకూర్చాలని కోరారు. అగ్నివీర్‌ల నియామకం లోపభూయిష్టంగా ఉందని, పింఛన్, మార్టిర్‌డమ్ హోదా అంటే అమర వీరుల హోదాను తొలగించడం అన్యాయమని, కేవలం ఆరునెలలపాటే వారికి శిక్షణ ఇవ్వడం లోపభూయిష్టంగా ఉందన్నారు. జవాన్‌లను కిసాన్‌లను పరిరక్షించకపోతే ఏదేశం అయినా ప్రగతిసాధించలేదని అందుకే జైజవాన్; జైకిసాన్ నినాదంతో ముందుకువెళ్లాలని అన్నారు.



### బీహార్‌లో బిజెపి ఆధిక్యత

#### అత్యధికంగా 17 ఎంపి స్థానాల్లో పోటీ

**పాట్నా, మార్చి 14:** బీహార్‌లో బిజెపి డామినేషన్ కనిపిస్తున్నది. మొత్తం 40 ఎంపి స్థానాలకుగాను అత్యధికంగా 17 ఎంపి స్థానాల్లో బిజెపి పోటీ చేయనున్నది. తిరిగి ఎన్డీయే కూటమిలో చేరిన సిఎం నితీష్ కుమార్‌కు చెందిన జెడి గతంలో 17 స్థానాల్లో పోటీ చేయగా ఈసారి 16 స్థానాల్లో పోటీకి పరిమితమైంది. లోక్‌జనశక్తి పార్టీకి చెందిన చిరాగ్ పాశ్వాన్‌కు అయిదు సీట్లు, ఉపేంద్ర కుష్వాహా, జితన్‌రామ్ మాంఝీకి చెందిన పార్టీ లకు ఒక్కో సీటు కేటాయించారు. కాగా ఎల్జేపి నేత చిరాగ్ పాశ్వాన్, బిజెపి మధ్య సుదీర్ఘ ప్రతిష్టం భనకు దారితీసింది. బిజెపి తొలుత ఎల్జేపికి ఆరు సీట్లు కేటాయిస్తామని చెప్పింది. అయితే ప్రతిపక్ష కూటమి ఇండియా ఎల్జేపికి ఎనిమిది సీట్లు ఆఫర్ చేసింది. 2019లో బీహార్‌లో ఆపార్టీ గెలిచిన ఆరు స్థానాలతో పాటు పొరుగున ఉన్న ఉత్తరప్రదేశ్ మరో రెండు స్థానాలు కేటాయిస్తామని హామీ ఇచ్చింది. మరోవైపు బిజెపికి బద్ధుడైన చిరాగ్ పాశ్వాన్ చివరకు అయిదు స్థానాలతో సరిపెట్టుకు న్నాడు. బాబాయ్ పశుపతి పరాస్‌కు తన కోటా నుంచి సీటు ఇవ్వబోనని ఆయనతో సమావేశం తర్వాత వెల్లడించారు.

### బీహార్‌లో 11 లోక్‌సభ స్థానాలకు మజ్లిస్ పోటీ!

#### పార్టీ రాష్ట్ర చీఫ్ అఖ్తరుల్ ఇమాన్



**కిషన్‌గంజ్(బీహార్), మార్చి 14:** లోక్‌సభ ఎన్నికల్లో మజ్లిస్‌పార్టీ బీహార్‌లోని 11 లోక్‌సభ స్థానాల్లో పోటీచేస్తుందని ఆపార్టీ అధ్యక్షుడు అసదుద్దీన్ ఒవైసీ ప్రకటించారు. దర్భంగా, భాగల్పూర్, కారా కత్, బుక్సర్; గయ, ముజఫరాపూర్, ఉజియార్ పూర్‌లతోపాటు సీమాంచల్‌లోని నాలుగుస్థానాలు పూర్ణియా, కటిహార్, అరారియా, కిషన్‌గంజ్ స్థానాల్లో పోటీచేస్తామని వెల్లడించారు. బీహార్‌లోని మొత్తం 40 స్థానాల్లో తమ పార్టీ 11 లోక్‌సభ స్థానాల్లో పోటీచేస్తుందని ఆపార్టీ రాష్ట్రచీఫ్ అక్తరుల్ ఇమాన్ చెప్పారు. తమపార్టీ పోటీచేసేస్థానాల్లో ముస్లిం ఓటుబ్యాంకు పుష్కలంగా ఉందన్నారు. మీడియాతో మాట్లాడుతూ మొత్తం 11 స్థానాలకు తమ అభ్యర్థులను పోటీకి దించుతున్నట్లు ఇమాన్ చెప్పారు. కిషన్‌గంజ్‌నుంచి పార్టీ తన అభ్యర్థి త్వాన్ని ఖరారుచేసిందని, ఇతర స్థానాల అభ్యర్థు లను కూడా సత్వరమే ప్రకటిస్తామని చెప్పారు. తమ పార్టీ కేవలం ముస్లింలకు మాత్రమే ప్రాతి నిధ్యం వహిస్తుందన్న వాదనను ఆయన కొట్టివే సారు. మా ఎన్నికల రాజకీయాలు కేవలం ముస్లిం లకే పరిమితం కాలేదని, ముస్లిం ఓటుబ్యాంకు ఉన్న బీహార్ ప్రాంతంపైనే కాదని అన్నారు. వెనుకబాటుతనం, పేదరికం, నిరక్షరాస్యత వంటి వాటిపై తమ పార్టీ పోరాడుతోందని ఇవి ఎక్కడ ఉన్నా తమ పార్టీ వారి శ్రేయస్సుకు కృషిచేస్తుం దన్నారు. 2020 అసెంబ్లీఎన్నికల్లో మజ్లిస్ పార్టీ ఐదు అసెంబ్లీ స్థానాలు గెలిచింది. ఆ తర్వాత నలు గురు ఎమ్మెల్యేలు ఆర్జేడీతో కలిసి వెళ్లిపోయారు. పార్టీకి సీమాంచల్‌లో మంచి పట్టు ఉందని మొత్తం 24 అసెంబ్లీ, నాలుగు పార్లమెంటరీ స్థానాలు న్నాయని ఇమాన్ గుర్తుచేసారు. పూర్ణియా, కిషన్ గంజ్, అరారియా స్థానాలు గెలిచింది. అరారియా జిల్లాలో జోకిహట్‌స్థానం గెలిచింది. ఇటీవలే పార్టీ జాతీయ అధ్యక్షుడు ఎంపి అసదుద్దీన్ ఒవైసీ సీమాంచల్ పర్యటనలో కొన్ని ర్యాలీల్లో ప్రసంగిం చారని, అప్పుడే కిషన్‌గంజ్‌కు తన అభ్యర్థిత్వం ప్రకటించారని ఇమాన్ తెలిపారు.

### 18 ఒటిటిలపై కేంద్రం నిషేధం




**న్యూఢిల్లీ, మార్చి 14:** అశ్లీల కంటెంట్‌ను ప్రసారం చేస్తున్న ఆన్‌లైన్ వేదికలపై కేంద్రం కొరడా ఝుళిపించింది. పలుమార్లు హెచ్చరికలు జారీ చేసినప్పటికీ వాటి ప్రసారాల్లో మార్పు రాకపోవడంతో 18 ఒటిటి ప్లాట్‌ఫామ్‌లు, 19 వెబ్‌సైట్‌లు, 10 యాప్‌లు, 57 సోషల్ మీడియా ఖాతాలను తొలగించినట్లు తెలిపింది. ఈ మేరకు కేంద్ర సమాచార, ప్రసార శాఖ గురువారం ఒకప్రకటన విడుదల చేసింది. తొలగించిన యాప్‌లలో ఏడు గూగుల్ ప్లేస్టోర్‌లోవి కాగా, మూడు ఆపిల్ యాప్‌స్టోర్‌లోనివిగా గుర్తించారు. సోషల్ మీడియా ఖాతాల్లో ఫేస్‌బుక్‌లో 12, ఇన్‌స్టాగ్రామ్‌లో 17, ఎక్స్‌లో 16, యూట్యూబ్‌లో 12 ఉన్నట్లు తెలిపింది.

రెండు రోజుల క్రితం కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ దేశీయంగా ఉన్న 18 ఒటిటి వేదికలు అసభ్యకర కంటెంట్‌ను ప్రసారం చేస్తున్నాయని, వాటిపై చర్యలు ఉంటాయని ప్రకటించారు. తొలగించిన ఒటిటిలకు కోటికిపైగా డౌన్‌లోడ్స్ ఉన్నట్లు తెలిపారు. ఇవి సోషల్ మీడియా ద్వారా అశ్లీల కంటెంట్‌కు సంబంధించిన ట్రైలర్, దృశ్యాలు, వెబ్‌లింక్‌లను ప్రచారం చేస్తున్నాయని వెల్లడించారు. ప్రతి ఒటిటి ప్లాట్‌ఫామ్‌కు 32 లక్షల వీక్షణలు ఉన్నట్లు తెలిపారు. భారత్‌లో ఒటిటి పరిశ్రమ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని వెల్లడించారు. ఇందులో భాగంగా వెబ్‌సిరీస్‌లకు ఒటిటి అవార్డులను ప్రవేశ పెట్టామన్నారు. అయితే నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే వాటిపై తప్పక చర్యలుంటాయని ప్రకటనలో పేర్కొన్నారు.



### స్వయంగా యుద్ధ ట్యాంకు నడిపిన కిమ్

**సియోల్, మార్చి 14:** ఉత్తరకొరియా ఈ మధ్య కాలంలో నిరంతర యుద్ధ సన్నద్ధత, ఆయుధాల ప్రయోగ పరీక్షలతో వార్తల్లో నిలుస్తోంది. అగ్రరాజ్యం అమెరికా, పొరుగుదేశం దక్షిణ కొరియాకు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు చేస్తోంది. స్వయంగా ఉత్తరకొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్ ఎప్పటికప్పుడు సైనిక సన్నద్ధతను పర్యవేక్షిస్తున్నారు. తాజాగా ఆయన సొంతంగా ఓ యుద్ధ ట్యాంకును నడిపినట్లు ఆ దేశ అధికారిక మీడియా వెల్లడించింది. వాటికి సంబంధించిన ఫోటోలను విడుదల చేసింది.

సైనిక స్ఫూర్తి నింపేందుకు స్వయంగా కిమ్ రంగంలోకి దిగినట్లు కూడా పేర్కొంది. ఇటీవల అభివృద్ధి చేసిన ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైన ట్యాంకుల పనితీరును సైనికులతో ఆయన పర్యవేక్షించినట్లు తెలిపింది. అమెరికా, దక్షిణ కొరియా వార్షిక సైనిక విన్యాసాలు గురువారంతో ముగిసాయి. వీటిని ఉత్తర కొరియా తమపై ఆక్రమణకు సన్నాహకంగా అనుమాని స్తోంది. ఈ నేపథ్యంలో ప్రతిస్పందనగా ట్యాంకు లతో తమ పాటవాన్ని ప్రదర్శిస్తోంది. భారీ యుద్ధ ట్యాంకులతో చేసిన విన్యాసాల్లో ఉత్తర కొరియా సైన్యం అత్యంత కఠిన పరిస్థితుల్లో శత్రువులను ఎదుర్కోవడానికి సిద్ధమైనట్లు కూడా వెల్లడించింది. డమ్మీ లక్ష్యాలను నిర్దేశించుకొని వాటిని అత్యంత కచ్చితత్వంతో ధ్వంసం చేసినట్లు చెప్పింది.

### పదేళ్ల క్రితం మలేసియా విమానం అదృశ్యం

#### పైలట్ ఆత్మహత్య స్కెచ్!



**కౌలాలంపూర్, మార్చి 14:** మలేసియా ఎయిర్‌లైన్స్ విమానం ఎంహెచ్ 370 అదృశ్యమై పదేళ్లు అవుతోంది. ఇప్పటికీ ఈ విమానం మిస్సింగ్ ఓ మిస్టరీగా మిగిలింది. దీనికి సంబంధించి పలు కథనాలు వార్తల రూపంలో తెరపైకి వస్తూనే ఉన్నాయి. మార్చి 8, 2014 మలేసియాలోని కౌలాలంపూర్ నుంచి చైనాలోని బీజింగ్‌కు వెళ్తున్న మలేషియా ఎయిర్‌లైన్స్ విమానం ఎంహెచ్ 370 అదృశ్యమైంది. ఈ విమానాన్ని గుర్తించడానికి అనేక అంతర్జాతీయ ప్రయత్నాలు చేసినప్పటికీ, విమానం విడిభాగాలుగానీ, దాని అదృశ్యానికి సంబంధించిన కచ్చితమైన వివరాలు గానీ గుర్తించలేకపోయారు. ప్రమాద సమయంలో ఈ విమానంలో 239 మంది ప్రయాణికులు ఉన్నారు. ఈ విమానం కౌలాలం పూర్‌లో టేకాఫ్ అయ్యాక 39 నిమిషాల తర్వాత ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్‌తో సిగ్నల్ కోల్పోయి అదృశ్యం అయింది. ఈ విమానం అదృశ్యంపై పరిశోధన చేసిన బృందంలోని సభ్యుడైన బ్రిటన్ ఏవియేషన్ నిపుణుడు, పైలట్ సైమన్ హార్డీ తాజాగా కీలక విషయాలు వెల్లడించారు. దీనిపై పరిశోధన చేసిన హార్డీ.. ఈ విమాన అదృశ్యం సదరు పైలట్ జహారీ అహ్మద్ షా ఆత్మహత్య చేసుకోవా లనే పథకంలో భాగంగానే జరిగినట్లు వెల్లడించారు.

ఎంహెచ్ 370 విమానం పైలట్ జహారీ అహ్మద్ షా.. తోటి ప్రయాణికులను తన ఆత్మహత్య పథకంలో భాగంగా విమానం అదృశ్యం చేసినట్లు సైమన్ హార్డీ తెలిపారు. ప్రమాద సమయంలో దక్షిణ హిందూ సముద్రంలో గేల్విన్క్ ఫ్రాక్చర్ జోన్‌లో విమానం అదృశ్యం అయ్యేలా పైలట్ భావించినట్లు తన పరిశోధనలో తేలిందని పేర్కొన్నారు. విమానం అదృశ్యం విషయంలో ఎఫ్‌బిఐ పరిశోధనలో కూడా దాదాపు దగ్గరగా ఉన్న ఇటువంటి ఒక ముగింపు వచ్చినట్లు నివేదికలు ఉన్నాయని తెలిపారు. విమాన అదృశ్యానికి సంబంధించిన దర్యాప్తు 2017లో ముగిసింది. అయితే గతంలో హార్డీకి తన పరిశోధనను రుజువు చేసుకోవడానికి సమయం లేదని తెలిపారు. గతంలో ఎంహెచ్ 370 విమానం సముద్రంలో భూకంపాలు సంభవించే ప్రాంతంలో అదృశ్యంఅయినట్లు నమ్మినట్లు తెలిపారు.

### ఆసుపత్రిలో చేరిన మాజీ రాష్ట్రపతి ప్రతిభా పాటిల్

**ముంబై, మార్చి 13:**జ్వరం ఛాతీలో ఇన్ఫెక్షన్‌తో మాజీ రాష్ట్రపతి ప్రతిభా పాటిల్ బాధపడుతున్నట్లు వైద్యులు తెలిపారు. మాజీ రాష్ట్రపతి ప్రతిభా పాటిల్ ఆసుపత్రిలో చేరారు. పుణేలోని భారతీ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నట్లు వైద్యులు వెల్లడించారు. ప్రస్తుతం ఆమె పరిస్థితి నిలకడగా ఉన్నట్లు, వైద్యుల బృందం ఆమె ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. భారత రాష్ట్రపతిగా పనిచేసిన తొలి మహిళగా ప్రతిభ చరిత్ర సృష్టించారు. 2007 నుంచి 2012 వరకు పదవిలో ఉన్నారు.

### లోక్‌సభ ఎన్నికల బరిలో మైసూర్ మహారాజు

#### సిట్టింగ్ ఎంపికి బిజెపి షాక్



**బెంగళూరు, మార్చి 14:** త్వరలో జరగనున్న లోక్‌సభ ఎన్నికలకు 72 మంది అభ్యర్థులతో కూడిన రెండో జాబితాను బిజెపి విడుదల చేసింది. తొలి జాబితాలో దేశవ్యాప్తంగా 195 స్థానాలకు అభ్యర్థుల పేర్లను ఖరారు చేయగా, నేటి జాబితాలో పలువురు ప్రముఖులకు స్థానం కల్పించింది. ఇక ఈ జాబితాలో తెలంగాణ రాష్ట్రం నుంచి ఆరు పార్లమెంట్ స్థానాలకు అభ్యర్థులను ప్రకటిం చింది. రెండు లిస్ట్‌లు కలిపి ఇప్పటి వరకు మొత్తం 267 స్థానాలకు అభ్యర్థులను కాషాయ పార్టీ ప్రకటించింది. ఇక తాజా లిస్ట్‌లో కర్ణాటకలోని మైసూర్ స్థానం నుంచి సిట్టింగ్ ఎంపి ప్రతాప్‌సింహాకు బిజెపి షాక్ ఇచ్చింది. మైసూర్ రాజ వంశీయుడు యదువీర్ కృష్ణదత్త చామరాజను బరిలోకి దింపింది. గతేడాది పార్ల మెంట్‌లో జరిగిన భద్రతా వైఫల్యం వివాదంలో మైసూర్ ఎంపి ప్రతాప్‌సింహా కేంద్రబిందువుగా ఉండటమే ఇందుకు కారణంగా తెలుస్తోంది. డిసెంబర్‌లో శీతాకాల సమావేశాలు జరుగుతుండగా లోక్‌సభ సందర్శకుల గ్యాలరీ నుంచి ఇద్దరు ఆగంతకులు సభలోకి దూకిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో టియర్‌గ్యాస్‌ను ప్రయోగించారు. అయితే సత్వరమే స్పందించిన ఎంపిలు వాళ్లను నిలువరించి భద్రతా సిబ్బందికి అప్పగించారు. ఈ కేసులో నిందితులిద్దరూ మైసూర్ ఎంపి ప్రతాప్‌సింహాద్వారానే విజిటర్స్ పాస్‌లు పొందినట్లు అధికారులు గుర్తించారు. పార్లమెంట్ భద్రతా ఉల్లంఘన ఘటనపై ప్రభుత్వం, ప్రతిపక్ష పార్టీల మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. దీనిపై సభలో ప్రధాని నరేంద్రమోడీ ప్రకటన చేయాలని, ప్రతాప్‌సింహాపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఈ వివాదం నేపథ్యంలోనే బిజెపి ప్రతాప్‌సింహాకు టికెట్ నిరాకరించినట్లు సమాచారం. ఇక లోక్‌సభ ఎన్నికల్లో పార్టీ తనకు టికెట్ ఇవ్వకుంటే తన మద్దతుదారులు, అభిమానులు ఎలాంటి నిరసనలు చేపట్టరాదని మైసూర్ ఎంపి కోరారు. తన రాజకీయ ప్రయాణానికి ప్రధాని మోడీయే కారణమని, ఆయనకు రుణపడిఉంటానన్నారు. మోడీ కోసం అందరం కలిసి పనిచేద్దామని పిలుపు నిచ్చారు. ఈ మేరకు ట్వీట్ చేశారు. అంతేగాక బిజెపి రెండో అభ్యర్థుల జాబితాను ప్రకటించిన వెంటనే మైసూర్ రాజ వంశాన్ని సింహా అభినందిం చారు. మహారాజా యదువీర్‌కు అభినందనలు తెలిపారు.



### వ్యతిరేకతవల్లనే అభ్యర్థులను మార్చిన బిజెపి!

**న్యూఢిల్లీ, మార్చి 14:** దేశరాజధానిలో పోటీచేసే అభ్యర్థుల జాబితాలను రెండుసార్లు మార్చి మరీ జాగ్రత్తలు తీసుకున్నదంటే బిజెపిపట్ల వ్యతిరేకత ఎక్కువ ఉన్నట్లుగా హైకమాండ్ గుర్తించింది. అందుకోసమే అభ్యర్థులను ఆచితూచి ఎంపిక చేస్తోంది. ఏడుస్థానాల్లో ప్రతి స్థానంపైనా ప్రత్యేక శ్రద్ధను చూపించింది. 2014లో ఢిల్లీలో మొత్తం ఏడుస్థానాలను బిజెపి గెలిచింది. 2019లో కూడా అదే జెండాను ఎగురవేసింది. గెలుపు తప్పదని భావిస్తున్నా ఈసారి ఏడు స్థానాల్లో ఆరు సిట్టింగ్ అభ్యర్థులను మార్చేసింది.

ఇక గాయకుడుగా రాజకీయాల్లోకి వచ్చిన మనోజ్ తివారి ఒక్కడినే కొనసాగించింది. టికెట్లు నిరాకరించినవారిలో హర్ష వర్ధన్, మీనాక్షిలేఖి, రమేష్ బిదూరి, పర్వేష్ సాహిబ్‌సింగ్ వర్మలున్నారు. వీరంతా రెండు పర్యాయాలు ఎంపిలుగా గెలిచినవారే. మరొకరు క్రికెట్‌నుంచి రాజకీయాల్లోకి వచ్చిన గౌతమ్‌గంభీర్, గాయకుడు హంస్‌రాజ్ హాన్స్ ఇద్దరినీ కూడా డ్రాప్ చేసారు. అభ్యర్థుల ఎంపిక కేవలం గెలుపు అవకాశాల ఆధారంగా మాత్రమే జరిగిందని చెపుతు న్నారు. వీరిలో బిదూరి, వర్మలు వివాదాస్పద వ్యాఖ్యలుచేయడంతో పార్టీకి ఇబ్బందులు ఎదుర య్యాయి. ఇక గంభీర్ అయితే ఎన్నికల రాజకీ యాలనుంచి తననుమినహాయించాలని స్వయంగా కోరాడు. గంభీర్ వెనువెంటనే కేంద్రమాజీ మంత్రి హర్షవర్ధన్ కూడా అదేబాటలో నడిచారు. ఈసారి సుష్మస్వరాజ్ కుమార్తె బాన్సురి స్వరాజ్, యోగేంద్ర చందోలియా, హర్ష్‌మల్హోత్రా, ఢిల్లీ అసెంబ్లీ ప్రతిపక్ష నేత రామ్‌వీర్ సింగ్‌బిదూరి, వాణిజ్యసంఘాల నాయకుడు ప్రవీణ్ ఖండేల్వాల్, కమల్‌జీత్ షెరావత్‌లున్నారు. వీరిలో బాన్సురి స్వరాజ్ మినహా ఇతరులంతా సంస్థాగతంగా పార్టీ రాజకీయాల్లో పెరిగినవారే.

ఇక భోజ్‌పురి చిత్రసీమలో వెలుగు వెలిగిన గాయకుడు నటుడు తివారి సమాజ్‌వాదిపార్టీనుంచి ప్రారంభించి బిజెపిలోచేరారు. ఈశాన్యఢిల్లీనుంచి రెండుపర్యా యాలు ఎన్నికయ్యారు. ఢిల్లీ బిజెపికి అధ్యక్షుడుగా కూడా కొనసాగారు. పూర్వాంచల్ ప్రాంతంనుంచి వచ్చిన వలస నాయకుడుగా చెపుతారు. ఉత్తర యుపి, పశ్చిమ బీహార్ ప్రాంతాన్ని పూర్వాంచల్‌గా పిలుస్తారు. ఇక బిజెపి సంగతి అలా ఉంచితే సీట్ల వాటాపంపకాల్లో ఇండియా కూటమి కాంగ్రెస్, ఆప్‌ల మధ్య ఖరార యింది. కాంగ్రెస్ మూడుస్థా నాలు, ఆప్ నాలుగు స్థానాల్లో పోటీచేస్తుంది. గత ఎన్నికల్లో ఆప్‌కు 18శాతం, కాంగ్రెస్‌కు 22శాతం ఓట్లు వచ్చాయి. బిజెపికి 57శాతం ఓట్లు వచ్చాయి. 2014లో ఆప్‌కు 33శాతం ఓటుషేర్‌వస్తే కాంగ్రెస్‌కు కేవలం 15శాతం మాత్రమే వచ్చింది.

### పళనిస్వామిపై స్టాలిన్ పరువునష్టం దావా

#### డ్రగ్స్ కేసులో ఆరోపణలు




**చెన్నై,మార్చి 14:** మాజీ ముఖ్యమంత్రి పళనిస్వామిపై సిఎం స్టాలిన్ పరువు నష్టం దావా వేశారు. ఇటీవల భారీ మాదక ద్రవ్యాల రాకెట్ బయటపడిన సంగతి తెలిసిందే. దీనిలో సినీ నిర్మాత డీఎంకే బహిష్కృత నేత జాఫర్ సాధిక్ పేరు వెలుగులోకి రావడం తమిళనాడు రాజకీ యాల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ నేప థ్యంలో రాష్ట్ర ప్రభుత్వంపై అన్నా డిఎంకె, బిజెపి నేతలు తీవ్ర విమర్శలు చేస్తున్నారు. ఈ కేసులో తనకు సంబంధాలున్నాయంటూ విపక్ష పార్టీలు చేస్తున్న ఆరోపణలపై ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ తీవ్రంగా స్పందించారు. అన్నాడిఎంకే ప్రధాన కార్యదర్శి, మాజీ ముఖ్యమంత్రి పళని స్వామి, బిజెపి రాష్ట్రఅధ్యక్షుడు అన్నామలైపై పరువు నష్టం దావా వేశారు. రాజకీయ శత్రుత్వంతో ముఖ్యమంత్రి ప్రతిష్ఠకు భంగం కలిగించేలా ఆరోపణలు చేశారంటూ ఆ దావాలో పేర్కొన్నారు. కొద్ది రోజుల క్రితం ఢిల్లీ పోలీసులు, ఎన్‌సిబి సంయుక్తంగా చేపట్టిన ఆపరేషన్ ద్వారా అంతర్జాతీయ మాదక ద్రవ్యాల నెట్‌వర్క్‌ను అధికారులు ఛేదించిన సంగతి తెలిసిందే ఈ నెట్‌వర్క్ భారత్ సహా మలేసియా, న్యూజిలాండ్, ఆస్ట్రేలియాలకు విస్తరించినట్లు విచారణ తేలింది. ఈ వ్యవహారంలో తమిళ సినీ పరిశ్రమకు చెందిన నిర్మాత జాఫర్ సాధిక్ కీలక పాత్ర పోషించినట్లు సమాచారం. సాధిక్..డీఎంకే పార్టీ ఎన్ఆర్ఐ విభాగానికి చెందిన ఆఫీస్ బేరర్ ఇటీవల బయటపడిన భారీ డ్రగ్ రాకెట్‌లో కీలకపాత్ర పోషించినట్లు అధికారులు గుర్తించారు. అతడు క్రమశిక్షణను ఉల్లంఘించి చెడ్డ పేరు తీసుకొచ్చినట్లు డిఎంకే పేర్కొంది. జాఫర్‌ను ప్రాథమిక సభ్యత్వంతోపాటు ఎన్ఆర్ఐ విభాగం పదవి నుంచి తొలగించినట్లు పార్టీ ప్రధాన కార్యదర్శి దురైమురుగన్ ప్రకటించారు.

### ఆర్మీ మేజర్, 16 మంది జవాన్లపై దాడి

#### ధాబా యజమాని, మరో ముగ్గురు అరెస్ట్

**చండీగఢ్, మార్చి 14:** ఆర్మీ మేజర్, 16 మంది జవాన్లపై సుమారు 35 మంది దాడి చేశారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు దాబా యజమానితో సహా నలుగురిని అరెస్ట్ చేశారు. పరారీలో ఉన్న మిగతా నిందితుల కోసం వెతుకు తున్నారు. పంజాబ్‌లోని రోపార్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. లడఖ్ స్కౌట్స్‌కు చెందిన మేజర్ సచిన్‌సింగ్ కుంతల్, 16 మంది సైనికులు లాహౌల్‌లో జరిగిన స్నో మారథాన్‌లో పాల్గొని విజయం సాధించారు. అనంతరం తిరిగి వస్తున్న వారు సోమవారం రాత్రి మనాలి, రోపర్ రహదారి లోని భరత్‌ఘడ్ సమీపంలో రోడ్డుపక్కన ఉన్న ఆల్‌ఫైన్ దాబా వద్ద ఫుడ్ కోసం ఆగారు. కాగా, తిన్న తరువాత యుపిఐ ద్వారా బిల్లు చెల్లిస్తామని ఆర్మీ మేజర్, జవాన్లు తెలిపారు. అయితే క్యాష్ కావాలని దాబా యజమాని డిమాండ్ చేశారు. ఆర్మీ మేజర్ ఆన్‌లైన్‌లో బిల్లు చెల్లించడంతో దాబా యజమాని వాగ్వాదానికి దిగాడు. ఈ నేపథ్యంలో దాబాకు చెందిన సుమారు 35 మంది వ్యక్తులు, ఆర్మీమేజర్, జవాన్లపై దాడి చేశారు.

ముఖంపై పంచ్‌లు ఇవ్వడంతోపాటుకర్రలు, ఇనుప రాడ్లతో వారిని కొట్టారు. అనంతరం అక్కడి నుంచి పారిపోయారు. మరోవైపు ఈ దాడిలో ఆర్మీమేజర్ తీవ్రంగా గాయపడిన సొమ్మసిల్లి పడిపోయారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు ఆర్మీమేజర్, సైనికులను ఆసుపత్రికి తరలించారు. దాబా యజమాని, మేనేజర్‌తో సహా నలుగురిని అరెస్ట్ చేశారు. పరారీలో ఉన్న మిగతా నిందితుల కోసం పోలీసులు వెతుకుతున్నారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### బీహార్‌లో ఐదుసీట్లలో ఎల్జేపీ పోటీ

#### తండ్రిస్థానం హాజీపూర్‌నుంచే చిరాగ్‌పాశ్వాన్



**న్యూఢిల్లీ, మార్చి 14:** బీహార్ లోక్‌సభ స్థానాల్లో బిజెపి ఎట్టకేలకు చిరాగ్‌పాశ్వాన్‌కే మొగ్గుచూపిం చింది. తన సమీపబంధువు పశుపతి పరాస్‌పై తన తండ్రి ప్రాతినిధ్యం వహిస్తున్న హాజీపూర్‌స్థానం నుంచే చిరాగ్‌పాశ్వాన్‌ను పోటీకి దించుతోంది. ఎన్డీయేపై అలిగి వెళ్లిన చిరాగ్ మళ్లీ కూటమిలోకి రావడంపై స్వాగతించిన బిజెపి చిరాగ్ ప్రాధాన్య తలను గుర్తించింది. బీహార్‌లో చిరాగ్‌పాశ్వాన్ లోక్‌జనశక్తిపార్టీకి ఐదు సీట్లు కావాలని తన తండ్రి రామ్‌విలాస్ పాశ్వాన్ ఏడుసార్లు ప్రాతినిధ్యం వహించిన హాజీపూర్ స్థానంకూడా తమకే కావాలనికోరారు. గత ఎన్నికల్లో చిరాగ్ బంధువు పశుపతిపరాస్ ఈస్థానంనుంచి గెలిచారు. ఇక ఉపేంద్ర కుష్వాహా, జితన్‌రామ్ మాంఝిలు ఒక్కొక్కస్థానం నుంచి పోటీచేస్తారు. చిరాగ్ పాశ్వాన్‌పై ధ్వజమెత్తిన పశుపతి పరాస్ బిజెపి మిత్రపక్షంగా మారినసంగతి తెలిసిందే.

ప్రతిపక్షంలోని ఆర్జేడీ తమకు ఎనిమిదిస్థానాలు ఇస్తామని చెప్పినా బిజెపితో చేసుకున్న ఒప్పందం, తన తండ్రి కాలంనుంచి ఉన్న అనుబంధం కారణంగా ఐదుసీట్లకే పరిమితం అయినట్లు చిరాగ్ చెప్పారు. బీహార్‌లో ఓట్లు చీలిక మొత్తం నితీష్ కుమార్ జెడియు, లాలూప్రసాద్ ఆర్జేడీ, బిజెపిల మధ్యనే ఉంటుందని అంచనా. పాశ్వాన్ ఓట్లు ఆరుశాతం వరకూ ఉండవచ్చని చిరాగ్ తండ్రి రామ్‌విలాస్‌పాశ్వాన్ ఈ కులం ఓట్లలో మంచి పలుకుబడి ఉన్ననేతగా ఎదిగారు. తన తండ్రి ఓటు బ్యాంకుకు చిరాగ్ అసలైన వారసుడిగా బిజెపి గుర్తిస్తోంది. అయితే నితీష్‌కుమార్‌తో ఉన్న విభేదాలు అలాగే కొనసాగుతున్నాయి. జనవరిలో ఎన్డీయేలో చేరినతర్వాత ఇప్పటివరకూ చిరాగ్ నితీష్‌ను కలవలేదు. ఇవన్నీ పక్కనపెడితే బిజెపి కూడా చిరాగ్‌పాశ్వాన్‌వైపే మొగ్గుచూపించింది.

# ఎన్నికలకు సహకరించాలి

## - డీఎస్పీ హనుమంతరావు

**యు.కొత్తపల్లి, మార్చి 14ప్రభాతవార్త :**

త్వరలో జరగనున్న ఎన్నికలు ప్రశాంతంగా జరగడానికి ఓటర్లు, ప్రజలు సహకరించాలని కాకినాడ డీఎస్పీ హనుమంతరావు కోరారు. మండలంలోని కొత్తపల్లి, ఉప్పాడ, అమీనాబాదు, మూలపేట, నాగులాపల్లిలో కేంద్ర సీఐఎస్ఎఫ్ బలగాలు గురువారం ప్రధాన రహదారులపై ఫ్లాగ్ మార్చి నిర్వహించాయి. ప్రధాన కూడళ్లలో ప్రజలకు ఎన్నికలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో అందరూ సంయమనం పాటించాలన్నారు. ప్రశాంత వాతావరణం లో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఎన్నికల నిబంధనలను ప్రతీ ఒక్కరూ తెలుసు కోవాలన్నారు. ఎన్నికల నియమావళి, నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఫ్లాగ్ మార్చ్ లో ట్రైనీ డీఎస్పీ ప్రమోద్, పిఠాపురం సీఐ శ్రీనివాసరావు, ఎస్సై స్వామి నాయుడు ఉన్నారు.





# తంటికొండ శ్రీవెంకటేశ్వర స్వామి దేవస్థానం లో

# గందరగోళం :

- నామాల స్వామికే
- పంగనామాలు పెడుతున్నారని
- చైర్మన్ బదిరెడ్డి రాంబాబు (రెడ్డయ్య) ఆవేదన..
- అధికారులు మారుతున్నారు
- అవినీతి మారడం లేదు
- సంబంధిత అధికారులు








**గోకవరం.మర్చి 14 ప్రభాత వార్త**

గోకవరం మండలం తంటికొండ గ్రామంలో అత్యంత ప్రసిద్ధి చెందిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో అంతు చిక్కని గందరగోళం నెలకొంది.ఇక్కడ దేవస్థానంలో అధికారులు, సిబ్బంది కలియుగ దైవం నామాల స్వామికే పంగనామాలు పెడుతున్నారని తంటికొండ దేవస్థానం చైర్మన్ బదిరెడ్డి రాంబాబు ఆవేదన వ్యక్తం చేశారు.దేవస్థానం లో అధికారులు,సిబ్బంది గత కొన్నేళ్లుగా అనేక రకాలుగా అవినీతికి పాల్పడుతున్నారని స్వామి వారి ఆదాయానికి తూట్లు పొడిస్తున్నారని ఛైర్మన్ రాంబాబు తీవ్ర ఆరోపణలు చేశారు. గతంలో కూడా ఈ దేవస్థానంలో పనిచేసిన అధికారులపై అవినీతి ఆరోపణలు రుజువు కాబడిన వారిపై ఉన్నతాధికారులు నామమాత్రపు చర్యలు తీసుకోవడంతోనే ఇక్కడ దేవస్థానంలో పనిచేసే ఎవరికి భయం లేకుండా పోయిందని, అందుచేత దేవస్థానంలో అధికారులు మారుతున్నారు గాని,అవినీతి మారడం లేదని ఛైర్మన్ అన్నారు. నేను చేసిన ఆరోపణలపై బోర్డు మీటింగ్ ఏర్పాటు చేస్తే సమాధానం చెప్పాల్సి వస్తుందని, బోర్డు మీటింగ్ ను కూడా నిర్వహించకుండా తప్పించుకు తిరుగుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.అంతేకాకుండా లడ్డూలు, దాతల విరళలాలు సైతం తప్పుడు బిల్ లతో కాజేస్తున్నారంటూ ఛైర్మన్ రాంబాబు తెలిపారు.తంటికొండ దేవస్థానం వెంకటేశ్వర స్వామి పేరు ప్రఖ్యాతలు పోగొట్టేలా చేయొద్దని,ఉన్నతాధికారులు చొరవ తీసుకుని ఆలయ అభివృద్ధికి తోడ్పడాలని, గతంలో దేవస్థానంలో జరిగిన అవినీతిపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ చేపట్టాలని దేవస్థానం చైర్మన్ బదిరెడ్డి రాంబాబు (రెడ్డియ్య) కోరుతున్నారు.

# జిల్లాలో 16,771 మంది ఈ బి సీ నేస్తం లబ్దిదారులకు రూ. 25.16 కోట్లు జమ

## : కలెక్టర్ డా. కే. మాధవీలత

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మార్చి 14 ప్రభాతవార్త**

జిల్లాలో 16,771 మంది ఈ బి సీ నేస్తం లబ్దిదారులకు రూ. 25,15,65,000 మేర ప్రయోజనం బ్యాంకు ఖాతాలకు జమ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ డా. కే. మాధవీలత పేర్కొన్నారు.ముఖ్యమంత్రి వై.యస్.జగన్ మోహన్ రెడ్డి "వైయస్ఆర్ ఈ బి సి నేస్తం" క్రింద అర్హులైన మహిళా లబ్దిదారులకు ఆర్థిక సహాయాన్ని పంపిణీ చేసేందుకు నంద్యాల జిల్లా బనగానపల్లిలో జరిగిన రాష్ట్ర స్థాయి కార్యక్రమంలో పాల్గొన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో నిర్వహించిన జిల్లాస్థాయి ఈబిసి నేస్తం - 3వ విడత కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ మాధవీలత , డి సి సి బి ఛైర్మన్ ఆకుల వీర్రాజు, ఇతర అధికారులు ప్రజాప్రతినిధులు , లబ్ధిదారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ డా కె. మాధవీలత మాట్లాడుతూ మహిళా లబ్ధిదారుల జీవితాల్లో సరికొత్త కాంతులను నింపే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక ప్రోత్సాహాన్ని అందిస్తున్నారు. ?డిసిసిబి ఛైర్మన్ ఆకుల వీర్రాజు మాట్లడుతూ, వైఎస్ఆర్ నేస్తం ద్వారా 45 నుండి 60 సంవత్సరాల లోపు వయసు గల రెడ్డి, కమ్మ, ఆర్యవైశ్య , బ్రాహ్మణ, క్షత్రియ, వెలమలతో పాటు ఇతర అగ్ర వర్ణాలకు చెందిన అక్క చెల్లెమ్మలకు ప్రతి ఏటా రూ. 15,000 చొప్పున 3 ఏళ్లలో మొత్తం రూ. 45,000 ఆర్థిక సహాయం అందచేస్తూ స్వంత వ్యాపారాలు చేసుకుని వారి కాళ్ళ మీద వాళ్ళు నిలబడే విధంగా లబ్ధిదారులకు ప్రభుత్వం ఆర్థిక భరోసా కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీ సీ సీ బి ఛైర్మన్ ఆకుల వీర్రాజు, బిసి కార్పొరేషన్ సహాయ కార్య నిర్వహణ అధికారి పీ. సుబ్రహ్మణ్యేశ్వర రావు, జిల్లా బిసి సంక్షేమ అధికారి పి ఎస్ రమేష్, లబ్ధిదారులు పాల్గొన్నారు.




# 176 కేజీల గంజాయి పట్టివేత వ్యక్తి అరెస్టు

**ప్రత్తిపాడు మార్చి 14 ప్రభాతవార్త:**

కాకినాడ జిల్లా ప్రత్తిపాడు ఎస్ఈబీ స్టేషన్ పరిధిలో గంజాయి అక్రమ రవాణాపై ఎస్ఈబీ అధికారులు దాడులు నిర్వహించి 176 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకొని ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరిటెండెంట్ రవికుమార్ తెలిపారు. ప్రత్తిపాడు ఎస్ఈబీ స్టేషన్‌లో ఆయన పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కిర్లంపూడి మండలం కిష్ణవరం టోల్ గేట్ వద్ద సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా నిర్వహించిన తనిఖీలు నిర్వహిస్తుండగా తుని నుంచి రాజమహేంద్రవరం వైపు వ్యాన్‌లో గంజాయిని అక్రమంగా తరలించడాన్ని గుర్తించినట్లు ఆయన తెలిపారు. ఈ దాడుల్లో తెలంగాణ రాష్ట్రం పెద్దపల్లి జిల్లాకు చెందిన వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దాడుల్లో ఎస్ఈబీ సీఐ చిరంజీవి, ఎస్సై ఆశాలత తదితరులు పాల్గొన్నారు.



# మూత్రపిండాలు ఆరోగ్యంగా ఉంచుకోవాలి

## ముందుగా గుర్తిస్తే వ్యాధి నివారణ సులభతరం : డాక్టర్ ఐవి రావు









**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మార్చి 14 ప్రభాతవార్త**

మూత్రపిండాలు (కిడ్నీలు) ఆరోగ్యంగా ఉంచుకోవాలని దానికి సంబంధిత వ్యాధులు వచ్చేటప్పుడు ముందుగా గుర్తిస్తే దాన్ని నివారించుకోవడం చాలా సులభతరమని కాకినాడ అపోలో ఆస్పత్రికి చెందిన వైద్యులు తెలిపారు. గురువారం ప్రపంచ కిడ్నీ వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా స్థానికంగా ఏర్పాటు చేసిన హోటల్లో విలేకరులతో సమావేశం ఏర్పాటు చేసి కిడ్నీ వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. అలాగే కిడ్నీ సంబంధిత వ్యాధుల నివారణకు సంబంధించి అడిగిన ప్రశ్నలకు, సందేహాలను అపోలో ఆసుపత్రి వారు నివృత్తి చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం పూర్వ వైస్ ఛాన్సులర్ డాక్టర్ ఐవి రావు మాట్లాడారు. ఈ సందర్భంగా ఐవి రావు మాట్లాడుతూ మనిషి శరీరంలో కిడ్నీ ఒక కీలక అవయవమని దానిని నిరంతరం ఆరోగ్యంగా ఉంచుకోవాలన్నారు. ప్రతీ ఆరు నెలలకు ఒకసారి కిడ్నీ పనితీరు సంబంధించి వైద్య పరీక్షలు నిర్వహించుకోవాలన్నారు. పిల్లల్లో ప్రాథమిక దశలో ఉదయం మొహం వాచినా, సాయంత్రం వేళల్లో కాళ్లు ఉబ్బినా కిడ్నీ పనితీరు సరిగ్గా లేదని తెలుసుకోవాలన్నారు. అలాగే మూత్రం రంగు మారినా కిడ్నీ వ్యాధి సమస్య ఉన్నట్లు గుర్తించాలన్నారు. సరైన ఆహారం,తీసుకోవాలని, వ్యాయామం చేయాలని, మందులు సకాలంలో వేసుకోవాలని సూచించారు. ప్రమాదకరమైన ఇంగ్లీష్ మందులు అధికంగా వాడటం వల్ల కిడ్నీలపై ప్రభావం పడి కిడ్నీ పనితీరు ప్రమాదంలో పడే అవకాశం ఉందన్నారు. మూత్ర విసర్జన సరిగ్గా జరగపోవడం వల్ల కిడ్నీలో రాళ్లు పెరిగి కేన్సర్ వ్యాధికి కూడా దారి తీసే ప్రమాదం ఉందని డాక్టర్ ఐవి రావు తెలిపారు. అపోలో కిడ్నీ మార్పిడి నిపుణులు డాక్టర్ జివి రావు మాట్లాడుతూ గత ఏడాది అపోలో ఆసుపత్రిలో 14 కిడ్నీ మార్పిడి శస్త్ర చికిత్సలను విజయ వంతంగా చేసామని వారంతా క్షేమంగా ఉన్నారని ఆయన చెప్పారు. ఈ కిడ్నీ మార్పిడిపై ఎటువంటి అపోహలు ఉండవద్దని సూచించారు. పొటాషియం, ఫాస్పరస్ అధికంగా ఉన్న ఆహార పదార్థాలు తినడం తగ్గించాలని సూచించారు. కిడ్నీ పని తీరుకు సంబంధించి ప్రతీ మూడు నెలలకు ఒకసారి పరీక్షలు చేయించుకుంటే కిడ్నీలు పనితీరు తెలుస్తుందని సూచించారు. అలాగే ప్రతీ ఒక్కరూ తగిన మోతాదులో మంచినీళ్లు తాగాలని బీపీ, చక్కర వ్యాధులను అదుపులో ఉంచుకోవాలని డాక్టర్ జివి రావు చూపించారు. ఈ సమావేశంలో వైద్యులు అనిల్ కుమార్, కరుణాకర్ రెడ్డి, శర్మిష్ట ప్రాణగ్రహి, పి నాగేశ్వరరావు, అపోలో ఏవో ఐవి రమణ తదితరులు పాల్గొన్నారు.

# రాజానగరంలో జనసేన పార్టీ 11 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో మార్చి 14 (ప్రభాతవార్త):**

రాజానగరం మండలం తోకాడ గ్రామంలో జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన వేడుకలలో భాగంగా జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు కమిటీ కో-ఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి జనసేన పార్టీ జెండాను ఆవిష్కరించి కేక్ కట్ చేసి జన శ్రేణులకు శుభాకాంక్షలు తెలిపారు.అదేవిధంగా రామస్వామిపేటలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, జనసైనికులు, వీరమహిళలు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# సత్యదేవుని దర్శించుకున్న సత్య ప్రభ

## యనమల కు కృతజ్ఞతలు తెలిపిన సత్య ప్రభ



**శంకవరం మార్చి 14 ప్రభాతవార్త**

ప్రత్తిపాడు నియోజకవర్గ టిడిపి అభ్యర్థిగా వరుపుల సత్య ప్రభ ను జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన సందర్భంగా ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నవరం సత్యదేవుని సత్య ప్రభ దర్శించుకున్నారు . అనంతరంనియోజకవర్గ టిడిపి, జనసేన, బీజేపీ శ్రేణులతో వరుపుల సత్య ప్రభ రాజా యనమల రామకృష్ణ ఇంటి వద్ద కలిసి తనకు టికెట్ ప్రకటించినందుకు పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు, యనమల రామకృష్ణుడుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. తన భర్త ఆశయం నెరవేర్చ విధంగా పనిచేస్తానని ఎన్నికల్లో తన వెన్నంటే ఉంటున్న నాయకులు కార్యకర్తలు అభిమానుల సహకారంతో విజయ ఢంకా ఎగరవేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలోపర్వత సురేష్, రాష్ట్ర టిఎన్టియుసి అధ్యక్షులు వెన్న శివ , మీసాల రాజు, ముదునూరి మురళీ కృష్ణంరాజు, భాస్కర్ బాబు, నియోజకవర్గ యువత అధ్యక్షులు కీర్తి సుభాష్ కన్నబాబు బద్ది రామారావు, అమరాది వెంకటరావు, మధుబాబు, రాజాల చిట్టిబాబు, పాల్గొన్నారు

# సత్యప్రభకే ప్రత్తిపాడు టీడీపీ టికెట్ ప్రకటించిన చంద్రబాబు..

## సంబరాల్లో టీడీపీ శ్రేణులు

**ప్రత్తిపాడు మార్చి 14 ప్రభాతవార్త:**



ప్రత్తిపాడు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వరుపుల సత్య ప్రభ రాజాని ఎమ్మెల్యే అభ్యర్థిగా గురువారం తెలుగుదేశం పార్టీ జాతీయ నాయకులు నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. 2019 ఎన్నికల్లో సత్యప్రభ భర్త వరుపుల రాజా వైసిపిపై స్వల్ప మెజారిటీతో ఓడిపోవడం, మరియు ఇటీవల ఆయన గుండెపోటుతో దుర్మరణం చెందడం,నియోజకవర్గంలో రాజా ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు తన సొంత ఖర్చుతో నిర్వహించడం,ఈ పరిణామాల వల్ల,సత్యప్రభకి నియోజకవర్గంలో విపరీతమైన సానుభూతి ఏర్పడింది.ఈ పరిణామాలను బేరీజు వేసుకుని నారా చంద్రబాబు నాయుడు ప్రత్తిపాడు నియోజకవర్గ శాసనసభ అభ్యర్థిగా ఆమెను ప్రకటించచారు.ఈ సందర్భంగా నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు హర్షం వ్యక్తం చేసారు.పలు చోట్ల టీడీపీ అభిమానులు,కార్యకర్తలు బాణాసంచా కాల్చి స్వీట్లు తినిపించికొని సంబరాలు జరుపుకున్నారు.

# కామాక్షి దేవి అవతరణ దినోత్సవం

**అమలాపురం,మార్చి14,ప్రభాతవార్త**

కామాక్షి పీఠం మహా సంస్థానంలో శ్రీ కామాక్షి దేవి అవతరణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా చండీ యాగం కామాక్షి పీఠాధిపతి కామేశ మహర్షి పర్యవేక్షణలో పీఠం ఉత్తరాధికారి విఘనస రాఖీప్రేమ్ సమక్షంలో పీఠం బ్రహ్మ బ్రహ్మశ్రీ గోవిందవర్జుల నాగ భాస్కర శర్మ (నాగబాబు)యాజ్ఞీకంలో గొట్టుముక్కల సత్యనారాయణ రాజు,కృష్ణవేణి దంపతులచే జరిగింది.మహిళలచే సామూహిక కుంకుమ పూజలు,అనంతరం అన్నదానము జరిగింది.కామేశ మహర్షి తన అనుగ్రహ భాషణ జేసారు.



# అగ్ని ప్రమాద బాధితులకు ఆర్థిక చేయూత

**జగ్గంపేట గండేపల్లి మార్చి 14 (ప్రభాతవార్త)**

మాజీ మంత్రి,మాజీ పార్లమెంట్ సభ్యులు జగ్గంపేట నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తోట నరసింహం తనయుడు తోట రాంజీ జగ్గంపేట మండలం గొల్లలగుంట ముసలంపేటలో ఎదూరి అప్పారావు పూరిపాక ఇల్లు షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్నికి ఆహుతి అవడం తో వారిని పరామర్శించి ప్రభుత్వ పరంగా వచ్చే సహాయాలు అందిస్తామని హామీ ఇచ్చి,అగ్ని ప్రమాద బాధితులకు ఐదు వేల రూపాయలు నగదు,50 కేజీల బియ్యం, బట్టలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జగ్గంపేట నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త అత్తులూరి సాయిబాబా గారు, జగ్గంపేట వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల ప్రెసిడెంట్ రావుల గణేష్ రాజా, మాజీ వక్ బోర్డ్ చైర్మన్ గఫూర్, భూమాణి గణపతి గ్రామ సర్పంచ్ కృష్ణంరాజు, లవకుశ ,రమణ, వెంకటేశ్వరరావు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# పవన్ విజయం తథ్యం

## పిఠాపురంలో జనసేన సంబరాలు

**పిఠాపురం, మార్చి 14, ప్రభాతవార్త :**

రానున్న ఎన్నికలలో జనసేన తరఫున అధినేత పవన్ కళ్యాణ్ విజయం తథ్యమని పిఠాపురం జనసేన నాయకులు తెలిపారు. పిఠాపురం నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్నారని పవన్ కళ్యాణే ప్రకటించడంతో పిఠాపురం నియోజకవర్గం జనసేన నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు వీర మహిళలకు ఆనందానికి అవధులు లేకున్నాయి. గురువారం జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ కార్యాలయంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నాయకులు ఘనంగా నిర్వహించారు. ఆవిర్భావ దినోత్సవం సందర్భంగానే అధినాయకుడు పవన్ కళ్యాణ్ పిఠాపురం నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్నట్లుగా ఆయన స్వయంగా ప్రకటించారు. దీంతో ఒక్కసారిగా పిఠాపురంలో రాజకీయం ఊపందుకుంది. పార్టీకి చెందిన అధినేత పిఠాపురం నియోజకవర్గం నుండి పోటీ చేయడానికి ఆ పార్టీకి చెందిన నాయకులు సాధారంగా స్వాగతిస్తున్నట్లు చెప్పారు. అధినాయకుడు పవన్ పిఠాపురం నుంచి పోటీ చేస్తున్నారని వార్త రావడంతో నియోజకవర్గ జనసేన నాయకులు, కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. సంబరాలలో భాగంగా పార్టీ కార్యాలయం వద్ద బాణాసంచా కాల్చి, భారీ ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు






# యానాంలో తీవ్ర విషాధం

## కుక్కలు దాడి చేయడంతో మోటార్ సైకిల్ గోడను గుద్దుకుని విద్యార్థి మృతి

**యానాం 14, ప్రభాతవార్త:**

యానాం నియోజకవర్గం యానాంలో కుక్కల దాడి కారణంగా ఎంతో భవిష్యత్ ఉన్న పాలిటెక్నిక్ విద్యార్థి దుర్మరణం పాలయిన సంఘటన యానాంలో తీవ్ర విషాధాన్ని నింపింది. వివరాల ప్రకారం గురువారం తెల్లవారు జమున జరిగిన ఈ ప్రమాదంలో వంతపాటి శివమోహనకృష్ణ(19) అనే విద్యార్థి మృతిచెందాడు. పోలీసుల కథనం ప్రకారం శివమోహనకృష్ణ తండ్రి వంతపాటి శ్రీనివాస్( గాంధీ) స్థానిక ఫైర్టేషన్లో డ్రైవర్గా పనిచేస్తున్నాడని ఈ నేపధ్యంలో గురువారం తెల్లవారు జమున ఆయనకు జెర్రి కుట్టడంతో కాలు తిమ్మిరిగా ఉందని తనను ఆసుపత్రికి తీసుకు వెళ్లాలంటూ కుమారుడు శివమోహనకృష్ణను కోరడంతో అతను బైక్పై తండ్రిని యానాం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లి ఇంజక్షన్ చేయించాడన్నారు. తండ్రిని వైద్యులు కొంతసేపు ఆససుపత్రిలో ఉండాలని కోరడంతో ఆయన అక్కడే ఉండిపోయారన్నారు. ఈ నేపధ్యంలో పరీక్షలు ఉండటంతో చదువుకోవడానికి వెళ్లమంటే శివరామకృష్ణ ఒక్కడే బైక్పై తిరిగి వస్తుండగా ఫైర్ స్టేషన్ సమీపంలో ఉన్న కుక్కలు ఒక్కసారి దాడి చేయడంతో వాటినుంచి తప్పించబోయి ఫైర్ స్టేషన్ గోడను బలంగా ఢీకొనడంతో తలకు తీవ్రమైన గాయమయ్యిందన్నారు. రక్తపు మడుగులో ఉన్న అతనిని స్థానికులు హుటాహుటిని యానాం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకు వచ్చి ప్రాథమిక చికిత్స అనంతరం కాకినాడ న్యూరోస్టార్ ఆసుపత్రికి తరలించగా అప్పటికే శివరామకృష్ణ మృతిచెందాడని తెలిపారన్నారు. మృతుడు శివరామకృష్ణ స్థానిక అంబేద్కర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో డిప్లొమో ఇసిఇ ఆఖరి సంవత్సరం చదువుతున్నాడని తెలిపారు. మృతుడి అక్క పుదుచ్చేరి ఇంజనీరింగ్ కళాశాలలో చదువుతుందన్నారు. శివరామకృష్ణ మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం మార్చురీకి తరలించి అనంతరం కుటుంబసభ్యులకు అప్పగించారు. విగతజీవిగా పడి ఉన్న కుమారుడి మృతదేహాన్ని చూసి తండ్రి శ్రీనివాస్, తల్లి బేబి బోరున విలపించడం అందరిని కలిచివేసింది. ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ట్రాఫిక్ ఎస్సై శేరు నూకరాజు తెలిపారు. మున్సిపాలిటీ తీరుపై ప్రజలు ఆగ్రహం... యానాం మున్సిపాలిటీ అధికారులు విచ్చలవిడిగా తిరుగుతున్న శునకాల నిరోధానికి ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం వల్లే ఇటువంటి దారుణాలు చోటుచేసుకుంటున్నాయని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేసారు. తక్షణం శునకాల నిరోదానికి చర్యలు తీసుకోవాలని కోరారు. పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థి ఆకస్మికంగా మృతి చెందడంతో పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో శివరామకృష్ణ చిత్రపటానికి



అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు నివాళు లర్పించారు.

# గండేపల్లి జడ్పీటీసి పరిమి మంగతాయారు బాబు టిడిపిలో చేరిక

## -హాజరైన రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు జ్యోతుల నెహ్రూ,జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్

**గండేపల్లి మార్చి 14 (ప్రభాతవార్త):**

గండేపల్లి మండలం ఎన్ టి రాజాపురం కు చెందిన గండేపల్లి జడ్పిటిసి సభ్యులు వైసీపీ నేత పరిమి వెంకట లక్ష్మీ మంగతాయారు,పరిమి బాబు దంపతులు ఆధ్వర్యంలో బిక్కిన గంగాధర్, పరిమిరాజు, సుంకవిల్లి రమేష్ తదితర అనుచరులతో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.ఎన్టీ రాజాపురం చేరుకున్న జ్యోతుల నెహ్రూ, జ్యోతుల నవీన్ కు ఘన స్వాగతం పలికారు.అనంతరం ఎన్టీఆర్ , అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలవేసి అంజలి ఘటించారు.ఈ సందర్భంగా పరిమి బాబు మాట్లాడుతూ అభివృద్ధి ప్రదాత జ్యోతుల నెహ్రూని గెలిపించుకోవడానికి మళ్లీ ఈ పార్టీలో చేరుతున్నానని అన్నారు.నెహ్రూ మాట్లాడుతూ నా మిత్రులందరికీ ఈ మూడు నెలల కాలం నుంచి మళ్లీ నా వద్దకు వస్తున్నారని ఇంకా అనేకమంది రావడానికి సిద్ధంగా ఉన్నారని వారిని కూడా ఆహ్వానించుకోవాలని అన్నారు.విధ్వంసకర పాలన చేస్తున్న జగన్ రెడ్డిని గద్దెదించటానికి టిడిపి, జనసేన, బిజెపి కలిసి పనిచేస్తున్నాయని చంద్రబాబు ఒక నిబద్ధతతో 15 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పని చేశారని,పవన్ కళ్యాణ్ పది సంవత్సరాలగా పేదలకు మంచి జరగాలని ఈ అవినీతి ప్రభుత్వం గద్దె దిగాలని పోరాటం చేస్తున్నారని అన్నారు. తన తండ్రి రాజశేఖర్ రెడ్డి రైతులకు ఉచిత విద్యుత్ ఫైలు మీద సంతకం పెడితే జగన్ రెడ్డి ప్రజా వేదిక కుల్చడానికి సంతకం పెట్టి రాక్షస పరిపాలనకు శ్రీకారం చుట్టాడని టిడిపి పుట్టిందే ప్రజలకు సంక్షేమం అందించడానికి అని కూడు గుడ్డ నీడ నినాదంతో, పేదలకు పింఛన్ పథకంతో రైతులకు 50 రూపాయలకే హాస్పవర్ అందించి సంక్షేమానికి



శ్రీకారం చుట్టారని అన్నారు.ఈ కార్యక్రమంలో కోర్పు లచ్చయ్య దొర, అప్పలరాజు,పోతుల మోహనరావు, తోట గాంధీ, తోట రవి, కోర్పు సాయి తేజ, మారిశెట్టి భద్రం, జాస్తి వసంత్, కొత్త కొండబాబు, కుంచే రాజా, కందుల చిట్టిబాబు, అడబాల ఆంజనేయులు, కంటిపూడి సత్యనారాణ టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# చంద్రబాబు మళ్లీ మోసం....

# వర్మకు అన్యాయం

- తమ నాయకుడు వర్మకు టికెట్ కేటాయించలేదని టిడిపి శ్రేణులు ఆగ్రహం
- పిఠాపురం తెలుగుదేశం పార్టీ లో అంటుకున్న అసంతృప్తి సెగలు ..
- పిఠాపురంలో పోటీ అని పవన్ కళ్యాణ్ వెల్లడి.... టిడిపిలో మొదలైన అలజడి...
- పార్టీ జెండాలను ఫ్లెక్సీలను నిప్పు పెట్టి తగలబెడుతున్న టిడిపి కార్యకర్తలు..
- మూకుమ్మడి రాజీనామాలు చేసేందుకు సిద్ధమవుతున్న టిడిపి కార్యకర్తలు..



**పిఠాపురం, మార్చి 14, ప్రభాతవార్త:**

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు మళ్ళీ మోసం చేసి పిఠాపురం తెలుగుదేశం పార్టీ నాయకుడు, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ శాసనసభ్యులు, పిఠాపురం నియోజకవర్గ ఇంచార్జ్ వర్మకు అన్యాయం చేశారని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు నిరసన చేపట్టారు. గత 20 సంవత్సరాల నుండి తెలుగుదేశం పార్టీని తన భుజాలపై వేసుకొని పార్టీకి అన్ని విధాల అండదండలు అందిస్తూ ముందుకు నడిపిస్తున్న మాజీ శాసనసభ్యులు ఎస్ వి ఎస్ ఎన్ వర్మను కాదని పొత్తులో భాగంగా జనసేన అధినాయకుడు పవన్ కళ్యాణ్ కు పిఠాపురం టికెట్ కేటాయించడంపై తెలుగుదేశం నాయకులు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ మేరకు గురువారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తెలుగుదేశం పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ పార్టీ జెండాలను, బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కరపత్రాలను, పార్టీ క్యాలెండర్ లను నిప్పు పెట్టి తగలబెట్టారు. పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ అధిష్టానాన్ని తప్పుపట్టారు. తమ నాయకులు వర్మకు టికెట్ కేటాయించలేదని టిడిపి సీనియర్ ఆగ్రహం వ్యక్తం దీంతో ఆగక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఉన్న తెలుగుదేశం జెండాలను, బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కరపత్రాలను, పార్టీకి సంబంధించిన క్యాలెండర్లను తగల బెట్టారు. జనసేన తెలుగుదేశం ఉమ్మడి అభ్యర్థులు తొలి జాబితాలో తమ నాయకుడు పేరు రాకపోవడంతో పెద్దగా నిరాశ చెందని టిడిపి శ్రేణులు రెండవ జాబితాలో పిఠాపురం సంబంధించి తమ నాయకుడు పేరు వస్తుందని ఆశగా ఎదురు చూశారు. గురువారం జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆ పార్టీ అధినాయకుడు పవన్ కళ్యాణ్ పిఠాపురం నుండి పోటీ తనేనని స్వయంగా ప్రకటించడంతో ఒక్కసారిగా టిడిపి శ్రేణుల్లో ఆగ్రహావేశాలు కట్టలు తెంచుకుని పార్టీ జెండాలను సైతం తగలబెట్టెందుకు సిద్ధపడి అలజడి సృష్టించారు. ఎంతో కష్టపడి పార్టీ కోసం పనిచేసిన నాయకులను కాదని పొత్తులో భాగంగా జనసేన అధినాయకుడికి కేటాయించడంపై పిఠాపురం టిడిపి వర్గాలలో అసంతృప్తి సెగలు రేపాయి. దీనికోసం పార్టీని వీడేందుకు మూకుమ్మడి రాజీనామాలు చేసేందుకు సిద్ధమయ్యారు.

**బాధ ఉంది...! లేదని అనను...!**

పిఠాపురం తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద జరిగిన పరిణామాలపై మాజీ శాసనసభ్యులు ఎస్వీఎస్ఎన్ వర్మ మాట్లాడుతూ తెలుగుదేశం జనసేన పొత్తులో భాగంగా జనసేన అధినాయకుడు పవన్ కళ్యాణ్ కి పిఠాపురం టికెట్ కేటాయిస్తూ పార్టీ అధిష్ఠానం నిర్ణయం తీసుకుందన్నారు. 20 సంవత్సరాలు తెలుగు దేశం పార్టీకి కుటుంబాన్ని వ్యాపారాల్ని వదులుకొని పిఠాపురం పుట్టిన తను నియోజకవర్గ ప్రజలే తన కుటుంబం అనుకుని కష్టపడి పని చేశానన్నారు. ఓడిపోయిన నాయకులు గెలిచిన నాయకులు పిఠాపురం ప్రజలే తెలుసు కోవాలన్నారు. అదేవిధంగా తనను గుండెల్లో పెట్టుకుని 50వేల గెలిపించిన పిఠాపురం ప్రజల కోసం కసిగా పని చేశానన్నారు. 2019 ఎన్నికలలో ఓడిపోయిన పిఠాపురం నియోజకవర్గం ప్రజల సమస్యలపై అలుపెరుగని కష్టంతో పనిచేశానన్నారు. ప్రతిపక్షంలో ఉండి ప్రజల కష్టాల్లోనూ రైతుల ఇబ్బందుల్లోనూ ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడన్నారు. వర్మ అనే వ్యక్తి కష్టపడే వాడో...? కాదో...? ప్రజలే తెలుసుకోవాలన్నారు. అలాగే తెలుగుదేశం పార్టీకి పవన్ కళ్యాణ్ కి ఎలాంటి సంబంధం లేదని పార్టీ వ్యవహారం కాబట్టి కార్యకర్తలు నాయకులు



అభిమానులు కాస్త సంయమనం పాటించాలని వర్మ కోరారు. అదేవిధంగా పార్టీ నిర్ణయం మేరకు మనసులో బాధ లేదని అనలేని రెండు నెలలుగా మనోవేదనతో ఉన్నానని పార్టీ నిర్ణయాన్ని ఇప్పుడు కాదని నేను అనలేను అన్నారు. పిఠాపురంలో పుట్టి పెరిగిన వాడిని కాబట్టి పిఠాపురం ప్రజలే నా కుటుంబ సభ్యులుగా రాత్రి పగలు అనే తేడా లేకుండా తనతో సహా కష్టపడి పనిచేసిన కార్యకర్తలు, నాయకులు, అభిమానులు, ప్రజలు అభీష్టం మేరకు ముందుకు వెళ్తాను అన్నారు. శుక్రవారం పాత తెలుగుదేశం కార్యాలయంలో పిఠాపురం నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు, అభిమానులు ఏర్పాటు చేసిన సమావేశానికి తనకు ఆహ్వానం అందిందని, సమావేశంలో పాల్గొన్న అనంతరం నిర్ణయం తెలుపుతానన్నారు.


# టీడీపీ-జనసేనలతో అవినీతి, అక్రమ పాలనకు చరమగీతం

## కొత్తపేట గెలుపును అధినేతలకు కానుకగా ఇవ్వడమే లక్ష్యం : బండారు బ్రదర్స్

**రావులపాలెం, మార్చి 14 (ప్రభాతవార్త) :**

వచ్చే ఎన్నికల్లో కొత్తపేట సీటును గెలిపించుకుని తెలుగుదేశం, జనసేన పార్టీల అధినేతలు నారా చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ లకు కానుకగా ఇస్తామని నియోజకవర్గ టీడీపీ,జనసేన పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బండారు సత్యానందరావు, జనసేన పార్టీ ఇన్చార్జి బండారు శ్రీనివాస్ లు ప్రకటించారు. రావులపాలెం టీడీపీ కార్యాలయం వద్ద గురువారం సాయంత్రం టీడీపీ, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తల ఉమ్మడి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ తనని తాను తగ్గించుకున్న వాడు హెచ్చింపబడతాడు అనే బైబిలు లోని మాటను పవన్ కళ్యాణ్ ఎప్పుడూ చెబుతుంటారని, దానినే పాటిస్తూ ఎంత ఒత్తిడి ఉన్నా రాష్ట్ర ప్రయోజనాల కోసం, రాష్ట్ర ప్రజల కోసం ఆయన ఎంత తగ్గితే ప్రజల మనసుల్లో అంతగా హెచ్చింఎ బడుతున్నారన్నారు. ధన బలం, రౌడీయిజం ఉన్న సైకో జగన్ నుంచి రాష్ట్రాన్ని కాపాడాలంటే కృష్ణార్జునుల్లా కలవాల్సిన సమయం వచ్చిందని చంద్రబాబు, పవన్ కళ్యాణ్ కలసి పోరాడదామని నిర్ణయం ప్రకటించిన నాడే టీడీపీ, జనసేన విజయం ఖరారయ్యిందన్నారు. ఆనాటి నుంచే మనకి మంచి రోజులు రాబోతున్నాయన్న ఆనందం ప్రజల కళ్ళల్లో చూసామన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం టీడీపీ, జనసేన అధినేతలు కలిసి వెళ్ళాలని తీసుకున్న నిర్ణయంతో కొత్తపేట నియోజక వర్గంలో కలసి పనిచేసేందుకు ముందుకు వచ్చిన తన సోదరుడు, జనసేన పార్టీ ఇన్చార్జి బండారు శ్రీనివాస్ కు, ఆ పార్టీ శ్రేణులకు అభినందనలు తెలియజేస్తున్నానన్నారు. నేటి వరకూ తాను చెప్పిందే వేదంలా పాటిస్తూ ఏనాడు ఎదురు చెప్పకుండా తన వెంట నడుస్తున్న తెలుగుదేశం పార్టీ శ్రేణులకు జీవితాంతం రుణపడి ఉంటానన్నారు. వైసీపీని గద్దె దించేందుకు చేస్తున్న యుద్ధంలో మేము సైతం అంటూ ముందుకొచ్చిన జనసేన పార్టీ శ్రేణుల గౌరవం ఏ మాత్రం తగ్గకుండా, గ్రామాల్లో వారికి ప్రాధాన్యత ఇస్తూ కలసి మెలసి పని చేయాలని టీడీపీ శ్రేణులను కోరారు. రాష్ట్రంలో ఉన్న అవినీతి, అరాచక జగన్ పాలనకు, కొత్తపేటలో సాగుతున్న ఎమ్మెల్యే జగ్గిరెడ్డి అవినీతి, అరాచక, భూకబ్జాల, అక్రమ ఇసుక త్రవ్వకాల, అక్రమ మట్టి త్రవ్వకాల పాలనకు చరమగీతం పాడటమే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. తనను పెద్దాయన అంటూ ఎంత గౌరవంగా చూసుకున్నారో తన తమ్ముడు శ్రీనివాస్ ని కూడా అంతే గౌరవంగా చూసుకోవాలని కోరారు. అంతా కలసి పోరాడి, కష్టపడి పనిచేసి కొత్తపేటలో విజయ ఢంకా మోగించి చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లకు కానుకగా ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఇక నుంచి తెలుగుదేశం, జనసేన పార్టీ శ్రేణులంతా తనకు ఒకే కుటుంబ సభ్యులన్నారు. తాను ఈ స్థాయికి ఎదగడానికి తన వెనుక ఉన్న తెలుగుదేశం కుటుంబ సభ్యులు ఒక కన్ను అయితే%ా%ఇక నుంచి మరో మెట్టు ఎక్కించడానికి వచ్చిన జనసేన కుటుంబ సభ్యులు మరో కన్ను అన్నారు. జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి బండారు శ్రీనివాస్ మాట్లాడుతూ జనసేనాని పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తన సోదరుడు సత్యానందరావు గెలుపుకు కృషి చేస్తానన్నారు. ప్రతి కుటుంబంలో చిన్న చిన్న గొడవలు, పట్టింపులు సాధారణంగా ఉంటాయని, అలాగే





ఇరు పార్టీల మధ్య చిన్న చిన్న విభేదాలు ఉన్నా అవన్నీ పక్కన పెట్టి మనమంతా కలసి విజయానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన పార్టీల ముఖ్య నాయకులు, కార్యకర్తలు తెలుగు మహిళలు, వీర మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విజయోత్సవ సభను తలపించిన కోరుకొండలో ఆత్మీయ సమావేశం.

## -టిడిపి,జనసేన, బిజెపి కలయిక ప్రభంజనం తథ్యం - బత్తుల బొడ్డు

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో మార్చి 14 (ప్రభాతవార్త):**






వైసిపి విముక్త ఆంధ్రప్రదేశ్ కోసం, రాష్ట్ర ప్రజల భవిష్యత్తు కోసం జనసేన టిడిపి బిజెపి శ్రేణులు సమిష్టిగా, సంఘటితంగా పని చేయాల్సిన ఆవశ్యకతను రాజానగరం నియోజకవర్గ టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి బత్తుల బలరామకృష్ణ వివరించారు.ఆంధ్రప్రదేశ్ సుభిక్షంగా ఉండాలంటే ఈ అరాచక వైసిపి ప్రభుత్వం పోవాలి. లో రాష్ట్ర భవిష్యత్తు కోసమే పవన్ కళ్యాణ్, చంద్రబాబు నాయుడు, బిజెపి సరైన సమయంలో పొత్తు పెట్టుకున్నారని, బిజెపి, టిడిపి సీనియర్ నేతలు గౌరవిస్తూవారి సూచనలు, సలహాలు పాటిస్తూ రాజానగరం నియోజకవర్గంలో అవినీతి, అరాచక, దుర్మార్గపు పాలన చేస్తూ కోట్లాది రూపాయలు అక్రమార్జనతో, అధికారం మదంతో తనపై ఎన్నో అసత్యపు ప్రసారాలను చేస్తున్న వైసీపీ నాయకులను తరిమి కొట్టి రాజానగరం నియోజకవర్గ సంపదను రక్షించుకుందాం, అన్ని కులాల మతాల వర్గాల ప్రజలకు సుపరిపాలనతొ సమన్యాయం చేద్దాం. ఎన్నికల సమయం తక్కువ ఉన్నందున అందరూ మరింతగా కసిగా, కష్టపడాలని ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి "బత్తుల"పిలుపునిచ్చారు.రాజానగరం నియోజకవర్గం, కోరుకొండలో ద్వారకామాయి ఫంక్షన్ హాల్లో రానున్న ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహం అలానే టిడిపి శ్రేణులతో సమన్వయం, వారిని గౌరవిస్తూ, పొత్తు ధర్మాన్ని పాటిస్తూ జన శ్రేణులకు దశదిశా నిర్దేశం చేయడానికి జనసేన తెలుగుదేశం ఉమ్మడి పార్టీల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆత్మీయ సమావేశం నియోజకవర్గ నలుమూలల నుండి సీనియర్ నాయకులు, జనసైనికులు, కార్యకర్తలు, వీర మహిళలు భారీగా తరలి వచ్చారు.ఈ సందర్భంగా టిడిపి ఇన్చార్జి బొడ్డు వెంకట రమణ చౌదరి ఇచ్చిన ప్రసంగం అందరినీ ఆకట్టుకుంది.ఈ కార్యక్రమంలో టిడిపి జనసేన బిజెపి నేతలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వాలంటీర్లు ఈ.సీ నిబంధనలు ఉల్లంఘిస్తే ఇంటికే!

## నిఘా పెట్టిన ప్రతిపక్ష కూటమి

## రాష్ట్ర టిడిపి ఎస్సీ సెల్ కార్యదర్శి గునుపే భరత్

**గోకవరం మర్చి 14 ప్రభాత వార్త**



వాలంటరీ ఈ సీ నిబంధనలు ఉల్లంగిస్తే ఇంటికి ఓటమి భయంతోనే వైఎస్ఆర్సిపి వాలంటీర్లకు గిఫ్ట్, నగదు ఆఫర్లు! వాలంటీర్లు యధావిధిగా తమ ఉద్యోగాలలో కొనసాగుతారు.కొందరు వాలంటీర్లు వైఎస్ఆర్సిపి ప్రభుత్వంనకు అనుకూలంగా, ప్రతిపక్షానికి వ్యతిరేకంగా మాట్లాడుతూ.మేము తలచుకుంటే ఏమైనా చేస్తామని, మళ్లీ వైఎస్ఆర్సిపిని గెలిపించి రిటర్న్ గిఫ్ట్ ఇస్తామని అంటున్నారు. వాలంటీర్లు ప్రజల సొమ్ముతో జీతం తీసుకుని వైఎస్ఆర్సిపి ప్రజాప్రతినిధులకు ఎన్నికల ప్రచారం చేస్తూ కనబడితే వారు ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించినట్లే. అలాంటి వాలంటీర్లను ఎట్టి పరిస్థితులలోనూ విడిచిపెట్టమని , నిబంధనలకు విరుద్ధంగా ఎన్నికలు ప్రచారంలో పాల్గొనే వాలంటీర్లను ఫోటోలు తీసి వాట్స్అప్లో ఫిర్యాదు చేయమని సాక్షాతు కలెక్టర్ ఆదేశాలు జారీ చేయడం జరిగినది. కనుక వాలంటీర్లు చట్టప్రకారం విధుల నిర్వర్తించాలని తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమితో కొత్త ప్రభుత్వం రావడం ఖాయమని , వాలంటరీ వ్యవస్థలను చంద్రబాబు నాయుడు ,పవన్ కళ్యాణ్ రద్దు చేస్తారని వైసీపీ ప్రభుత్వం చేస్తున్న దుష్ప్రచారాన్ని నమ్మొద్దని, వాలంటీర్లు మరింత మెరుగైన జీతాలతో కొనసాగుతారని చంద్రబాబు మొన్న జరిగిన మీటింగ్లో చెప్పారని భరత్ అన్నారు. ఉన్నత చదువులు చదివి ఈ ప్రభుత్వం ఇచ్చే అరకొర జీతంతో వెట్టిచాకరి చేస్తూ.మీకు తెలియకుండానే పాతాళ లోకంలో మునిగిపోతున్నారు. ఈ ప్రభుత్వం ఇచ్చే జీతాలతో కుటుంబ పోషణ కష్టంగా ఉండి అందరిలాగే మీరు కూడా జీతాలు పెంచమని బందుకు, ధర్నాకు సిద్ధపడితే ఈ వైసీపీ ప్రభుత్వం మీరు ఉద్యోగులు కాదని ధర్నాలు చేసిన బందులు చేసిన మిమ్మల్ని పీకేస్తామంటే భయపడి మీరు విరమించుకున్నారు. చచ్చేంత వరకు పాలేరు పనిచేస్తూ కొనసాగుతారా ? అరకొర జీతంతో వాలంటీర్లు కుటుంబాన్ని ఎలా నెట్టుకొస్తారని , మీకు మెరుగైన జీతభత్యాలు కావాలంటే రేపు రాబోయే కొత్త ప్రభుత్వం మీ ఆసలు నెరవేర్చుతాదని మీరు విధులు ఉల్లంఘించి నేలవిడిచి సాము చేయరాదని భరత్ కోరారు. మీ పరిధి దాటి ఏమైనా చేసిన ఇబ్బందులు పడతారని విషయం అర్థం చేసుకుని న్యాయబద్ధంగా సహకరించగలరని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి గునిపే భరత్ కోరారు.

# ఘనంగా ఆదిత్య ఐన్ స్టీన్ 145వ జన్మదిన వేడుకలు

**గండేపల్లి మార్చి 14 (ప్రభాతవార్త):**

గండేపల్లి మండలం సూరంపాలెం లోని ఆదిత్య పాలిటెక్నిక్ కళాశాల లో గ్రంథాలయ విభాగం ఆధ్వర్యంలో ఆల్బర్ట్ ఐన్ స్టీన్ 145 వ జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఐన్ స్టీన్ చిత్రపటానికి పూలమాల వేసి పుష్పాంజలి ఘటించారు.ఆయన యొక్క జీవిత విశేషాలు,గొప్పతనం గురించి,సాధించిన అవార్డులు గురించి ప్రిన్సిపాల్ ఎస్.టి.వి.ఎస్.కుమార్ విద్యార్థులకు వివరించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఇందులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు.ఈ కార్యక్రమానికి కళాశాల డీన్ ఏ.వి. మాధవరావు,గ్రంథాలయ అధికారి రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.



# ఆదిత్య ఇంజనీరింగ్ కాలేజీ నేపాల్ విద్యార్థుల కోడింగ్ ప్రతిభ

**గండేపల్లి మార్చి 14 (ప్రభాత వార్త):**

గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల సి.ఎస్. సి విభాగంలో రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు పుస్పెంద్ర బిరాజీ,సంజయ్ దాస్ నేపాల్ లోని లో గ్రీన్ ల్యాండ్ ఇంటర్నేషనల్ కాలేజీ లో నిర్వహించిన టెక్నికల్ పోటీలో బెస్ట్ వెబ్ డెవలప్మెంట్ అవార్డు ని కైవసం చేసుకుని అక్షరాల ఆరు వేల రూపాయల నగదు బహుమతి ని సొంతం చేసుకున్నారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ యం. శ్రీనివాస రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా డీన్ అకాడమిక్స్ డాక్టర్ ఎస్. రమా శ్రీ విభాగాధిపతి డా. ఏ. వానతి, సి. ఎస్. సి విభాగానికి చెందిన అధ్యాపకులు విజేతలుగా నిలిచిన ఇద్దరు విద్యార్థులను అభినందించారు.వీరిరువురు నేపాల్ నుండి వచ్చి ఇక్కడ చదువుకుంటూ ఇంతటి ప్రతిభ కనబరిచారని అభినంధించి భవిష్యత్తులో మరిన్నో పోటీలలో పాల్గొని కళాశాల కీర్తి ప్రతిష్ట లు మరింత పెంచాలని ఆకాంక్షించారు.



# విద్యుత్ మొండి బకాయిలను సత్వరం వసూలు చేయాలి

**జగ్గంపేట గండేపల్లి మార్చి 14 (ప్రభాతవార్త):**

విద్యుత్ మొండి బకాయిలను సత్వరం వసూలు చెయ్యాలని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఏపీ, ఈపీ,డీసీఎల్ ఎస్.ఈ టివిఎస్.ఎన్ మూర్తి, సీనియర్ ఎకౌంటు ఆఫీసర్ ఆదినారాయణరావు అన్నారు. గురువారం జగ్గంపేట ఎలక్ట్రికల్ డి ఈ కార్యాలయంలో డి ఈ కే రత్నాలరావు ఆధ్వర్యంలో జగ్గంపేట డివిజన్ పరిధిలోని తుని, ప్రత్తిపాడు, జగ్గంపేట సబ్ డివిజన్ల పరిధిలో ఏడిఈ, ఏఈ, అకౌంట్ అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ ఈ మూర్తి మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని 11 మండలాల్లో ఈ ఆర్థిక సంవత్సరానికి 8 కోట్ల బకాయిలు ఉండగా ఇప్పటివరకు మొత్తం 88 కోట్లు మొండి బకాయిలు ఉన్నాయన్నారు. వాటి వసూళ్లకు సత్వరం చర్యలు చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు. లేనిపక్షంలో విజిలెన్స్ దాడుల ద్వారా రికవరీ చేపట్టడం జరుగుతుందన్నారు.



## స్థానిక సూరంపాలెం ప్రగతి ఇంజనీరింగ్ కళాశాల

## మెడికల్ అండ్ ఫస్ట్-ఎయిడ్ కమిటీ వారి ఆధ్వర్యంలో

# ప్రగతిలో "ప్రపంచ కిడ్నీ దినోత్సవం"

**గండేపల్లి మార్చి 14 (ప్రభాతవార్త):**

"ప్రపంచ కిడ్నీ దినోత్సవం" సందర్భంగా అవగాహనా సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ సీ హెచ్ సరోజిని క్యాంపస్ డాక్టర్ చే అవగాహనా సదస్సు నిర్వహించామని కళాశాల చైర్మన్ డాక్టర్ పరుచూరి కృష్ణారావు తెలిపారు.ఈ సదర్భంగా డాక్టర్ సీ హెచ్ సరోజిని మాట్లాడుతూ కిడ్నీల పనితీరు సక్రమంగా పనిచేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని వాటి కొరకు తగినంత నీరు తీసుకోవాలని, జంక్ ఫుడ్స్ కి,డీప్ ఫ్రై లకి దూరంగా ఉండాలని అవసరానికి మించి మందుల వాడకాన్ని నిరోధించాలని విద్యార్థిని, విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఎమ్.వి. హరనాధ్ బాబు,వైస్ ప్రెసిడెంట్ ఎమ్. సతీష్, ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సత్యనారాయణ,వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి. నరేష్ వివిధ విభాగాధిపతులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు క్లబ్ మెంబర్లు పాల్గొన్నారు.




# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

**యానాం, మార్చి14, ప్రభాత వార్త:**


యానాం నియోజకవర్గం యానాం సైబర్ క్రైమ్, ఆర్థిక అక్షరాస్యత, రహదారి భద్రత-ట్రాఫిక్ నిబంధనలు అంశాలపై స్థానిక డాక్టర్ ఎస్.ఆర్.కె.ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు.కళాశాలలో చేపట్టిన ఎన్.ఎస్.ఎస్.ప్రత్యేక శిబిరంలో భాగంగా ఈ సదస్సు నిర్వహించారు.ఈ సదస్సులో బ్యాంకు ఆఫ్ మహారాష్ట్ర సీనియర్ మేనేజర్ వి.వి.ఎస్.రామ్,అలాగే యానాం బ్రాంచి మేనేజర్ జి సుధాకర్ లు మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు. సైబర్ నేరాలకు సంబంధించి పలు అంశాలను సదస్సు లో వివరించారు. సైబర్ నేరాల ఉచ్చులో పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. రెండవ సెషన్లో రోడ్డు భద్రత , ట్రాఫిక్ నిబంధనలపై యానాం ట్రాఫిక్ ఎస్.ఐ.నూకరాజు అవగాహన కల్పించారు.రోడ్డు నిబంధనలు ఖచ్చితంగా పాటిస్తే చాలా వరకు ప్రమాదాలను అరికట్టవచ్చని తెలిపారు.ముమ్మిడివరం డిప్యూటీ డెంటల్ సివిల్ సర్జన్ డాక్టర్ డయానా ఆధ్వర్యంలో దంత పరీక్షలు నిర్వహించారు.కళాశాలలోని దాదాపు 50 మంది విద్యార్థులు, అధ్యాపకులు దంతాల చికిత్సకు పేర్లు నమోదు చేసుకున్నారు. అనంతరం వారికి దంత పరీక్షలు చేశారు.ఎన్.ఎస్.ఎస్.ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ సి.హెచ్.నరేష్, ఎస్.శ్రీనివాస్ కార్యక్రమాలను పర్యవేక్షించారు.వలంటీర్లువిద్యార్థులు, పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు.



# నేటి నుంచి ఆత్రేయపురం శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు.

## - ఆలయ వ్యవస్థాపక చైర్మన్ పాతపాటి వెంకట సత్యనారాయణ రాజు ( రమణ రాజు)

**ఆత్రేయపురం, మార్చి 14( ప్రభాత వార్త )**



ఆత్రేయపురంలో వేంచేసి ఉన్న శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి వారి నవమ వార్షిక బ్రహ్మోత్సవాలు శుక్రవారం నుంచి మార్చి నెల 19 వరకు అత్యంత వైభవంగా నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ వ్యవస్థాపక చైర్మన్ పాతపాటి వెంకట సత్యనారాయణ రాజు ( రమణ రాజు)తెలిపారు. నేటి నుంచి5 రోజులు పాటు బ్రహ్మోత్సవాలను వైఖానస ఆగమ శాస్త్ర ప్రకారం శ్రీమాన్ ఖండవిల్లి సూర్యనారాయణ ఆచార్యులు ( రమణ బాబు ), సుదర్శనం సూర్య పురుషోత్తమ సత్యసాయి వేద పండితుల పర్యవేక్షణలో ఆలయ అర్చకులు వాడపల్లి పవన్ దీక్షితులు, కుమార్, బృందం సభ్యులునిర్వహిస్తారు.ఈ కార్యక్రమాలలో పాతపాటి వెంకట సత్యనారాయణ రాజు ( రమణ రాజు)దంపతులు, సోదరులు నాగరాజు( సర్రాజు ), రామాంజనేయ రాజు దంపతులు, శ్రీ వెంకట సత్య రాజ్యలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్, భక్తులు ఆత్రేయపురం గ్రామ ప్రజలు పాల్గొంటారు. ఈ ఆలయాన్ని వీరు కోట్లాది రూపాయలు సొంత నిధులతో నిర్మించడంతోపాటు, ప్రతి సంవత్సరంబ్రహ్మోత్సవాలను క్రమం తప్పకుండా, సంవత్సరం పొడవునా తిరుమల తిరుపతి ఆలయంలో జరిగే ప్రతి పూజా కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహిస్తూ, భక్తులకు తీర్థప్రసాదాలు అందజేస్తూ వ్యయ ప్రయాసలు గూర్చి ఉత్సవాలను నిర్వహించడం విశేషం. ఈ ప్రాంతంలో ఈ ఆలయం భక్తులను విశేషంగా అలరిస్తోంది. ఆత్రేయపురం గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడానికి ఈ ఆలయం ఎంతగానో తోడ్పడుతుంది. మొదటి రోజు ఉత్సవాలలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రభుత్వ విప్, పియుసి చైర్మన్, కొత్తపేట ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి, నియోజకవర్గ ప్రముఖులు పాల్గొంటున్నారు.



# జెసి ఐ అమలాపురం నూతన అధ్యక్షుడిగా ఆకొండి

**అమలాపురం టౌన్, మార్చి 14 ప్రభాతవార్త.**

జెసి ఐ అమలాపురం నూతన అధ్యక్షుడిగా ఆకొండి చాణక్య గురువారం ప్రమాణ స్వీకారం చేసారు. స్థానిక బూపయ్య అగ్రహారం లో కల ఎఎస్ఎన్ మహిళా కళాశాల లో అధ్యక్షురాలు గుబ్బల సౌమ్య ప్రమాణస్వీకారం చేయించారు. ముఖ్య అతిథిగా జెసి ఐ రాష్ట్ర అధ్యక్షులు కె.క్రిష్ణ భాస్కర్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు డాక్టర్ అనుచూరి ప్రియాంక,చార్టర్ ప్రెసిడెంట్ మాకిరెడ్డి వి.ఎన్.ఎస్.పూర్ణిమ, ఎ ఎస్ ఎన్ కాలేజ్ ప్రిన్సిపాల్ వి.హెచ్.వి.కిషోర్ కుమార్, ఎ.నలిని కుమార్,ఆకొండి పవన్ తదితరులు పాల్గొన్నారు.



# కన్నబాబు గెలుపు కోసం క్రైస్తవ సంఘాలు ప్రత్యేక ప్రార్థనలు

## : కన్నబాబు విజయం తథ్యం వైసిపి నేత పుల్ల చందు

**కాకినాడ రూరల్,మార్చి14(ప్రభాతవార్త):**

రూరల్ మండలం సర్పవరం గ్రామంలోని వైసిపి నాయకులు పుల్ల చందు ఆధ్వర్యంలోకాకినాడ జిల్లా క్రిస్టియన్ మైనార్టీ అధ్యక్షులు డి జాషువా అధ్యక్షతన రూరల్ నియోజకవర్గం క్రైస్తవ సంఘాల సంఘ డేవిడ్ లివింగ్ స్టన్ చర్చిలో స్థానిక ఎమ్మెల్యే కన్నబాబు గెలుపు కోసం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సమావేశంలో క్రైస్తవ సంఘ దైవజనులు మాట్లాడుతూ పనిచేసే నాయకులను గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వైసీపీ నేత పుల్ల చందు మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికలలో ఎమ్మెల్యే గా కన్నబాబు, పార్లమెంట్ అభ్యర్థిగా చలమలశెట్టి సునీల్ ల విజయం తథ్యమని, ప్రజలందరూ సీఎం జగన్ పక్షాన ఉన్నారన్నారు. సీఎం జగన్ చేపట్టిన సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలే పార్టీని తిరిగి మళ్లీ అధికారంలోకి తీసుకువస్తాయని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పుల్ల చక్రధర్, సంఘ కాపరులు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.



Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, Editor : Damerla Sai Baba, Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# కల్తీ లపై చైతన్య ప్రజలను పర్చాలి

**అమలాపురం,మార్చి14,ప్రభాతవార్త**

అంతర్జాతీయ వినియోగదారులు దినోత్సవం సందర్భంగా అమలాపురం లోని జనవిజ్ఞాన వేదిక కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈకార్యక్రమానికి అధ్యక్షత వహించిన కోకోఫెడ్ చైర్మన్ అరిగెల బలరామూర్తి, మాట్లాడుతూ వినియోగదారుల హక్కుల కోసం,రక్షణ కోసం అనేక ఉద్యమాలు జరిగాయని చివరకు చట్టం అమలులోకి తీసుకురావడం జరిగిందని చెప్పారు.ఫిర్యాదుల పరిష్కారం కోసం కోనసీమ కంజ్యూమర్స్ ఫెడరేషను ఫోరం ఏర్పడిందని,ఈ సందర్భంగా వినియోగదారులు సంఘటితమై వారి హక్కులసాధనకై ఉద్యమించి పోరాడి సాధించుకోవాలని పిలుపు నిచ్చారు.ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంఎల్సీ కుడిపూడి సూర్యనారాయణ రావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఏదోరకంగా వినియోగదారుడేనని, కృత్రిమమైన తయారీ తనం వలన వినియోగదారుడు కల్తీలకు గురౌతున్నారన్నారు.కల్తీలపై ప్రజలకు అవగాహన సరిగా ఉండకపోవటం వల్ల జరిగే నష్టం ఎక్కువగా ఉంటుందని,కావున యువత విద్యార్థులకు అవగాహన కల్పిస్తే ముందు తరాలు జాగ్రత్త పడతారన్నారు.మరో ముఖ్య అతిథి చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కలవకొలను తాతాజీ మాట్లాడుతూ చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడిగా ఉన్నప్పటికీ తాను ఓనర్స్ తరపున కాకుండా వినియోగదారుల తరఫున పోరాడుతానని,తన గళం విప్పుతానని, న్యాయపరంగా పోరాడి వారికి కలిగిన నష్టాన్ని భర్తీ చేయటానికి ముందు ఉంటానని చెప్పారు.అసిస్టెంట్ కంట్రోలర్ ఏపీ లీగల్ మెట్రాలజీ కె రాజేష్ మాట్లాడుతూ వినియోగదారులకు జరిగే అన్యాయాల పై టోల్ ఫ్రీ నెంబర్ 1967 నకు ఫిర్యాదు చేయవచ్చునన్నారు.ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ డి ఈ కే రవికుమార్ మాట్లాడుతూ మీటర్ రీడింగ్ లోని హెచ్చుతగ్గులో అధిక మొత్తంలో రీడింగ్ వంటివి తనదృష్టికి తీసుకు వస్తే తగు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు డా.ఇ.ఆర్. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ డిజిటల్ ప్రపంచంలో జనరేటివ్ కృత్రిమ మేధ ఒక విప్లవాన్ని సృష్టిస్తుందన్నారు.ఈ కార్యక్రమం లో మాకిరెడ్డి పూర్ణిమ, బివివి సత్యనారాయణ,యాళ్ల రాజేష్, బొడ్డు రామకృష్ణ, కంకిపాటి వీరబాబు,ఎం ప్రవీణ్,వై పవన్ కుమార్,మంచిగంటి చిన్ని వినియోగదారులు హాజరయ్యారు.




# వైఎస్ఆర్సిపి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు గెలవాలని సర్పంచ్ పాదయాత్ర

**రౌతులపూడి, మార్చి 14( ప్రభాతవార్త ):**

రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్ఆర్ సీపీ నుంచి పోటీ చేయబోతున్న కాకినాడ పార్లమెంటు అభ్యర్థి చలమల శెట్టి సునీల్, ప్రత్తిపాడు నియోజకవర్గ అభ్యర్థి వరుపుల సుబ్బారావు విజయం సాధించాలని మండలంలోని గుమ్మరేగుల సర్పంచ్ రాపర్తి రామకృష్ణ తన అనుసరులతో స్వగ్రామం నుండి చేబ్రోలు సత్తమ్మ తల్లి గుడి వరకు 25 కిలోమీటర్లు పాదయాత్ర చేపట్టారు. మండుటెండలో పాదయాత్ర చేసి తన మొక్కును చెల్లించుకున్నారు. భారీ జన సందోహంతో పాదయాత్రనిర్వహించారు. గుమ్మరేగులజంక్షన్ వద్ద అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అదేవిధంగా దారి పొడవునా ఉన్న దేవాలయాల్లో టెంకాయలు కొట్టారు. అంబేద్కర్, వైఎస్ఆర్ విగ్రహాలకు పూలమాల వేశారు. నియోజకవర్గ ఇంచార్జి వరుపుల సుబ్బారావు, శంకవరం ఎంపీపీ పర్వత రాజు బాబు, డిసిసిబి డైరెక్టర్ పులి మధు, వైస్ ఎంపీపీ సూ రెడ్డి సాయి, వాసిరెడ్డి శోభన్ బాబు కృష్ణ తదితరులు ఆయనకు సంఘీభావంతెలిపారు.



# గీతాంజలి మృతికి కారకులను కఠినంగా శిక్షించాలి..

**అంబాజీపేట,మార్చి 14, ప్రభాతవార్త..**

తెనాలికి చెందిన గీతాంజలి మృతికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, జెడ్పీటీసీ బూడిదవరలక్ష్మిలు అన్నారు. వైఎస్సార్సీపీ మండల శాఖ అధ్యక్షుడు విత్తనాల ఇంద్రశేఖర్ ఆధ్వర్యంలో గీతాంజలి ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ గురువారం రాత్రి స్థానిక నాలుగు రోడ్ల సెంటర్లో కొవ్వొత్తుల ప్రదర్శననిర్వహించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ మానవ మృగాల్లా టీడీపీ, జనసేనసోషల్ మీడియా సభ్యులు వ్యవహరించడం వల్లే గీతాంజలి నిండు ప్రాణం బలైందన్నారు.గీతాంజలి మృతితో నేర స్వభావంతో వ్యవహరించిన ప్రతీ ఒక్కరిపై కఠిన చర్యలుతీసుకోవాలన్నారు. గీతాంజలి మరణానికి కారణమైన టీడీపీ, జనసేన సోషల్

మీడియా నేతలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలోసొసైటీ త్రీ సభ్య కమిటీ చైర్ పర్సన్ దొమ్మేటి సత్యమోహన్,సర్పంచ్ కోట బేబిరాణి,ఎంపీటీసీలమండల సమాఖ్య అధ్యక్షుడు ముత్తాబత్తుల ప్రశాంత్, నాయకులు పేరి శ్రీనివాస్, సూదాబత్తుల రాము, కుసుమ వరలక్ష్మి,మట్టపర్తి హరి,చిట్టూరి రాధాభాయ్, అప్పన శ్రీను, రాయుడు కృష్ణమహేష్, కుసుమ శ్రీనివాస్,పితాని కాళీ, వాసంశెట్టి వెంకన్న, వాసర్ల మరిడి, కుడిపూడి సతీష్ తదితరులు పాల్గొన్నారు.




# మద్యం పాలసీని దోపిడీ పాలసీగా మార్చిన వైసిపి ప్రభుత్వం..

## కాంగ్రెస్ పార్టీ ఏపీ వర్కింగ్ ప్రెసిడెంట్ గౌతమ్..

**అంబాజీపేట, మార్చి 14, ప్రభాతవార్త..**

ఏపీలో మద్యం పాలసీని దోపిడీ పాలసీగా వైసిపి ప్రభుత్వం మార్చుకొందని, మద్యంను పూర్తిగా మాఫీ చేసిన తర్వాతే ఎన్నికలకు వెళతానని హామీనిచ్చిన సీఎం జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు ఏం సమాధానం చెబుతారని ఏపీ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతమ్ ప్రశ్నించారు. అంబాజీపేట కుమ్మరిపాలెంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ ప్రధాన కార్యదర్శి ఆదుర్తి నారాయణమూర్తి స్వగృహంలో విలేకరుల సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా గౌతమ్ మాట్లాడుతూ బాపూజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని, గ్రామ సచివాలయ, వాలంటరీ వ్యవస్థల ద్వారా సమాంతర పాలన సాగిస్తూ, పంచాయతీలకు చెందిన సుమారు రూ. 8 వేల కోట్లను దారి మళ్లించిందన్నారు. పంచాయతీలో నిధులు లేక గ్రామాలు కంపు కొట్టుకుపోతున్నాయని ఆరోపించారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక విద్యావంతులైన యువత, కార్మిక వర్గాలు ఇతర రాష్ట్రాలకు వలసలు పోతున్నారని, ఆదాయ మార్గాలను కనుగొనలేక వైసీపీ ప్రభుత్వం చతికిల పడిందన్నారు. దీంతో ఉద్యోగులకు సకాలంలో జీతాలు కూడా చెల్లించలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండి వేరుపడిన ఏపీ 10 ఏళ్ల కాలానికి ఇప్పటివరకు రూ.12 లక్షల కోట్ల అప్పులకు చేరుకుందని, ఐదేళ్ల వైసిపి ప్రభుత్వం రూ.8 లక్షల కోట్లు అప్పు చేసిందన్నారు. వైసిపిని మరోసారి గెలిపిస్తే రాష్ట్రంలో కటిక చీకటి రాజ్యమేలుతుందన్నారు. ఏపీకి తీరని అన్యాయం చేసిన భారతీయ జనతా పార్టీతో తెలుగుదేశం,జనసేన పార్టీలు పొత్తు పెట్టుకోవడం దారుణమన్నారు. బలహీన,మధ్యతరగతి వర్గాలకు వ్యతిరేకంగా,



పెట్టుబడుదారులకు అనుకూలంగా పాలన సాగిస్తున్న కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు సుమారు రూ.20 లక్షల కోట్ల రుణమాఫీ చేసిందన్నారు. ఏపీకి ఇండియా కూటమి భరోసాగా నిలుస్తుందని, కేంద్రంలో ఇండియా కూటమి అధికారంలో చేపడితే ఏపీకి పదేళ్లు ప్రత్యేక హోదా కల్పిస్తామన్నారు. రాబోయే ఎన్నికల్లో ఇటు రాష్ట్రంలోనూ, అటు కేంద్రంలోనూ కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరించాలని జంగా గౌతమ్ కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు ఎండి ఆరిఫ్, మాచవరపు శివన్నారాయణ, పార్టీ మండల శాఖ అధ్యక్షుడు నెల్లి వెంకటరమణ, ములపర్తి మోహన్రావు, ఎండి. ఇస్మాయిల్, నెల్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# సత్యప్రభ ను టీడీపీ అభ్యర్థిగా ప్రకటించడంతో టిడిపి శ్రేణుల్లో సంబరాలు

## కత్తిపూడిలో భారీ బాణసంచా తో ఘన స్వాగతం - సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దర్శించుకుని సత్య ప్రభ

**శంఖవరం మార్చి 14 ప్రభాతవార్త**

రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రతిపాడు నియోజకవర్గ%శీ% నుండి టిడిపి జనసేన ఉమ్మడి అభ్యర్థిగా వరుపుల సత్య ప్రభను ప్రకటించడంతో మండలంలోని టిడిపి శ్రేణులు భారీ ఎత్తున సంబరాలు చేపట్టారు. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు మంగళగిరిలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో గురువారం రెండో జాబితాను విడుదల చేస్తూ 34 నియోజకవర్గాలలో బరిలో నిలిచే అభ్యర్థులను ప్రకటించారు. ఈ జాబితాలో 5వ పేరుగా ప్రత్తిపాడు నియోజకవర్గం నుండి వరుపుల సత్యప్రభ పేరు రావడంతో టిడిపి శ్రేణుల్లో ఆనందోత్సాహాలతోపాటు సత్యప్రభకు శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. సత్యప్రభ శంఖవరంలో ఉన్న సమయంలో చంద్రబాబు ప్రత్తిపాడు నుండి ఆమెపేరు ప్రకటించడంతో స్థానికంగా ప్రసిద్ధి చెందిన సుబ్రహ్మణ్యేశ్వరస్వామి వారి ఆలయానికి చేరుకుని, స్వామి, అమ్మవార్లను దర్శించారు. ఈ సంధర్భంగా సత్యప్రభ మాట్లాడుతూ పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు, యనమల రామకృష్ణుడు, పలువురు పెద్దల సూచనలు, ఆశీస్సులతో తనకు ప్రత్తిపాడు టిడిపి టిక్కెట్ కేటాయించారని, వారి లక్ష్యాలకు అనుగుణంగా పార్టీ శ్రేణులను సమన్వయం చేసుకుంటూ ప్రచారం చేసి, పార్టీ మేనిఫెస్టో ప్రజల ముగింటకు తీసుకెళ్ళి విజయం సాధిస్తానన్నారు. తన భర్త దివంగత నేత వరుపుల రాజా ఆశయ సాధన కోసమే తాను రాజకీయాల్లోకి అడుగుపెట్టానని, ఆయన జీవిన విధానమే ప్రజలతో కలిసి నడవడం, వారి కష్ట, సుఖాల్లో పాలు పంచుకోవడమన్నారు. ప్రత్తిపాడులో టిడిపి విజయకేతనం ఎగురవేయడం తధ్యమన్నారు. పార్టీ సీనియర్ నేత పర్వత సురేష్ మాట్లాడుతూ ప్రత్తిపాడు నియోజకవర్గ కార్యకర్తలు, ప్రజలు ఎన్నాళ్ళగానో ఎదురుచూస్తున్న తరుణం ఆసన్నమైనదని, దివంగత నేత వరుపుల రాజా లేని లోటును సత్యప్రభ భర్తీ చేస్తారని, ప్రజలు పూర్తి



సహకారం అందించి, సైకిల్ గుర్తుకు ఓట్లు వేసి సత్యప్రభ రాజాను గెలిపించాలన్నారు. అనంతరం కత్తిపూడి చేరుకున్న సత్యప్రభకు జాతీయ రహదారిపై రాష్ట్ర టిఎన్టీయుసి ఉపాధ్యక్షుడు వెన్నా శివ ఆధ్వర్యంలో భారీ ఎత్తున కార్యకర్తలు చేరుకుని సత్యప్రభకు ఘన స్వాగతం పలికి, పూల మాలలతో ముంచెత్తారు. భారీ ఎత్తున బాణ సంచాకాల్చారు.అనంతరం పలువురు ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నేత యేళ్ల జగదీష్ , గాబు కృష్ణ,సాధనల లక్ష్మి బాబు, కంచి బోయిన శ్రీను, దేశ లంక వెంకటరమణ, కంద గోవిందు, గాబుశివ, మచ్చ గంగరాజు ,జ్యోతుల శివ, జనసేన నాయకుడు కరణం సుబ్రమణ్యం, కోయ్యా రమణ, కీర్తి మురళి, అధిక సంఖ్యలో టిడిపి శ్రేణులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ

**కాకినాడ రూరల్,మార్చి14(ప్రభాతవార్త):**

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సహాయ నిధి నుండి మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే కన్నబాబు చేతుల మీదుగా అందజేశారు. రమణయ్యపేట ఎమ్మెల్యే కన్నబాబు క్యాంపు కార్యాలయంలో గురువారం వివిధ ప్రమాదాల బారిన పడి చికిత్స పొందిన 69 మంది లబ్ధిదారుల కుటుంబాలకు 76,50,000/రూపాయల చెక్కులను మాజీ మంత్రి, కాకినాడ గ్రామీణ శాసనసభ్యులు కురసాల కన్నబాబు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కన్నబాబు మాట్లాడుతూ పేద ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు సీఎం జగన్ మోహన్ రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు. వైసిపి ప్రభుత్వం ప్రతి పేదవాడికి అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అభివృద్ధి కమిటీ చైర్మన్ కురసాల సత్యనారాయణ, ఎంపీపీ గోపిశెట్టి పద్మజా బాబ్జి, తిమ్మాపురం సర్పంచ్ బెజవాడ వీర వెంకట సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# 2వ సచివాలయంలో ఇళ్లపట్టాలు పంపిణీ

**అమలాపురం టౌన్, మార్చి 14 ప్రభాతవార్త.**

అమలాపురం పట్టణం 2వ సచివాలయం వద్ద అమలాపురం పురపాలక సంఘం 2,3,4 వార్డులు సంబందించిన లబ్ధిదారులకు ఇళ్లపట్టాలు రిజిస్ట్రేషన్ పత్రాల పంపిణీ కార్యక్రమం గురువారం జరిగింది. ఈ కార్యక్రమంలో కౌన్సిల్ సభ్యులు ఆశెట్టి నాగ దుర్గ ఆదిబాబు, కౌన్సిల్ సభ్యులు మున్సిపల్ ప్రతిపక్షనేత ఏడిద శ్రీను, వార్డు కౌన్సిల్ సభ్యులు పడాల శ్రీదేవి నానాజీ సంయుక్తంగా కలసి సచివాలయ సిబ్బంది సమక్షంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం వాలంటీర్లకు, సచివాలయ మహిళా సిబ్బందికి చేతుల మీదుగా సన్మాన కార్యక్రమం చేయడమైనది. ఈ కార్యక్రమానికి లబ్ధిదారులతోపాటు వార్డుల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# మహిళల ఆర్థిక అభివృద్ధి టిడిపి తోనే సాధ్యం

## ఉమ్మడి అభ్యర్థియనమల దివ్య

## మంగళహారతులతో

## బెండపూడిలో ఘన స్వాగతం

**తొండంగి/ శంకవరం మార్చి 14 ప్రభాతవార్త**

మహిళల ఆర్థిక అభివృద్ధి టిడిపి తోనే సాధ్యమని తుని ఉమ్మడి అభ్యర్థి యనమల దివ్య పేర్కొన్నారు. తొండంగి మండలం బెండపూడి గ్రామంలో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా మీ ఇంటికి మీ దివ్య కార్యక్రమాన్ని నిర్వహించారు.మండల టీడీపీ అధ్యక్షుడు చొక్కా అప్పారావు అధ్యక్షతన గ్రామ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం జనసంద్రాన్ని తలపించింది.భారీ కాన్వాయ్ తో తెలుగుదేశం జనసేన నాయకులతో కలిసి వచ్చిన ఉమ్మడి అభ్యర్థి యనమల దివ్య కు పెద్ద ఎత్తున తరలి వచ్చిన ప్రజలు అఖండ స్వాగతం పలికారు. ఇంటింటికి వెళ్లిన యనమల దివ్యకు మహిళలు మంగళహారతులతో బ్రహ్మరథం పట్టారు.తెలుగుదేశం పార్టీ సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ కరపత్రాలు అందజేశారు.జనసేన కార్యాలయం వద్ద కేక్ కట్ చేసారు సమరానికి సై అన్న తెలుగుదేశం జనసేన కార్యకర్తలు గెలుపు ఖాయమైందని.. భారీ మెజారిటీతో చరిత్రను తిరగ రాస్తామన్నారు.ఈకార్యక్రమంలో జిల్లా తెలుగు యువత అధ్యక్షులు యనమల శివరామకృష్ణ,యనమల రాజేష్,మాజీ సర్పంచ్ సాధనాల నూకరాజు మాజీ ఉపసర్పంచ్ బూసాల శ్రీనివాస్,జనసేన మండల అధ్యక్షుడు బెండపూడి నాయుడు,గొర్రపల్లి రమేష్,పాలచర్ల ఎర్రబ్బు,పాలచర్ల గోపాలం,మద్దుకూరి వెంకటసుబ్బయ్య,బూసాల ప్రసాద్,భూసార మణి బాబు, మండల నాయకులు పేకేటి హరికృష్ణ,కొయ్యా మురళీకృష్ణ, మురాలశెట్టి సత్తిబాబు, జనసేన నాయకులు నాగూర్,అంకారెడ్డి రాజశేషు,తేనే నాగశేషు, తదితరులు పాల్గొన్నారు



# అర్హులైన పేదలకు కేంద్ర పథకాలు అందాలి



బోరబండ సైట్-3లో మహిళలకు గ్యాస్‌స్టవ్‌లను అందజేస్తున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

## పార్టీ కార్యకర్తలకు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సూచన

**హైదరాబాద్ (యూసుఫ్‌గూడ), మార్చి 14, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలను ప్రతి కార్యకర్త అర్హులైన పేదవాళ్లకు అందేలా చూడాలని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. గురువారం సికిందరాబాద్ పార్లమెంటు పరిధిలోని జూబ్లీహిల్స్ నియోజకవర్గం పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలలో కేంద్రం మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అడుగడుగున మహిళలు కేంద్రమంత్రికి హారతులతో స్వాగతం పలికారు. ఎప్పటికపుడు ప్రజా అవసరాలను తెలుసుకుని అవసరమయ్యే విధంగా నిధులు కేటాయించి పనులు చేపట్టడం జరుగు తుందన్నారు. నియోజకవర్గం పరిధిలోని శ్రీనగర్‌కాలనీలో శాలివాహననగర్ పార్కులో ఓపెన్ జిమ్‌ను, యూసుఫ్‌గూడ గణపతి కాంప్లెక్స్ దగ్గర ప్రగతినగర్ పార్కులో ఓపెన్ జిమ్‌ను, వెంగళరావునగర్ కల్లుకాంపోండ్ గల్లిలో పవర్ బోర్‌వెల్‌ను, లక్ష్మీనగర్ హనుమాన్ దేవా లయం సమీపంలో పవర్ బోర్‌వేర్‌ను, ఎర్రగడ్డ జనప్రియ గ్రౌండ్ దగ్గర పవర్ బోర్‌వెల్‌ను, కళ్యాణ్‌నగర్ పార్కులో ఓపెన్ జిమ్‌ను బోరబండ సైట్-3లోని బ్రాహ్మణవాడిలో పవర్ బోర్‌వెల్‌ను, రహ్మత్‌నగర్ డివిజన్ అబీబ్ ఫాతిమా నగర్‌లో పవర్‌బోర్‌వెల్‌ను ప్రారం భించారు. అదేవిధంగా మహిళలకు గ్యాస్‌స్టవ్‌లను అందజేశారు. దేశప్రజలంతా మరోసారి నరేంద్ర మోడీ ప్రధానిగా కోరుకుంటున్నారని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గం కన్వీనర్ కుంభాల గంగరాజు, కాంటెస్టెడ్ ఎమ్మేల్యే లంకల దీపక్‌రెడ్డి, అట్లూరి రామకృష్ణ, కొత్త వెంకటేష్, షర్మిల జాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# వై.లలితమ్మకు నివాళులర్పించిన ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి

### -కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపిన సియం



సియం జగన్‌తో మంత్రి ఉషశ్రీచరణ్

**ఉరవకొండ, మార్చి 14 ప్రభాతవార్త** ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి మాతృమూర్తి, దివంగత మాజీ ఎమ్మెల్యే వై.భీమరెడ్డి సతీమణి ఎల్లారెడ్డిగారి లలితమ్మ భౌతిక కాయానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి నివాళులర్పించారు. అనారోగ్యంతో బాధపడుతూ వై.లలితమ్మ ఆదోనిలోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో కన్నుమూసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే గురువారం మధ్యాన్నం వజ్రకరూరు మండలం కొనకొండ్లలోని ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి స్వగృహానికి చేరుకున్న ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి వై.లలితమ్మ భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆదోని, మంత్రాలయం, గుంతకల్లు ఎమ్మెల్యేలు వై.సాయిప్రసాద్‌రెడ్డి, వై.బాలనాగిరెడ్డి, వై.వెంకట్రామిరెడ్డి, ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి, టీటీడీ బోర్డు సభ్యుడు వై.సీతారామిరెడ్డిలతోపాటు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ఇటీవలే అనారోగ్యంతో మరణించిన ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి సతీమణి వై.ఉమాదేవమ్మ ఆత్మశాంతికై ప్రార్థించి ధైర్యంగా ఉండాలని ఎమ్మెల్సీ ను ప్రత్యేకంగా పరామర్శించారు. అనంతరం అక్కడి నుండి తాడేపల్లికు తిరుగుపయణ మయ్యారు. ఉరవకొండ నియోజకవర్గంలోని వజ్రకరూరు మండలం కొనకొండ్ల గ్రామంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డికు ఘన స్వాగతం లభించింది. నంద్యాల జిల్లా బనగానపల్లెలో వైఎస్సార్ ఈబీసీ నేస్తం ఆర్థిక సాయాన్ని బటన్ నొక్కి లబ్దిదారుల ఖాతాల్లో జమ చేసిన అనంతరం ప్రత్యేక హెలిక్యాప్టర్‌లో మధ్యాన్నం 2.20 గంటలకు ఆయన కొనకొండ్లకు రాష్ట్ర ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డితో కలిసి చేరుకున్నారు. స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌కు చేరుకున్న ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డికు రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి కె.వి.ఉషశ్రీచరణ్, ఎమ్మెల్యేలు మాలగుండ్ల శంకర్‌నారాయణ, తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, అనంత వెంకటరామిరెడ్డి, జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, జిల్లా కలెక్టర్ బి.గౌతమి, డీఐజీ అమ్మిరెడ్డి, ఎస్పీ కేకేఎన్.అన్బురాజన్, జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్, ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరి సాంబశివారెడ్డి, ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి తదితరులు స్వాగతం పలికారు.

# ప్రత్యామ్నాయ ఆదాయమార్గాల అన్వేషణలో టీఎస్ఆర్టీసి

## లాజిస్టిక్స్ మోడల్ కౌంటర్లు ఏర్పాటు మొదటగా హైదరాబాద్‌లో

## రాష్ట్రవ్యాప్తంగా మరిన్ని ఏర్పాటు చేస్తాం: ఎండి సజ్జనార్

**హైదరాబాద్, మార్చి 14, ప్రభాతవార్త :** ప్రత్యామ్నాయ ఆదాయ మార్గాలను పెంచుకునే చర్యలకు టీఎస ఆర్టీసీ శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా విని యోగదారులకు వేగవంతమైన సేవలు అందిం చేందుకు లాజిస్టిక్స్ మోడల్ కౌంటర్లను ఏర్పాటు చేస్తున్నది. దీంతో వినియోగదారుల పార్సిళ్లను ఇంటి వద్దనే పికప్ చేసుకోవడంతో పాటు ఇంటి వద్దనే డెలివరీ చేయనున్నారు. ముందుగా హైదరాబాద్‌లోని దిల్‌సుఖ్‌నగర్ బస్ స్టేషన్ ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన లాజిస్టిక్స్ మోడల్ కౌంటర్‌ను సంస్థ ఎండి విసి సజ్జనార్ గురువారం ప్రారంభించారు. కొత్తగా ఏర్పాటు చేసిన కౌంటర్‌లో పార్శిల్‌ను బుకింగ్ చేసి రశీదును వినియోగదారునికి ఆయన అందజేశారు. అనంతరం లాజిస్టిక్స్ విభాగంలో కొత్త లోగో బ్రోచర్‌ను ఆర్టీసీ ఉన్నతాధికారులతో కలిసి ఏర్పాటు చేశారు. పార్సిళ్ల హో పికప్, డెలివరీల కోసం వినియోగించే కొత్త వాహనాన్ని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా సజ్జన్నార్ మాట్లాడుతూ టీఎస్ఆర్టీసీ లాజిస్టిక్స్ విభాగం తెలంగాణలో అతి వేగంగా పార్సిళ్లను డెలివరీ చేసే వ్యవస్థ అని పేర్కొన్నారు. ప్రతీ రోజు సగటున 15 వేల పార్సిళ్లను బట్వాడా చేస్తున్నామని తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో 60 లక్షల పార్సిళ్లను ఆర్టీసీ బస్సుల్లో రవాణా చేశామని పేర్కొన్నారు. ఆ పార్సిళ్ల రవాణా వల్ల ఆర్టీసీకి సుమారు రూ.120 కోట్ల మేర రెవెన్యూ వచ్చిందని వెల్లడించారు. సంస్థకు టికెట్ ఆదాయం 97 శాతం వస్తుండగా, టికెటేతర ఆదాయం 3 శాతమే వస్తోంది. ప్రత్యామ్నాయ ఆదాయాన్ని పెంచుకోవాలని నిర్ణయించిన సంస్థ ప్రైవేట్ మార్కెట్‌కు దీటుగా లాజిస్టిక్స్ విభాగాన్ని బలోపేతం చేస్తోందని తెలిపారు. ఇందులో భాగంగానే దిల్‌సుఖ్‌నగర్ బస్ స్టేషన్ ప్రాంగణంలో మోడల్ కౌంటర్‌ను ప్రారంభించామనీ, త్వరలోనే ఇలాంటి కౌంటర్లను రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేయబోతున్నట్లు వెల్లడించారు. లాజిస్టిక్స్ విస్తరణ, పెట్రోల్ బంకుల ఏర్పాటుతో పాటు జీవా వాటర్ బాటిల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. అంతేకాకుండా సంస్థకు అధిక ఆదాయం వచ్చేలా బస్ స్టేషన్లలో స్టాళ్లను సైతం ఆర్టీసీ నిర్మిస్తోందని ఈ సందర్భంగా టీఎస్ఆర్టీసీ ఎండి వీసీ సజ్జన్నార్ వెల్లడించారు.



గురువారం దిల్‌సుఖ్‌నగర్ బస్ స్టేషన్ ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన లాజిస్టిక్స్ సర్వీసును ప్రారంభిస్తున్న సంస్థ ఎండి విసి సజ్జనార్

# సాయుధ పోరాటవీరుల చరిత్రను పాఠ్య పుస్తకాల్లో చేర్చాలి

### సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి

**హుస్నాబాద్, మార్చి 14, ప్రభాతవార్త:** పేద ప్రజలకు లక్షల ఎకరాల భూములు పంపిణీ చియించిన ఘనత తెలంగాణ సాయుద పోరాట వీరులదని సిపిఐ పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి అన్నారు. గురువారం సాయుద పోరాట అమర వీరుల 76వ వర్ధంతి సందర్భంగా హుస్నాబాద్‌లో అణభేరి ప్రభాకర్‌రావు విగ్రహానికి పార్టీ శ్రేణులతో కలసి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం హుస్నాబాద్ మండలంలోని మహ్మదాపూర్ గ్రామంలో అమరులైన అమరవీరుల సమాదుల వద్ద నివాళి అర్పించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట వీరుల చరిత్రను ప్రభుత్వం పాఠ్య పుస్తకాలలో చేర్చాలని, హైదరాబాద్‌లోని ట్యాంక్ బండ్‌పై అమర వీరుల స్థూపాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఎంపి ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం సిఎఎ జీవోను తెరపైకి తీసుకొచ్చిందని, ఆ జీవోను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి మంద పవన్, రాష్ట్ర సమితి సభ్యులు గడిపె మల్లేష్, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎడల వనేష్, కొమ్ముల భాస్కర్, అందె అశోక్, జేరిపోతుల జనార్ధన్, బెక్కంటి సంపత్, కనుకుంట్ల శంకర్, జనగామ రాజ్‌కుమార్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# యాదగిరిగుట్ట ఇన్‌చార్జి ఇఒ రామకృష్ణరావుపై బదలీ వేటు

**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :** యాదాద్రి శ్రీ లక్ష్మి నరసింహస్వామి ఆలయ ఇన్‌చార్జి ఇఒ రామకృష్ణరావుపై బదలీవేటు పడింది. ఈ మేరకు గురువారం ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈ నెల 11న యాదాద్రి ఆలయాన్ని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డితో పాటు ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సందర్శించారు. ప్రభుత్వ అధికార పర్యటన నేపథ్యంలో దేవదాయశాఖ చేసిన ఏర్పాట్లలో ప్రొటోకాల్ వివాదానికి దారితీసింది. ఉపముఖ్యమంత్రికి ప్రోటోకాల్ ఉల్లంఘన జరిగిందని ప్రచారం జరిగిన దృష్యా ప్రస్తుతం ఇన్‌చార్జి ఇఒ రామకృష్ణారావును అక్కడి నుంచి బదలీ చేశారు. నూతన ఇఒగా అదనపు కలెక్టర్ భాస్కర్‌రావును నియమించింది.

# దిగుబడులు పెంచేందుకు ఇక్రిశాట్ కృషి

**హైదరాబాద్, మార్చి 14, ప్రభాతవార్త:** వ్యవసాయంలో పంటల దిగుబడులు పెంచేందుకు ఇక్రీశాట్ చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా వేరుశెనగ సాగులో ఫంగల్ సమస్యలకు చెక్ పెట్టాలని నిర్ణయించింది. తద్వారా దిగుబడులను పెంచేందుకు చర్యలు ప్రారంభించింది. దేశంలోని వివిధ శీతోష్ట, భూసార పరిస్థితులను ఆధారంగా చేసుకుని అఫ్లోటాక్సిన్ (ఆస్పిరిజెల్లా)ను నియంత్రించేందుకు ప్రయత్నిస్తోంది. అఫ్లోటాక్సిన్ క్యాన్సర్‌కు దారితీస్తుందని పరిశోధనలు స్పష్టం చేస్తుండటంతో ఆ ఫంగస్ సోకిన వేరుశెనగ వినియోగాన్ని ఇప్పటికే కొన్ని దేశాలు పూర్తిగా నిషేధించగా, మరికొన్ని దేశాలు కఠిన మైన నిబంధనలు అమలు చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఆస్పిరిజెల్లాను నియంత్రించగలిగితే వేరుశెనగ దిగుబడితో పాటు, రైతుల ఆదాయం కూడా పెరుగుతుందని భావిస్తోంది. ఇందుకు అనుగుణంగా దృష్టి సారించినట్ల ఇక్రీశాట్ శాస్త్రవేత్తలు వెల్లడించారు.

# అనుమానాస్పదస్థితిలో విద్యార్థిని ఆత్మహత్య

### ప్రేమ వ్యవహారమే అంటూ అనుమానం

**హైదరాబాద్ (ఎల్.బి.నగర్), మార్చి 14, ప్రభాత వార్త:** అనుమానాస్పదస్థితిలో విద్యార్థి ఆత్మ హత్య చేసుకుంది. ఈ సంఘటన చైతన్యపురి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ వెంక టేశ్వర్లు ప్రకా రం.. ములుగు జిల్లా వెంకటాపురం మం దలం అలు బాకకు చెందిన సుం కర సాహితి ఉన్నత చదువుల కోసం నగరానికి వచ్చి చైతన్యపురి లోని ఓ ప్రైవేటు ఉమెన్స్ హాస్టల్‌లో ఉంటుంది. హాస్టల్లో ఉంటే ఎంబిఎ చదువుతున్న విద్యార్థిని సాహితీ గురువారం తను ఉంటున్న మహాలక్ష్మి హాస్టల్లో అనుమానస్పర స్థితిలో ఫ్యానుకు ఉరివేసుకొని కనిపించింది. ఈ విషయమై మృతురాలి బంధువులు ఫిర్యాదు మేరకు సంఘటన స్థలానికి చేరుకొని సాహితీ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించామని ఇన్‌స్పెక్టర్ తెలిపారు. బంధువుల ఫిర్యాదు మేరకు అన్నికోణాల్లో విచారం చేపడుతున్నామని తెలిపారు. మృతురాలి ఫోన్ వాట్సాప్ చాటింగ్ పరిశీలిస్తున్నామని ఇతర అంశాలపై కూడా విచారణ జరుగుతున్నామని పేర్కొన్నారు. కాగా ఓ రాజకీయ నాయకుడి కొడుకుతో ప్రేమ వ్యవహారం కారణంగానే సాహితి మరణించి ఉంటుందా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు కొనసాగి స్తున్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు జరుపుతున్నారు.



సాహితి (ఫైల్)

# రెడ్డి కార్పొరేషన్ చరిత్రాత్మక నిర్ణయం

## రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షుడు కమలాకర్‌రెడ్డి

**హుస్నాబాద్, మార్చి14, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయడం చారిత్రాత్మక నిర్ణయం అని రెడ్డి సంక్షేమశాఖ సంఘం అధ్యక్షులు మర్యాల కమలాకర్‌రెడ్డి అన్నారు. గురువారం రోజున రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి మండలి ఈ నిర్ణయం తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కార్పోరేషన్ ఏర్పాటు చేసేందుకు మద్దతు తెలిపిన రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమశాఖ మంత్రి, హుస్నాబాద్ శాసనసభ్యులు పొన్నం ప్రభాకర్‌ను హుస్నాబాద్‌లోని ఆయన నివాసంలో కలసి శాలువాతో సత్కరించారు. మంత్రిని సత్కరించిన వారిలో సంఘం కార్యదర్శి ముప్పిడి రాజిరెడ్డి, కోశాధికారి మల్లారెడ్డి, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు అయిలేని శంకర్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

**బిసిల పక్షపాతిగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్**

తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంలో బాధ్యతలు చేపట్టిన ఎనుముల రేవంత్‌రెడ్డి ప్రజలకు హామీ ఇచ్చినట్లుగానే సంక్షేమపథకాల అమలుతో పాటు బిసి వర్గాల పక్షపాతిగా నిలిచాడని బిసి సంక్షేమసంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి గొర్ల అయిలేష్‌యాదవ్ కొనియా డారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న బిసిల కులాలకు కార్పోరేషన్‌లు ఏర్పాటు నిర్ణయాన్ని వారు స్వాగతించారు.

# ఉద్యమకారులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలి

## జస్టిస్ చంద్రకుమార్ డిమాండ్

**హైదరాబాద్, మార్చి 14, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో, ఉద్యమకారులపై పెట్టిన కేసులు, కెసిఆర్ పదేళ్లపాలనలో ప్రజలపై పెట్టన తప్పుడు కేసులను ఉప సంహా రించుకోవాలని హైకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్ డిమాండ్ చేశారు. ఈమేరకు గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో లౌకిక ప్రజాస్వామ్య ఐక్యకార్యాచరణ కమిటీ -తెలంగాణ ప్రజాస్వామ్య పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రౌండ్‌టేబుల్ సమావేశానికి జస్టిస్ చంద్రకుమార్‌తోపాటు, రిటైర్డ్ ఐఎఎస్ అకునూరి మురళి, నైనాల గోవర్ధన్ తదితరులు హాజరై ప్రసంగించారు. ఈసందర్భంగా జస్టిస్‌చంద్రకుమార్ మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యే రాష్ట్ర ఉద్యమంలో మొదటి మలిదశ పోరాటాల్లో వందలమంది త్యాగాలు, బలిదానాలతో సాగిందన్నారు. కొన్ని వందల మంది విద్యార్థులు, పోరాటయోధులు ఈఉద్యమంలో అమరులయ్యారన్నారు. అయినప్పటికీ ఇప్పటివరకు ఆఅమరుల కుటుంబాల్లో ఎలాంటి వెలుగులు కనిపించడం లేదన్నారు. త్యాగాల చరిత్రపై అధికారంలోకి వచ్చిన కెసిఆర్ ప్రభుత్వం పదేళ్లలో ఉద్యమకాలం నాటి కేసుల్ని రద్దుచేయకపోవడమే కాకుండా ప్రశ్నించిన వారిపై అనేక అక్రమ కేసులు బనాయించిందన్నారు. కావున అనేక వందల మంది సామాజిక ఉద్యమకారులతో సహకారంతో అధికారంలోకి వచ్చిన సిఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే ఉద్యమకారులపై పెట్టిన కేసులు ఎత్తివేయాలని, ఉద్యమకారులకు మెనిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి ఆధ్యక్షతన జరిగిన ఈసమావేశానికి తెలంగాణ ఉద్యమకారులు పృధ్వీరాజ్, సిపిఎంఎల్ నేత గోవర్ధన్, జర్నలిసున్ట రఘు, విఠల్, కరుణాకర్ దేశాయ్, సోగర బేగం, శ్రావ్యా తదితరులు పాల్గొన్నారు.





# 20, 21న తెలుగు విశ్వవిద్యాలయం కీర్తి పురస్కారాల ప్రదానం

**హైదరాబాద్ (నాంపల్లి), మార్చి 14 ప్రభాతవార్త :** పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ప్రతీయేా వివిధరంగాల్లో విశేషకృషిచేసిన 46మంది ప్రముఖులకు కీర్తి పురస్కారాలతో సత్కరిస్తున్న విషయం విదితమే. విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు ఆచార్య తంగెడ కిషన్‌రావు అధ్యక్షతన నిపుణుల సంఘం ఉభయ తెలుగురాష్ట్రాలకు చెందిన ప్రముఖులను పురస్కారాల గ్రహీతలుగా ఎంపిక చేసినట్లు విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ గురువారం తెలిపారు. పురస్కారాలకు ఎంపికైన వారిలో పి.శ్రీహరిదాసు-ఆధ్యాత్మిక సాహిత్యం; ఆచార్య చల్లా శ్రీరామచంద్రమూర్తి- ప్రాచీన సాహిత్యం; దాట్ల దేవదానంరాజు-సృజనాత్మక సాహిత్యం; జాలాది రత్నసుధీర్-కాల్పనిక సాహిత్యం; డా. జి.వి.రత్నాకర్-అనువాద సాహిత్యం; డా. గుర్రం సీతారాకులు-అనువాదం; షేక్ మహబూబ్‌జాన్-బాలసాహిత్యం; నామని సుజనాదేవి-ఉత్తమ రచయిత్రి; రంగరాజు పద్మజ-ఉత్తమ రచయిత్రి; డా. పెరుగు రామకృష్ణ-వచన కవిత; మేడిచర్ల ప్రభాకర్‌రావు-పద్యరచన; డా. కె.బాలస్వామి-పద్యరచన; చొప్పదండి సుధాకర్-కథ; డా. కె.శ్రీదేవి- నవల; దురికి మోహనరావు-హాస్యరచన; దాస్యం సేనాధిపతి-వివిధ ప్రక్రియలు; ఆకెళ్ళ శివప్రసాద్-ఉత్తమ నాటకరచయిత; మోహన్ సేనాపతి-ఉత్తమ నటుడు; లలితారాజ్-ఉత్తమనటి; గరికపాటి కాళిదాస్-నాటకరంగం; డా. పాటిబండ్ల రామమోహనరావు-జనరంజక విజ్ఞానం; డా. సి.శ్రీనివాసరాజు-పరిశోధన; ఆచార్య ఎం.గోనానాయక్-భాష; ఆచార్య బూదాటి వెంకటేశ్వర్లు-సాహిత్య విమర్శ; డా. జి.రఘురామశర్మ- అవధానం; కొల్లాపురం విమల-మహిళాభ్యుదయం; కొడాలి వెంకటేశ్వరరావు- లలితసంగీతం; ప్రసన్నకుమారి-శాస్త్రీయ సంగీత విద్యాంసురాలు; ఎం.భిక్షునాయక్-జానపద గాయకుడు; ఎస్.కె.బాబుజి-జానపద కళలు; కల్వకోట వెంకట సంతోష్‌బాబు-జీవితచరిత్ర; డా. బుర్ర మధుసూదనరెడ్డి- పత్రికా రచన; డా. ఆర్.ఎల్.వి. రమేష్-ఆంధ్రనాట్యం; డా. ఎస్.పి.భారతి- కూచిపూడి నృత్యం; జి.వి.ఎన్.రాజు-వ్యక్తిత్వ వికాసం; షరీఫ్‌గోరా- హేతువాద ప్రచారంలో కృషి; డా. చేగొని రవికుమార్- గ్రంథాలయ సమాచార విజ్ఞానం; అనుముల శ్రీనివాస్-గ్రంథాలయకర్త; మాడిశెట్టి గోపాల్-సాంస్కృతికసంస్థ నిర్వహణ; బి.వి.సత్యనగేష్-ఇంద్రజాలం; మృత్యుంజయ-కార్టూనిస్ట్; డా. నూనె వెంకటయ్య-జ్యోతిషం; సి.రామనాథశర్మ-ఉత్తమ ప్రధానోపాధ్యాయులు; గౌరివేముల-చిత్రలేఖనం మహిళ; తగుళ్ళ గోపాల్-వచన కవిత, యువకవి; ఎన్.వి.రఘువీర్ ప్రతాప్-తెలుగు గజల్‌లకు నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్ వద్దనున్న పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళామందిరంలో మార్చి 20, 21వ తేదీల్లో మధ్యాహ్నం 2.30గంటల నుండి జరిగే ప్రత్యేక ఉత్సవంలో కీర్తి పురస్కారంతోపాటు ఒక్కొక్కరికి 5,116 రూపాయల నగదు, శాలువతో ఘనంటా సత్కరించడం జరుగుతుందని రిజిస్ట్రార్ ఆచార్య భట్టురమేష్ తెలిపారు.

### పెరిగిన ధరలకు అనుగుణంగా

# మెస్‌చార్జీలు, స్కాలర్‌షిప్‌లు పెంచాలి

## బిసి విద్యార్థుల మహాదీక్షలో ఎంపి ఆర్.కృష్ణయ్య డిమాండ్



**హైదరాబాద్, మార్చి 14, ప్రభాతవార్త:** పెరిగిన ధరలకు అనుగుణంగా రాష్ట్రంలోని 8లక్షలమంది ఎస్సీ, ఎస్టీ, బిసి, గురుకుల పాఠశాలలు, కాలేజీ హాస్టల్ విద్యార్థుల మెస్‌చార్జీలు , 16లక్షలమంది కాలేజీ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు పెంచాలని బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి.ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈమేరకు గురువారం విద్యానగర్‌లో బిసివిద్యార్థి సంఘం అధ్యక్షులు వేముల రామకృష్ణ అధ్యక్షతన నిర్వహించిన మహాధీక్ష కు కృష్ణయ్య హాజరై ప్రసంగించారు. ఈసందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ ఆరేళ్ల క్రితం ఆనాటి అధరల ప్రకారం నిర్ణయించిన మెస్‌ఛార్జీలు స్కాలర్‌షిప్‌లు కొనసాగిస్తున్నారని ఇటీవల, నిత్యావసర వస్తువులు ధరలు, నూనెలు, పప్పులు, కూరగాయల ధరలు రెండింతలు పెరగడంతో హాస్టల్ మెను పాటించడానికి డబ్బులు సరిపోవడం లేదన్నారు. దీంతో విద్యార్థులు గుడ్లు, పండ్లు తగ్గించడంతోపాటు. నాసీరకం ఆహారం పెడుతున్నారన్నారు. హోటల్‌లో ఒకపూట భోజనానికి 80నుంచి 120వరకు వసూలు చేస్తున్నప్పుడు హాస్టల్ విద్యార్థులకు ఒకపూటకు రూ.10ఎలా సరిపోతాయని ప్రశ్నించారు. భావిభారత పౌరులకు రూ.10తో నాసిరకం భోజనం పెడితే ఎలా అభివృద్ధి చెందుతారని దీనిపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టిసారించి విద్యార్థులకు మెస్‌ఛార్జీలు, స్కాలర్‌షిప్‌లు పెంచాలన్నారు.

ఈకార్యక్రమంలో నాయకులు సుధాకర్, నందగోపాల్, చంద్రశేఖర్‌గౌడ్, నర్సింహ్మాగౌడ్, జి.కృష్ణయాదవ్, రాందేవ్ మోదీ, హరీష్, నిఖిల్, ప్రవళిక, ఉమా, రిసీతా, ఘాస్నీశ్రీ, స్వాతి, యామిని తదితరులు పాల్గొన్నారు.

# రైతు వ్యతిరేక మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించాలి

## మహాధర్నాలో సంయుక్త కిసాన్ మోర్చా నేతలు

**హైదరాబాద్ (ధర్నాచౌక్), మార్చి 14, ప్రభాతవార్త:** రైతు వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్న మోదీ ప్రభుత్వాన్ని గద్దె దించాల్సిన అవసరం ఉందని సంయుక్త కిసాన్ మోర్చా నేతలు అన్నారు. గురువారం సంయుక్త కిసాన్ మోర్చా పిలుపులో భాగంగా ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో కిసాన్ మోర్చా కన్వీనర్ టి.సాగర్ అధ్యక్షతన మహాధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సాగర్ మాట్లాడుతూ కార్పొరేట్ అనుకూల, రైతు వ్యతిరేక విధానాలను అమలు చేస్తున్న కేంద్ర పాలకులకు వ్యతిరేకంగా చేస్తున్న రైతు ఉద్యమాన్ని అణచటానికి కేంద్ర పాలకులు అవలంభిస్తున్న పాశవిక చర్యలను నిరసిస్తూ దేశ వ్యాప్తంగా మహాధర్నాలు చేపట్టటం జరుగుతోందని తెలిపారు. పంటలకు మద్దతు ధరల గ్యారంటీ చట్టం చేయాలని, విద్యుత్ సవరణ బిల్లును ఉపసంహరించాలని, 29 ముఖ్యమైన కార్మిక చట్టాలను ద్దు చేసి తీసుకువచ్చిన నాలుగు కార్మిక కోడ్లను రద్దు చేయాలని, గ్రామీణ ఉపాధి హామీ పథకంలో 200 పని రోజులు పెంచాలని, రోజుకు 600 వేతనం ఇవ్వాలని, 57 సంవత్సరాలు నిండిన రైతులలకు నెలకు పది వేలు పెన్షన్ ఇవ్వాలని, రైతు ఉద్యమంలో చనిపోయిన 750 మంది రైతు కుటుంబాలకు నష్టపరిహారం ఇవ్వాలని, లఖింపూర్ ఖేరి దుస్సంఘటనకు బాద్యులైన కేంద్ర మంత్రిని కఠినంగా శిక్షించాలని, యువరైతు శుభకరణ్ మరణానికి కారకులైన హోంమంత్రి అమిత్‌షా, హరియాణా ముఖ్యమంత్రి ఎం.ఎల్ కట్టార్‌లు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ పశ్య పద్మ మాట్లాడుతూ కార్పోరేట్ సంస్థలకు ఊడిగం చేస్తున్న మోదీ ప్రభుత్వాన్ని గద్దె దించటానికి ప్రజలు సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు. ఈ మహాధర్నాలో కిసాన్‌మోర్చా కన్వీనర్ రాయల చంద్రశేఖర్, భిక్షపతి, మండల వెన్న, జక్కుల వెంకటయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ నాయకులు బి.వెంకట్, కే.కాంతయ్య, వెంకట్రామ్, కార్మిక సంఘం నాయకులు భూపాల్, సూర్యం, ఎం.శ్రీనివాస్, జనార్దన్, మహిళా సంఘం నాయకులు ఝాన్సీ, అరుణ, అనూరాధ, లిజి, సంధ్య, సజయ, దేవి, కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.



సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన మహాధర్నాలో పాల్గొన్న నేతలు



**నాట్యం..ఆమెకు ప్రాణం.. భరతనాట్యం.. కూచిపూడిపై ఆసక్తి. ఓవైపు కళాకారిణిగానే రాణిస్తూ ఎంతో మంది చిన్నారులకు నృత్యాన్ని నేర్పిస్తూనే మరోవైపు పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలిగా రాణిస్తున్న కళాకారిణి అరుణ గురించి తెలుసుకుందాం..**

ఆమె పేరు వంగిపురపు అరుణ తల్లిదండ్రులు శ్రీనివాసులు, వసంత. రిటైర్డ్ ఎస్‌డిఎఫ్, బిఎస్ఎన్ఎల్‌లో పనిచేస్తారు. మూడో తరగతి నుంచే నాట్యంపై ఆసక్తితో నెల్లూరులో ఉన్న గురువు కుమార్‌రాజు వద్ద భరతనాట్యం, పూర్ణచంద్ర యాచేశ్వరరావు వద్ద కూచిపూడిలో శిక్షణ తీసుకుంది. అనంతరం అంచెలంచెలుగా ఎదిగి విద్యాభ్యాసంలో ఎంఎస్‌సి కంప్యూటర్స్, సాధించిన అవార్డులు.. 2008లో పరిపూర్ణ మహిళ పోటీల్లో అంతిమ విజేతగా నిలవడంతోపాటు, 2006లో బిఎస్ఎన్ఎల్ ఆధ్వర్యంలో జరిగిన పోటీల్లో దేశస్థాయిలో ద్వితీయ బహుమతి సాదించడంతో పాటు సుమారు 300మందికి పైగా నృత్య ప్రదర్శనలు, విశిష్ట ప్రాశస్త్యం పొందిన దేవాలయాల్లో తన నాట్యాలయం తరపున సుమారు 50కి పైగా నాట్య మరియు


## చిన్నారులకు శిక్షణ నిస్తూ..

ఎం.ఏ భరతనాట్యంలో బంగారుపతకం సాధించడంతోపాటు, ఎంఏ కర్ణాటక సంగీతంలో శిక్షణ పొందడంతోపాటు,ఎం.ఈడి చేసింది. అంతేకాకుండా డిఎస్సీ లో నెల్లూరు జిల్లాలోనే రెండో ర్యాంకు సాధించి తన సత్తా చాటింది. ప్రస్తుతం భరతనాట్య, సంగీత శిక్షణ తరగతుల నిర్వహణతో పాటు సిద్ధార్థ స్కూల్‌లో చిన్నారులకు విద్యతో పాటు నాట్యరంగంలో కూడా శిక్షణ ఇస్తోంది. శ్రీశివజ్ఞ, వివానీ నాట్యాలయం ద్వారా సంగీతం, నాట్యం, శిక్షణలో సూమారు 50మందికి పైగా శిక్షణ ఇస్తోంది.

సంగీత ప్రదర్శనలు ఇవ్వడం ఆమెకు భరతనాట్య, కూచిపూడిలో నృత్యంపై ఉన్న ఆసక్తికి నిదర్శనం. మహా శివరాత్రి ఉత్సవాల్లో శ్రీకాళహస్తిలోని ధూర్జటి కళా ప్రాంగణంలోను, తిరుమల, తిరుపతి, తిరుచానూరు, కాణిపాకం, శ్రీశైలం ఆలయాలతో పాటు హైదరాబాదు, విజయవాడ వంటి చోట్ల ప్రదర్శనలు ఇచ్చి అందరి మన్ననలు పొందారు. పదోతరగతి అనంతరం తండ్రికి ఉద్యోగరీత్యా శ్రీకాళహస్తికి బదిలీ కావడంతో అరుణ ఇక్కడి నుంచే నృత్యం, చదువును కొనసాగించారు. అనంతరం తెనాలికి చెందిన శ్రీకాంత్‌శర్మతో 2004లో వివాహం జరిగింది. తిరుపతిలోని ఎస్వీ సంగీత కళాశాలలో గాత్ర సంగీతంలో డిప్లొమా పూర్తి చేసి, పద్మావతి యూనివర్సిటీలో ఎంఎప భరతనాట్యం పూర్తి చేశారు. ఈసందర్భంగా అరుణ ప్రభాతవార్తతో మాట్లాడుతూ భారతీయ సంస్కృతికి పట్టుకొమ్మలైన సంగీత, నృత్య కళారంగానికి సేవచేయడం, ఈరెండు లలిత కళలను అందరికీ అందుబాటులో ఉండేటట్లు కృషిచేయడం, కళలపై ఆసక్తి ఉన్న నిరుపేద చిన్నారులకు శిక్షణ ఇవ్వడం అని ఆమె పేర్కొన్నారు. కళలపై ఆసక్తి ఉండి ఆర్థిక సోమత్తు వారికి ఉచితంగా శిక్షణ ఇస్తాన్నారు.

**- సి.మెహర్‌కుమార్**

## ఆమె 'ట్రాక్టర్ క్వీన్ ఆఫ్ ఇండియా'!



**అనుకున్నది సాధించాలంటే కృషి, పట్టుదల మాత్రమేకాదు, ఎంత పెద్దరిస్కే అయినా చేసే సాహసం ఉండాలి? సక్సెస్ సాధిస్తామా లేదా అనే భయాలు ఒక ప్రయాణ ప్రారంభంలో చాలా ఉంటాయి. కానీ తప్పదు. విజయతీరాలను అందుకోవాలి అంటే సాహసం చేయాలి. అలా దృఢ సంకల్పంతో 'ట్రాక్టర్ క్వీన్ ఆఫ్ ఇండియా'గా పేరు సంపాదించుకున్న సాహసి గాథ తెలుసుకుందాం..**

ట్రాక్టర్స్ అండ్ ఫార్మ్ ఎక్విప్‌మెంట్ లిమిటెడ్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ మల్లికా శ్రీనివాసన్. కేవలం పురుషులకు మాత్రమే పరిమితం అనుకున్న రంగంలోకి దూకి చాలా పెద్ద సాహసమే చేశారు. ఆమె పట్టుదల ఆత్మ విశ్వాసం అలాంటిది మరి. రూ.10,000 కోట్ల కంటే ఎక్కువ ఆదాయంతో ప్రపంచంలోనే రెండో అతిపెద్ద ట్రాక్టర్ తయారీదారుగా ఎదిగారు. మహిళలు కూడా సమర్థులని ఏ రంగంలోలోనై సత్తాచాటగలరని ప్రపంచానికి చాటిచెప్పిన మహిళా పారిశ్రామికవేత్త, షీరో మల్లికా శ్రీనివాసన్.

1959లో జన్మించిన మల్లికా శ్రీనివాసన్ మద్రాస్ యూనివర్సిటీ డిగ్రీని, అమెరికాలోని పెన్సిల్వేనియా యూనివర్సిటీకి చెందిన వార్టన్ స్కూల్‌లో ఎంబిఎ పట్టా పొందారు. ఆ తరువాత అమెరికా నుంచి తిరిగొచ్చి 1986లో కుటుంబ వ్యాపారంలో చేరారు. ఈ కంపెనీని చెన్నైని 'డెట్రాయిట్ ఆఫ్ ఇండియాగా మార్చడంలో కీలక పాత్ర పోషించిన, దివంగత ప్రసిద్ధ పారిశ్రామికవేత్త ఎస్ అనంతరామకృష్ణన్ 1960లో చెన్నైలో ప్రారంభించారు. వ్యాపారంలో అడుగు పెట్టింది మొదలు తన కృషి సాహసోపేతమైన నిర్ణయాలతో కంపెనీని బహుళ-మిలియన్ డాలర్ల వ్యాపారంగా మార్చింది. రైతులు ఆకాంక్షల్ని, ట్రెండ్‌లను గుర్తించి దానికనుగుణంగా సంబంధిత ఉత్పత్తులుండేలా చూసుకున్నారు. మధ్య తరగతి, వ్యవసాయ ప్రజల కోసం తన చౌకైన ట్రాక్టర్లను అందించడం మొదలు పెట్టారు. అలాగే గ్రామీణ ప్రాంతాలకు వెళ్లినపుడు, అక్కడ టీ షాపుల వద్ద ఆగి, వ్యవసాయ పద్ధతులు, సమస్యలు, తెలుసుకోవడం, ఎలాంటి పరిష్కారాలు కావాలనుకుంటున్నారో అడిగి తెలుసుకునేవారట.

అయితే మార్కెట్ హెచ్చు తగ్గులు ఉన్నప్పటికీ మల్లిక పట్టుదలతో ముందుకు సాగారు. సహేతుకమైన ధరలతో వృద్ధిని కొనసాగించారు. చివరికి మహీంద్రా అండ్ మహీంద్రా తర్వాత భారతదేశంలో రెండువ అతిపెద్ద ట్రాక్టర్ తయారీదారుగా కంపెనీని నిలబెట్టారు. 1961లో కేవలం ఒక ట్రాక్టర్ మోడల్‌తో కంపెనీ వార్షిక టర్నోవర్ రూ. 10,000 కోట్లు, ఆమె టర్కీలో ఒక కర్మాగారాన్ని కూడా స్థాపించారు. వ్యాపారం రంగంలో ఆమెచేసిన సేవలకు గుర్తింపుగా 2014లో ప్రతిష్టాత్మక పదశ్రీ పురస్కారాన్ని కూడా అందుకున్నారు. మల్లికా భర్త ఇండియన్ బిలియనీర్ వేణు శ్రీనివాసన్ టివిఎస్‌మోటార్ సిఎండిగా ఉన్నారు. వీరికి ఇద్దరు కుమార్తెలు.



మల్లికా శ్రీనివాసన్ ఎజిసిఒ, టాటా స్టీల్ అండ్ టాటా గ్లోబల్ బెవరేజెస్, అలాగే చెన్నైలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటి), ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐఎస్‌బి), ఎగ్జిక్యూటివ్ బోర్డు బోర్డులలో కూడా ఉన్నారు. మల్లికా స్విగ్గీ బోర్డులో స్వతంత్ర డైరెక్టర్ పదవి నుండి తప్పుకున్నారు. స్విగ్గీ నెట్‌వర్త్ రూ.68918 కోట్లు. ఫోర్బ్స్ ప్రకారం రూ.23,625.96 కోట్ల నికర విలువతో 83వ సంపన్న భారతీయురాలిగా నిలిచింది. ఫోర్బ్స్ ఇండియా ఉమెన్ లీడర్ ఆఫ్ ది ఇయర్ అవార్డుతోపాటు, ఫోర్బ్స్ ఆసియా టాప్ 50 ఆసియన్ పవర్ బిజినెస్ ఉమెన్‌లలో ఒకరిగా నిలిచారు. జీవితంలో ఎదురయ్యే ఇబ్బందులకుఎప్పటికీ తలొగ్గకూడదని ఆమె చెబుతారు. ఎల్లప్పుడూ అవకాశాల కోసం వెతుకుతూనే ఉండాలంటారు. అంతేకాదు చేసే పనిని ప్రేమించడమే తన సక్సెస్ మంత్రా అంటారు మల్లికా శ్రీనివాస్. డౌన్ టు ఎర్త్‌గా ఉండే ఆమె వ్యక్తిత్వం, వ్యాపార రంగంలో రాణించాలనుకునే ఎందరో అమ్మాయిలకు నిజమైన ప్రేరణ.

## పిల్లలు అబద్ధాలు ఆడుతున్నారా?



**ఎదిగే చిన్నారులు చెప్పే ముద్దు ముద్దు మాటలకు మురవకుండా ఉండలేం. కానీ, చిన్న విషయానికే వారు అబద్ధాలు చెబుతోంటే మాత్రం అడ్డుకట్ట వేయాల్సిందే అంటారు మానసిక నిపుణులు.**

**అంచనా వేయండి..** పిల్లలు అబద్ధం చెబుతున్నారని తెలిసినవెంటనే వారిని కొట్టడమో, తిట్టడమో చేయడం వల్ల ఎటువంటి ప్రయోజనం ఉండదు. పైగా అలా చేస్తే వారు తరవాత కూడా మీ నుంచి తప్పించుకోవడానికి ఈ అలవాటుని కొనసాగించే అవకాశం ఉంది. అందుకే, ముందు అలా ఎందుకు చెప్పారో తెలుసుకోండి. దీనికి మీ ఇంటి వాతావరణం లేదా మరే ఇతర ప్రభావాలన్నా వాళ్ల మీద పనిచేస్తున్నాయో గమనించి పరిష్కారం వెతకండి.

**వాస్తవాలను వివరించండి..** వారేదైనా విషయం దాచడానికే ఆ పని చేస్తుంటే అలా చేయడం వల్ల జరిగే నష్టాన్ని వివరించండి. దాన్ని మీతో పంచుకోవడం వల్ల కలిగే ప్రయోజనం చెప్పండి. ఒకవేళ వారు చెప్పిన విషయంలో అసలు వాస్తవాలు మీకు తెలిస్తే.. వారికి అర్థమయ్యేలా చెబితే మరోసారి ఆ పని చేయరు.

**మీరే రోల్‌మోడల్..** చాలా ఇళ్లల్లో పెద్దలు పిల్లలు ఏం చేయకూడదో, ఎలా ఉండకూడదో చెబుతారు. కానీ, ఆచరణలో తాము మాత్రం ఆ పనిచేయరు. పైగా ఒక్కోసారి చిన్నారులతోనే నేను ఇంట్లో లేనని చెప్పు, గొలుసు కొనుక్కున్నామని నానమ్మకి చెప్పకు అంటూ వారితోనే అబద్ధాలు చెప్పిస్తుంటారు. మీరు మాత్రం అలా చేయొద్దు. ఆపత్కాలానికి తప్ప మరెప్పుడూ అబద్ధమాడకూడదని అర్థమయ్యేలా మీరు ప్రవర్తించాలి. వారికి రోల్‌మోడల్ కావాలి.

## పదార్థాలు పాడవకుండా..

తీరిక లేని జీవితంలో ఏ రోజు కారోజు వెళ్లి.. తాజా కూరగాయలు కొనుక్కోవడం కొంచెం కష్టమైన సంగతి. అందుకు బదులుగా కవర్లలో పెట్టి ఫ్రిజ్‌లో భద్రం చేయడం మామూలే. మరి అవి వారం పదిరోజుల వరకూ తాజాగానే ఉండాలంటే. సిలికాన్ వెజిటబుల్ ఫుడ్ స్టోరేజ్ బ్యాగ్స్ వాడితే సరి. ఈ జిప్ లాక్ కవర్లు గాలి చొరబడనివ్వవు. మందంగా ఉంటాయి. సీల్ వేసినట్టుగా ఉండి.. కాయలు, పండ్లను మరింత తాజాగా ఉంచుతాయి. నాణ్యమైన మెటీరియల్‌తో చేయడం వల్ల మళ్లీ మళ్లీ వాడుకోవచ్చు. ఒకదాని మీద ఒకటి కాకుండా పక్కపక్కన నిలబెట్టొచ్చు. ఈ స్టోరేజ్ కంటెయినర్ ఫ్రీజర్ సంచేల్లో లంచ్‌తో సహా చిరుతిళ్లు, పానీయాలను కూడా భద్రం చేసేయొచ్చు. వీటిల్లో ఉంచిన పదార్థాల్ని మరో పాత్రలోకి తీయకుండా.. తిన్నగా కవర్‌తోనే అవెన్‌లో వేడిచేయొచ్చు. ఫ్రిజ్‌లో ఎక్కువ స్థలం ఆక్రమించదు. డిష్‌వాషర్‌తో శుభ్రం చేయడమూ తేలికే. నాణ్యమైన సిలికాన్ కనుక పదార్థాల రుచి తగ్గదు, విషతుల్యం కాదు.

## కోకోనట్ ష్రింప్



కావలసిన పదార్థాలు: మైదాపిండి: అర కప్పు, మిరియాల పొడి: ఒక టీస్పూన్, ఉప్పు: తగినంత, బ్రెడ్ పొడి: ఒక కప్పు, ఎండుకొబ్బరి తురుము: అరకప్పు, గుడ్లు: రెండు, పిచ్చి రొయ్యలు : ఒక కప్పు, మయోనీజ్ : అర కప్పు, స్పైసీ చిల్లీ సాస్ : ఒక టేబుల్ స్పూన్, థాయ్ స్వీట్ చిల్లీ సాస్ : ఒక టేబుల్ స్పూన్.

**.. తయారీ విధానం :** ఒక పెద్ద గిన్నెలో మైదాపిండి, ఉప్పు, మిరియాల పొడి వేసి కలపాలి. మరో గిన్నెలో కొబ్బరి తురుము, బ్రెడ్‌పొడి వేసి కలపాలి. మూడో గిన్నెలో గుడ్ల సొన వేయాలి. ఇప్పుడు శుభ్రం చేసుకున్న ఒక్కో రొయ్యను ముందుగా పిండి, తర్వాత కొబ్బరి మిశ్రమం, చివరగా గుడ్డు సొనలో ముంచి పక్కన పెట్టాలి. వాటన్నిటినీ ఎయిర్ ఫ్రైయర్ బాస్కెట్‌లో పెట్టి, 400 డిగ్రీల దగ్గర ఉడికించాలి. దానికి 10-12 నిమిషాల సమయం పడుతుంది. వీటిని మయోనీజ్, చిల్లీ సాస్ మిశ్రమంతో నంజుకుని తింటే రుచిగా ఉంటాయి. చక్కని సాయంకాల ఫలహారం ఇది.

## ఎండకి రంగు మారితే..

**వేడి దంచేస్తోంది కదా! రోజూ కొద్దిసేపు అలా బయటికి వెళ్లిచ్చినా చాలు. చర్మం రంగు మారిపోతుంది. ట్యాన్ పట్టేసిందని తెగ తిట్టేసుకుంటాం. కానీ చర్మ కణాలను యూవి కిరణాల బారి నుంచి రక్షించే ప్రక్రియే ఇది. ఎంత మంచిదైనా చర్మం భిన్న రంగుల్లో కనిపిస్తోంటే ఏం బాగుంటుంది? ట్యాన్‌ని తేలిగ్గా పోగొట్టుకునే ఈ చిట్కాలను పాటిస్తే సరి.**



- బంగాళదుంపను సన్నని చక్రాలుగా కోసి, సమస్య ఉన్నచోట రుద్దండి. దీనిలోని క్యాటకోలేజ్ అనే ఎంజైమ్ ట్యాన్‌ను తగ్గిస్తే.. యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీరాడికల్స్‌తో పోరాడతాయి.
- ఫైనాపిల్ ముక్కను తీసుకొని మెత్తని గుజ్జులా చేసుకోవాలి. దానికి చెంచా తేనె కలిపి, ట్యాన్ ఉన్న ప్రదేశంలో పూతలా వేయండి. ఇరవై నిమిషాలయ్యాక చల్లని నీటితో కడిగేస్తే చాలు. దీనిలోని ఎ,సి విటమిన్లు దెబ్బతిన్న చర్మకణాలను పునరుత్తేజం చేస్తాయి. బ్రోమెలైన్, యాంటీ ఆక్సి డెంట్లు చర్మం తిరిగి నిగా రించేలా చేస్తాయి.
- స్ట్రాబెర్రీలో ఆల్ఫా హైడ్రాక్సీ యాసిడ్లు ఉంటాయి. వీటిని తాజా క్రీమ్‌తో కలిపి, మెత్తగా మిక్సీ చేసుకోవాలి. ఆ మిశ్రమాన్ని సమస్య ఉన్నచోట రాసి, 20 నిమిషాలయ్యాక చల్లని నీటితో కడిగేస్తే చాలు రంగు మెరుగవడమే కాదు, చర్మానికి కావాల్సిన తేమా అందుతుంది.
- కలబందలోని విటమిన్ ఇ కూడా ట్యాన్‌ను దూరం చేసేదే. దీని గుజ్జును చర్మానికి పట్టించండి. ఎండ వేడి నుంచి తక్షణ ఉపశమనం కలుగుతుంది. ట్యానే కాదు, ఎండ కారణంగా ఏర్పడే ఎర్రదనం, అలర్జీలకూ ఇది మెరుగైన ఔషధం.

## ఆఫీసులో డెస్క్ తుడవండి !



**అలా ఆఫీసులోకి అడుగుపెట్టామో లేదో.. బోలెడు పని ఎదురు చూస్తుంటుంది. ఇక తుడవడం లాంటివన్నీ పెట్టుకోవాలా? అయినా మా పని కాదు. అనిపిస్తోందా! కానీ ఒత్తిడి పెంచే వాటిల్లో ఇదీ ఒకటి ఆట, కాబట్టి.. అదనపు శ్రమ అనుకోకుండా దీనిపైనా దృష్టిపెట్టండి.**

✦ అందుబాటులో ఉండాలి. అని ఫైల్స్, పేపర్లు వగైరా అన్నీ పక్కన పెట్టుకుంటూ ఉంటాం. తీరా చూస్తేనేమో డెస్క్ అంతా నిండిపోయి కనిపిస్తుంది. గజిబిజి ప్రదేశం మనసునీ చిరాకు పెడుతుంది. కాబట్టి, వీటిని మార్చడం కష్టం అన్నవి మినహా మిగిలినవన్నీ తీసేయండి.

✦ సిస్టమ్ శుభ్రత క్లీనింగ్ డిపార్ట్‌మెంట్‌ది అనేసుకుంటాం. బాగానే ఉంది కానీ.. పని మధ్యలో ఎప్పుడో వేళ్లను చూసుకున్నప్పుడు మురికిగా కనిపించడం, డెస్క్ మీద చిన్నమరక లాంటివి కనిపించినప్పుడు ఏమనిపిస్తుంది? పొరపాటున ముఖం మీద పెట్టుకున్నానా అనుకోవడం, దానిమీదకే దృష్టిమళ్లడం లాంటివి జరుగుతుంటాయి కదూ! టిష్యూ, లేదా చిన్న వస్త్రాన్ని పెట్టుకోండి. రాగానే ఒకసారి తుడిచేసుకుంటే దృష్టిమళ్లదు.

✦ చాలా గుర్తుగా పెట్టాం అనుకుంటామా? తీరా అవసరానికి సద్రాలోని వస్తువులన్నీ ఎన్నిసార్లు తిరగేసినా కావాల్సిన ఫైల్ దొరకదు. ఆందోళన కమ్మేస్తుంది. ఇలా జరగొద్దంటే ఫలానా రోజు ఫలానాది అవసరం అనుకుంటూ ఒక వరస క్రమంలో పెట్టుకోండి. స్టాప్లర్, పెన్, పెన్సిల్, పిన్నులు వంటివాటిని ఒకచోట, రిఫరెన్స్ మెటీరియళ్లను మరోచోట ఇలా సర్దుకోండి. ఎంత తొందరలో ఉన్నా, వాటిని అక్కడే పెట్టేలా అలవాటు చేసుకుంటే సరి.

✦ చేయమన్నారు కదా అని గంటలకొద్దీ కేటాయించొద్దు. పని పెండింగ్‌లో పడుతుంది. రోజూ రాగానే ఓసారి చూసుకుని పనిలో పడిపోవాలి. వారాంతాల్లో పూర్తయిన ఫైళ్లను తొలగించడం, అనవసరమైన వాటిని కింది డ్రాలో పెట్టడం లేదా తీసేయడం వంటివి చేస్తే చాలు. పని ప్రదేశం శుభ్రం ఉంటుంది, మనసుకీ హాయి.

## ఎర్ర బియ్యంతో ఆరోగ్యం

మనందరికీ మల్లెపూలను తలపించే తెల్లతెల్లటి అన్నమే ఇష్టం. కానీ ఎప్పుడూ కాకున్నా.. వర్షాకాలంలో రెడ్‌రైస్‌తో వండిన అన్నం తినడం శ్రేష్టం అంటున్నారు ఆహార నిపుణులు. అందుకు కారణమూ ఉంది. మామూలు బియ్యంలో కంటే వీటిలో పదింతలు యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. కాపర్, ఐరన్, జింక్, సిబిఇ విటమిన్లు విస్తారంగా ఉన్నాయి. అందువల్ల రెడ్ రైస్ అన్నం తింటే రోగనిరోధక శక్తి పెరుగు తుంది. వర్షాల వల్ల వచ్చే సాధారణ అనారోగ్యాలు దరిచేరవు. అంతేకాదు. ఈ అన్నంతో రక్తపోటు తుగ్గుతుంది. ఎముకలు దృఢంగా ఉంటాయి. ఆర్థరైటిస్ ,ఆస్టియోపొరాసిస్ లాంటి సమస్యలు తలెత్తతవు. జీర్ణక్రియ సజావుగా ఉంటుంది.

## అల్లమ మహాప్రభు

**ఆధ్యాత్మికం**




**12వ శతాబ్దంలో కర్నాటక** రాష్ట్రంలో ఒక మహాయోగి శివభక్తుడు ఉండేవాడు. ఆయన పేరు అల్లమ మహాప్రభు. ఆయనకు ఎందరో శిష్యులుంటేవారు. అల్లమ మహాప్రభువును 'మహనీయుడు' అని కీర్తిస్తూ వారు బాగా ప్రచారం చేశారు. ఆ రోజుల్లోనే ఉండిన మరొక్క శివభక్తుడు గోరక్ష. కాయకల్ప అను యోగ మార్గంలో మంచి ప్రావీణ్యాన్ని సంపాదించిన యోగి ఆయన. కాయకల్ప ద్వారా తీన శరీరాన్ని శిల ఎంత కఠినంగా ఉంటుందో అంత కఠినంగా మార్చాడు గోరక్ష. ఒకసారి అల్లమ మహాప్రభును పరీక్షించదలచాడు. ఆయన్ను కలిసి ప్రజలంతా నిన్ను మహనీయుడని పొగడుతుంటే నిజమేననుకొంటున్నావు కాబోలు. నాకంటే గొప్పవాడివా? ముందు ఇదో ఈ ఖడ్గం తీసుకో. దీనితో నీ శక్తి కొద్దీ నన్ను కొట్టు. నా తలపై కొట్టు. ఏమి జరుగుతుందో చూడు. నాకేమీ కాదులే. నీవు జంక వలసిన పనిలేదు. బలంగా కొట్టు, అన్నాడు అల్లమ మహాప్రభు తన రెండు చేతులతో ఖడ్గాన్ని పైకి ఎత్తి గోరక్ష తలపై కొట్టాడు. ఖంగుమని శబ్దం వచ్చింది కానీ గోరక్ష తలపై చిన్నగాయం కాలేదు. ఒక రక్తపు బొట్టూ రాలలేదు. ఎంతో గర్వంతో గోరక్ష, తెలిసిందా నా గొప్పతనం? అన్నాడు. అదే ఖడ్గంతో ఇప్పుడు నేను నిన్ను కొడతాను. అప్పుడు ఈ ప్రజలకు తెలిసి వస్తుంది. నీ ఘనత ఏమిటో అన్నాడు. శివ సంకల్పం నెరవేరుగాక! కానివ్వు అన్నాడు అల్లమ మహాప్రభు. గోరక్ష తన శక్తినంతా వినియోగించి ఖడ్గంతో అల్లమ మహాప్రభు శరీరంవైపు కొట్టాడు. ఆ ఖడ్గం అల్లమ మహాప్రభు దేహంలో నుంచి అటువైపుకి వెళ్లిండి కానీ ఆయన శరీరానికి ఏమీ కాలేదు. గోరక్ష తన ఖడ్గాన్ని ఆయన శరీరంలోనుంచి అలు, ఇటు పలుమార్లు తిప్పాడు కానీ అల్లమ మహాప్రభుకి ఏమీ కాలేదు. ఆయన చిరునవ్వు చిందిస్తూ స్థిరంగా నిలబడ్డాడు. అణగిన గర్వంతో గోరక్ష అతని కాళ్లపై పడి ఆయనకు శిష్యుడయ్యాడు.

**- రాచమడుగు శ్రీనివాసులు.**

## కళ్లకి '20' సూత్రం




**ప్రతి గంటకోసారి కుర్చీలోంచి లేచి అలా నాలుగు అడుగులు వేయాలన్నది తెలిసిందే కదా! కానీ చాలామంది ఉద్యోగినులు రోజు మొత్తంలో మరీ అవసరమైతే తప్ప సీటులోంచి లేవడానికి ఇష్టపడటం లేదట. తదేకంగా సిస్టమ్‌ని చూసీచూసీ సాయంత్రానికి కళ్ల లాగడం, మంటలు వగైరా! మీదీ అదే ఇబ్బందా? అయితే 20-20-20 సూత్రాన్ని పాటించేయండి.** ✱. అసలు కళ్లార్పుతున్నారా.. గమనించుకోండి. పని హడావుడిలో ఇవేం పట్టించుకుంటాం అంటారా? సిస్టమ్ చూసేప్పుడు సాధారణంగానే కళ్ల ఆర్పడం మార్చిపోతుంటాం. దీంతో అవి పొడిబారి నొప్పులు, మండటం లాంటివి కనిపిస్తాయి. ప్రతి 20 నిమిషాలకు ఓసారి పని పక్కన పెట్టండి. కనీసం 20 అడుగుల దూరంలో ఉన్న వస్తువును 20 సెకన్లపాటు కళ్లార్పకుండా చూడండి. ఇలా చేస్తూ ఉంటే కళ్లకూ వ్యాయామం, విశ్రాంతీ దొరుకుతుంది. సమయం గుర్తుండదు అనిపిస్తే అలారం పెట్టుకున్నా సరే! ✱. తరచూ తలనొప్పి, పనిపై దృష్టి పెట్టలేకపోవడం, మెడనొప్పి.. వగైరా వచ్చినప్పుడు తెగ ఇబ్బంది పడతాం కదా! నిజానికి కళ్లు మూసుకోండి. తర్వాత నెమ్మదిగా తెరిచి, అర నిమిషంపాటు ఆపకుండా కళ్లార్చాలి. అప్పుడు తేమ అంది ఉపశమనం కలుగుతుంది. ✱. ప్రతి అరగంటకు ఓసారి సిస్టమ్ నుంచి కళ్లు మరల్చి, వేరే పనిమీద దృష్టిపెట్టండి. వీలుంటే గంటకోసారి అలా పక్కకు వెళ్లినా మంచిదే. కళ్లతోపాటు శరీరానికీ మేలు కలుగుతుంది. సమయం వృథా అనుకుంటాం కానీ, ఇలా చేయడం వల్ల మెదడూ శాంతపడుతుంది. కనీసం అయిదు నిమిషాలైనా అలా నడుస్తూ ఉండండి మరి. ✱. సిస్టమ్ నుంచి వచ్చే వెలుతురు, సన్నని అక్షరాలు కూడా కళ్లపై ప్రభావం చూపేవే ! కాబట్టి, వెలుతురు మరీ ఎక్కువ కాకుండా చూసుకోండి. అలాగే అక్షరాల సైజును పెంచుకోండి. చాలావరకూ వాటిపై భారం తగ్గుతుంది.



# ఆకాంక్ష నుండి స్ఫూర్తిదాయకం వరకు

## పరివర్తనంచెందే ప్రయాణం







ప్రభుత్వ కార్యక్రమాలు మరియు పథకాల కలయిక ద్వారా దేశవ్యాప్తంగా గుర్తించబడిన అత్యంత వెనుకబడిన జిల్లాలను వేగవంతం చేయాలనే లక్ష్యంతో 2018లో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ద్వారా ఆకాంక్షాత్మక జిల్లాల కార్యక్రమాన్ని ప్రారంభించారు. మానవ అభివృద్ధి సూచికను మెరుగుపరచడం, పౌరుల జీవన ప్రమాణాలను పెంచడం మరియు అందరినీ కలుపుకొని పోయేలా చేయడం వంటి వాటిపై దృష్టి కేంద్రీకరించిన నయా భారత్‌ను ఈ చొరవ ఊహించింది. యుపిలోని 8 జిల్లాలు ఆకాంక్షాత్మక జిల్లాలుగా గుర్తించబడ్డాయి. వీటిలో బలరాంపూర్, సిద్ధార్థనగర్, సోనేభద్ర, చందౌలీ, ఫతేపూర్, చిత్రకూట్, బహ్రైచ్ మరియు శ్రావస్తి ఉన్నాయి. ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ఒక వివరణాత్మక వర్క్‌ప్లాన్ ద్వారా మరియు గుర్తించబడిన జిల్లాల సమగ్ర అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా కృషి చేసింది. ఉత్తరప్రదేశ్ ఒక అడుగు ముందుకు వేసి, ఆకాంక్షాత్మక జిల్లాల నమూనాపై 100 ఆకాంక్షాత్మక బ్లాకులను గుర్తించడం మరియు సామాజిక ఆర్థిక రంగంలో అభివృద్ధిని తీసుకురావడానికి కృషి చేయడం ద్వారా దేశంలో మొదటి రాష్ట్రంగా ముందంజ వేసింది. మెరుగైన శాంతిభద్రతలు, ప్రాథమిక సౌకర్యాల అభివృద్ధి, మెరుగైన మౌలిక సదుపాయాల ఫలితంగా ఈ జిల్లాలు ప్రధాన స్రవంతిలో చేర్చబడడమే కాకుండా రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి పెద్దపీట వేస్తున్నాయి.

"ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం కట్టుబడి ఉంది. సంబంధిత వ్యక్తులందరూ సానుకూల దృక్పథంతో పని చేయాలి. ప్రజల సహకారంతో, కార్యక్రమం యొక్క లక్ష్యాలను సాధించవచ్చు మరియు దీనికి వనరుల కొరత ఉండదు"

**యోగి ఆదిత్యనాథ్**
ముఖ్యమంత్రి, ఉత్తరప్రదేశ్

### GBC 4.0

| లక్ష్యం (రూ.కోట్లలో | అచీవ్‌మెంట్ (రూ.కోట్లలో | శాతం |
|---|---|---|
| 1,53,400 | 1,57,651 | 102 |

### అతిగా సాధించబడిన లక్ష్యం

| జిల్లా | లక్ష్యం (రూ.కోట్లలో) | అచీవ్‌మెంట్ (రూ.కోట్లలో) | శాతం |
|---|---|---|---|
| సోనభద్ర | 100000 | 1,21,221 | 121 |
| చందౌలీ | 20000 | 23,458 | 117 |
| ఫతేపూర్ | 1,600 | 1,687 | 105 |
| బహ్రైచ్ | 2,500 | 2,549 | 102 |

"మేము అపారమైన అవకాశాల యుగంలో జీవిస్తున్నాము, ఇది అవకాశాలను సృష్టిస్తుంది. మేము జిల్లాలలో ఇప్పటికే ఉన్న ఆకాంక్షలను గుర్తించి, ఆకాంక్షాత్మక జిల్లాలను మార్చడానికి అలల ప్రభావాన్ని సృష్టించడానికి వాటిని మార్చాలి. సామాజిక న్యాయం పట్ల మన నిబద్ధతకు ఈ 115 జిల్లాల్లోని ప్రతి గ్రామం అభివృద్ధి కీలకం"

**శ్రీ నరేంద్ర మోదీ**
గౌ॥ ప్రధాన మంత్రి

### మేజర్ ఇన్వెస్టర్ కంపెనీలు

టొరెంట్ పవర్ (సోనేభద్ర) రూ.22800 కోట్లు

గ్రీన్‌కో గ్రూప్ (సోనేభద్ర) రూ.17182 కోట్లు

JSW PSP సిక్స్ లిమిటెడ్ (సోనేభద్ర) రూ.8000 కోట్లు

ఇండియా గ్లైకాల్ (సోనేభద్ర) రూ.4000 కోట్లు

వరుణ్ బెవరేజెస్ లిమిటెడ్ (చిత్రకూట్) రూ.496 కోట్లు

టుస్కో లిమిటెడ్ (చిత్రకూట్) రూ.47 కోట్లు

ACME క్లీన్‌టెక్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (చందౌలి) రూ.9450

### బలరాంపూర్

**UPGIS-2023**

| ప్రాజెక్ట్స్ | MoUs (రూ.కోట్లలో) |
|---|---|
| 194 | 1402 |

**GBC-4.0**

| ప్రాజెక్ట్స్ | పెట్టుబడి (రూ.కోట్లలో) |
|---|---|
| 58 | 438 |

ప్రభుత్వ సహకారంతో గ్రామంలోని 60 బిఘాలలో ఇటుక బట్టీని ఏర్పాటు చేశారు. రూ.31 కోట్లు పెట్టుబడి తులసిపూర్ అభివృద్ధికి కొత్త కోణాన్ని అందించే ఈ ప్రాజెక్టులో పెట్టారు. దీంతో పాటు 250 మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయి.
బ్రిజేష్ సింగ్, బలరాంపూర్

### శ్రావస్తి

**UPGIS-2023**

| ప్రాజెక్ట్స్ | MoUs (రూ.కోట్లలో) |
|---|---|
| 439 | 2422 |

**GBC-4.0**

| ప్రాజెక్ట్స్ | పెట్టుబడి (రూ.కోట్లలో) |
|---|---|
| 43 | 866 |

మా కంపెనీ రూ.10 కోట్లు ఇ-రిక్షాలు మరియు వ్యవసాయ పరికరాల తయారీకి జిల్లా యంత్రాంగం, ప్రభుత్వం నుంచి ఎంతో సహకారం అందింది. రెండు ప్రాజెక్టుల్లో కలిపి 200 మందికి ఉపాధి లభించింది.
శైలేంద్ర తివారీ, శ్రావస్తి

### సిద్ధార్థనగర్

**UPGIS-2023**

| ప్రాజెక్ట్స్ | MoUs (రూ.కోట్లలో) |
|---|---|
| 299 | 9869 |

**GBC-4.0**

| ప్రాజెక్ట్స్ | పెట్టుబడి (రూ.కోట్లలో) |
|---|---|
| 110 | 441 |

GBC 4.0 ప్రభుత్వం యొక్క ప్రశంసనీయమైన చొరవ. దీన్ని అనుసంధానం చేస్తూ సిద్ధార్థనగర్ జిల్లాలో రైస్ మిల్లును ఏర్పాటు చేస్తున్నాం. ఇక్కడ వరి మార్పిడి నుండి వరి ప్యాకింగ్ వరకు పని జరుగుతుంది. దీని ద్వారా ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా 80 మందికి ఉపాధి కూడా లభిస్తుంది. ఇది స్థానిక ప్రజల ఆర్థిక స్థితిని కూడా బలోపేతం చేస్తుంది.
రోహిత్ జైస్వాల్, సిద్ధార్థనగర్

### సోనేభద్ర

**UPGIS-2023**

| ప్రాజెక్ట్స్ | MoUs(రూ.కోట్లలో) |
|---|---|
| 101 | 182338 |

**GBC-4.0**

| ప్రాజెక్ట్స్ | పెట్టుబడి (రూ.కోట్లలో) |
|---|---|
| 62 | 121277 |

ఉత్తరప్రదేశ్‌లో పెట్టుబడులకు అనుకూల వాతావరణం ఏర్పడింది. మా కంపెనీ రూ.550 కోట్లు జలవిద్యుత్ ప్రాజెక్టుకుజిల్లా యంత్రాంగం అందించిన ప్రదేశంలో పవర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయడం ద్వారా విద్యుత్ ఉత్పత్తి అవుతుంది. ఈ ప్రాజెక్టు ద్వారా జిల్లాలోని 600 మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి లభించనుంది.
దేవేష్ రాయ్, సోనేభద్ర

### చందౌలీ

**UPGIS-2023**

| ప్రాజెక్ట్స్ | MoUs (రూ.కోట్లలో) |
|---|---|
| 275 | 33481 |

**GBC-4.0**

| ప్రాజెక్ట్స్ | పెట్టుబడి (రూ.కోట్లలో) |
|---|---|
| 85 | 23662 |

శివగంగా ఇండస్ట్రీస్‌ను రూ. 10 కోట్లు. చందౌలీ పారిశ్రామిక ప్రాంతంలో రెండవ దశలో అధిక నాణ్యత గల ఫ్లెక్సీ ప్యాకేజింగ్ ప్రింటింగ్ మొదలైన వాటి పని ఉంటుంది. ఇది ఆ ప్రాంతంలోని స్థానిక ప్రజలకు ఉపాధిని అందిస్తుంది.
రాకేష్ జైస్వాల్, చందౌలీ

### ఫతేపూర్

**UPGIS-2023**

| ప్రాజెక్ట్స్ | MoUs(రూ.కోట్లలో) |
|---|---|
| 147 | 2999 |

**GBC-4.0**

| ప్రాజెక్ట్స్ | పెట్టుబడి (రూ.కోట్లలో) |
|---|---|
| 82 | 1798 |

జిల్లాలో 80% ప్రజలు వ్యవసాయంపై ఆధారపడి ఉన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్‌కు సంబంధించిన సంస్థలకు జిల్లా అనువైనది. రైతులకు ప్రత్యక్ష ప్రయోజనాలు లభిస్తాయని, త్వరలోనే మొత్తం ప్రక్రియ పూర్తవుతుందన్నారు.
మనోజ్ గాంధీ, పతేపూర్

### చిత్రకూట్

**UPGIS-2023**

| ప్రాజెక్ట్స్ | MoUs(రూ.కోట్లలో) |
|---|---|
| 280 | 67422 |

**GBC-4.0**

| ప్రాజెక్ట్స్ | పెట్టుబడి (రూ.కోట్లలో) |
|---|---|
| 88 | 7147 |

రాష్ట్ర ప్రభుత్వం చిత్రకూట్‌పై ప్రత్యేక దృష్టి సారిస్తోంది. పెట్టుబడి రూ.500 కోట్లు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌లో సుగంధ ద్రవ్యాలు, డ్రై ఫ్రూట్స్, మినుములు, ముతక ధాన్యాలు మొదలైన వాటి వ్యాపారం ఉంటుంది. చట్టపరమైన ప్రక్రియ పూర్తయింది. దీనివల్ల ఆర్థిక వ్యవస్థ పుంజుకుంటుంది.
పుల్‌చంద్ర కుష్వాహా, చిత్రకూట్

### బహ్రైచ్

**UPGIS-2023**

| ప్రాజెక్ట్స్ | MoUs (రూ.కోట్లలో) |
|---|---|
| 254 | 5171 |

**GBC-4.0**

| ప్రాజెక్ట్స్ | పెట్టుబడి (రూ.కోట్లలో) |
|---|---|
| 159 | 2749 |

తొలిసారిగా రూ.150 కోట్లు బహ్రైచ్‌లో హౌసింగ్ సొసైటీ అభివృద్ధికి కేటాయించారు. బహ్రైచ్-లక్నో హైవేలోని టికోరా మలుపు దగ్గర గృహ నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ప్రత్యక్షంగా, పరోక్షంగా దాదాపు 300 మందికి ఉపాధి లభించింది.
రాకేష్ కుమార్ అగర్వాల్, బహ్రైచ్

### ఒక జిల్లా-ఒక ఉత్పత్తి కార్యక్రమం 2023-24 కింద శిక్షణ

| జిల్లా | లక్ష్యం | అచీవ్‌మెంట్ |
|---|---|---|
| ఫతేపూర్ | 400 | 400 |
| సోనేభద్ర | 300 | 300 |
| శ్రావస్తి | 250 | 250 |
| చిత్రకూట్ | 200 | 200 |
| చందౌలి | 350 | 350 |
| బహ్రైచ్ | 350 | 350 |
| బలరాంపూర్ | 150 | 150 |
| సిద్ధార్థనగర్ | 200 | 200 |

ONE DISTRICT ONE PRODUCT UTTAR PRADESH

























### 2023-24 బ్యాంకుల ద్వారా మంజూరు చేయబడిన ఒక జిల్లా-ఒక ఉత్పత్తి కార్యక్రమం మార్జిన్ మనీ స్కీమ్ లోన్‌లు (రూ.లక్ష)

| జిల్లా | ప్రాజెక్ట్‌ల సంఖ్య | ప్రాజెక్ట్స్ మొత్తం | మార్జిన్ మనీ |
|---|---|---|---|
| బలరాంపూర్ | 23 | 550.47 | 80.97 |
| బహ్రైచ్ | 65 | 5877.42 | 613.36 |
| చందౌలి | 25 | 263.12 | 58.84 |
| చిత్రకూట్ | 17 | 189 | 43.5 |
| ఫతేపూర్ | 23 | 607.67 | 120.02 |
| శ్రావస్తి | 5 | 53 | 13.25 |
| సిద్ధార్థనగర్ | 61 | 748.95 | 179.99 |
| సోనేభద్ర | 6 | 57 | 14.25 |

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat No.22, G Block, Industrial park Auto Nagar, Gajuwaka, Visakhapatnam-530 012, Phones : 2706784, 2706785, 2706786, 2706787 2706622, Fax:2706522,.RNI No. 64863. Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act.